TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
శుక్రవారం 26 జూలై 2024

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చూరగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.

## టీచర్‌గా మారిన రాష్ట్రపతి




సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శుక్రవారం 26 జూలై 2024 పేజీలు :8 వెల :రూ 6/-



# సేద్యానికి పండగ..
# సంక్షేమం నిండుగా..

## తెలంగాణ బడ్జెట్ రూ. 2.91 లక్షల కోట్లు




-వివిధ సంక్షేమ పథకాలు, వ్యవసాయ రంగానికి రూ.1.10 లక్షల కోట్ల కేటాయింపు

-ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం జిల్లాల సాగునీటి ప్రాజెక్టులకు పెద్దపీట

-ఆరు గ్యారంటీలకు రూ.47,167 కోట్లు..

గ్రేటర్ హైదరాబాద్ నగర అభివృద్ధికీ ప్రాధాన్యం

-రాష్ట్ర ఆదాయం పెంపుపై దృష్టి

-పన్నుల రాబడి 24% పెరుగుతుందని బడ్జెట్ అంచనా

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

తెలంగాణ ఆవిర్భావం తర్వాత గత దశాబ్ద కాలంలో రాష్ట్రం ఆశించినంత పురోభివృద్ధి సాధించలేదు. పైగా సంక్షేమం సన్నగిల్లింది. రాష్ట్రం అప్పులపాలైంది. చినికిచినికి గాలివానలా పదేళ్లలో రాష్ట్ర రుణం దాదాపు పదిరెట్లు పెరిగింది. నాటి పాలకుల తప్పుడు విధాన నిర్ణయాల కారణంగా సాగునీటి ప్రాజెక్టులు ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోయాయి. కాల్వల ద్వారా నీటికి బదులు అవినీతి సొమ్మును ప్రవహింపజేయాలనే లక్ష్యంతోనే గత ప్రభుత్వం పనిచేసింది. అపరిష్కృత సాగునీటి సమస్యలు పరిష్కరించడంతోపాటు దిద్దుబాటు చర్యలతో మేలైన ప్రాజెక్టులను నిర్మించాలనే కృతనిశ్చయంతో ఈ ప్రభుత్వం ఉంది.

**బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరవాత తొలిసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌లో పేదల సంక్షేమం, సేద్యానికి అగ్రతాంబూలం ఇచ్చింది. రూ.2.91 లక్షల కోట్ల బడ్జెట్‌లో సంక్షేమం, వ్యవసాయ రంగాలకే రూ.1.10 లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించి తమ ప్రాథమ్యాలను చాటింది. ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం జిల్లాల సాగునీటి ప్రాజెక్టులకు పెద్దపీట వేసింది. మొత్తంగా సంక్షేమం, వివరాలు 2 పేజీలో

# అన్ని వర్గాలకూ మోసం

## ఇది రైతు శత్రు ప్రభుత్వం
## వాస్తవానికి దూరంగా బడ్జెట్
## రాష్ట్ర ప్రభుత్వంపై కేసీఆర్ ధ్వజం

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలనూ మోసం చేసిందని, అందర్నీ వెన్నుపోటు పొడిచిందని భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్వజమెత్తారు. బడ్జెట్‌ను చూస్తుంటే ఇది రైతు శత్రు ప్రభుత్వంగా తేలిపోయిందని మండిపడ్డారు. ప్రభుత్వానికి వ్యవసాయ, పారిశ్రామిక, ఐటీ పాలసీలపై నిర్దిష్టమైన విధానం లేదని విమర్శించారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను తీవ్ర స్థాయిలో ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చీల్చి చెండాడతామని హెచ్చరించారు. ఎన్నికల ఫలితాల అనంతరం ప్రతిపక్ష నేతగా గురువారం శాసనసభలోకి కేసీఆర్ తొలిసారి అడుగుపెట్టారు. భారాస ఎమ్మెల్యేలు ఆయన వెంట నడిచారు. ఆయన ఛాంబర్‌లో అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం ప్రారంభించే సమయానికి అసెంబ్లీ హాలులోకి కేసీఆర్ సహా భారాస ఎమ్మెల్యేలు అడుగుపెట్టారు. ప్రసంగం పూర్తికాగానే వెలుపలికి వచ్చిన కేసీఆర్ మీడియా పాయింట్‌కు చేరుకున్నారు. గులాబీ అధినేత అక్కడికి వస్తారని మీడియా ప్రతినిధులు సహా భారాస ఎమ్మెల్యేలు కూడా ఊహించలేదు. దీంతో ఒక్కసారిగా సందడి నెలకొంది. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో కేసీఆర్ మాట్లాడడం ఇదే తొలిసారి. కేసీఆర్ వెంట భారాస ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, మల్లారెడ్డి, జగదీశ్‌రెడ్డి, గంగుల కమలాకర్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాగంటి గోపీనాథ్, కౌశిక్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, కేపీ వివేకానంద్, మర్రి రాజశేఖర్‌రెడ్డి తదితరులున్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ... "రాష్ట్ర బడ్జెట్ ప్రజల ఆశలపై నీళ్లుజల్లింది. వాస్తవానికి దూరంగా ఉంది. ఏ ఒక్క కొత్త సంక్షేమ పథకం లేదు. భట్టి విక్రమార్క బడ్జెట్‌ను ఒత్తి ఒత్తి పలకడం తప్ప ఇందులో ఏమీ కనిపించలేదు.



అసెంబ్లీ పాయింట్ వద్ద మాట్లాడుతున్న కేసీఆర్, చిత్రంలో భారాస ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, డా.సంజయ్, బండారి లక్ష్మారెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, కేపీ వివేకానంద్ గౌడ్, పాడి కౌశిక్‌రెడ్డి, టి.హరీశ్‌రావు, గంగుల కమలాకర్, జగదీశ్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి

రాష్ట్రంపై... రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై మాకు పూర్తి స్థాయిలో అవగాహన ఉంది. ఏ సంక్షేమ పథకమూ ఇందులో లేదు. బడ్జెట్‌లో ముఖ్యమైన పథకాల ప్రస్తావనే లేదు. గొర్రెల పంపిణీ పథకం, దళితబంధు, రైతుభరోసా తదితరాలకు కేటాయింపులే లేవు. వ్యవసాయ స్థిరీకరణ లేదు. రైతులను పొగిడినట్టే పొగిడి వెన్నుపోటు పొడిచారు. భారాస ప్రభుత్వ హయాంలో వ్యవసాయ స్థిరీకరణ జరగాలని రెండు పంటలకు సాగునీళ్లు ఇచ్చాం. రెండు పంటలకు రైతుబంధు ఇచ్చాం. ఇప్పుడు రైతుభరోసా ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారు. రైతులను, వృత్తి కార్మికులను ఈ ప్రభుత్వం వివరాలు 2 పేజీలో

# రైతుల జీవితాలతో చెలగాటమాడొద్దు

**అక్షరవిజేత హైదరాబాద్**

ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం అని, ఈ ప్రాజెక్టుతో తెలంగాణను ధాన్యాగారంగా మార్చామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.ధాన్యాగారంగా మార్చామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి లోయర్ మానేరు డ్యామ్‌ను కేటీఆర్ పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ. కాళేశ్వరం ప్రాజెక్టు విఫల ప్రాజెక్టుగా చూపే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ చేస్తోందని మండిపడ్డారు. గత ఎనిమిది నెలలుగా కాళేశ్వరం నుంచి నీరు చేయకుండా పంట పొలాలను ఎండబెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.





అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
ప్రాంతీయం
అక్షర విజేత
శుక్రవారం 26 జూలై 2024

# సేద్యానికి పండగ.. సంక్షేమం నిండుగా..

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

మొదటిపేజీ తరువాత

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరవాత తొలిసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌లో పేదల సంక్షేమం, సేద్యానికి అగ్రతాంబూలం ఇచ్చింది. రూ.2.91 లక్షల కోట్ల బడ్జెట్‌లో సంక్షేమం, వ్యవసాయ రంగాలకే రూ.1.10 లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించి తమ ప్రాథమ్యాలను చాటింది. ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం జిల్లాల సాగునీటి ప్రాజెక్టులకు పెద్దపీట వేసింది. మొత్తంగా సంక్షేమం, సాగు రంగాలే గుండెగా 2024-25 బడ్జెట్‌ను గురువారం ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమ పథకాలకు రూ.63 వేల కోట్లు కేటాయించడం ద్వారా సబ్బండ వర్గాల సంక్షేమం, అభివృద్ధే తమ లక్ష్యమని ప్రభుత్వం వివరించింది. ఇక ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన భరోసా ప్రకారం వ్యవసాయ రంగానికి భారీగా నిధులు కేటాయించింది. ఆరు గ్యారంటీల అమలుకు నిధుల కేటాయింపునూ సర్కారు ప్రాధాన్య అంశంగా చేపట్టింది. వీటికే ప్రత్యేకంగా రూ.47,167 కోట్లను ఇవ్వడం ఇందుకు నిదర్శనం. రాష్ట్ర ఆదాయానికి కీలకమైన గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధిపైనా శ్రద్ధ చూపుతూ రూ.10 వేల కోట్లను ప్రత్యేకించింది.అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రధాన పథకాలకు నిధులు పెద్దమొత్తంలో దక్కాయి. రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి కొత్త పాలసీలు తీసుకురానున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రతి గ్రామం నుంచి మండలానికి, అక్కడి నుంచి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్లు, అక్కడి నుంచి హైదరాబాద్‌కు 4 వరసల తారురోడ్లు నిర్మించేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్లాలని కృతనిశ్చయంతో ఉన్నట్లు వివరించింది. మొత్తం అన్ని పథకాలకు కలిపి రూ.లక్షా 55 వేల కోట్లకుపైగా కేటాయించింది. ఈ పథకాల ద్వారా పేదలకు అధిక లబ్ధి చేకూరడమే కాకుండా అభివృద్ధి పరుగులు తీస్తుందని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది.

సేద్యానికి పండగ.. సంక్షేమం నిండుగా..

**వనరుల పరిమితులున్నా..**

వనరుల పరిమితులున్నా.. రాష్ట్ర ఆదాయం రూ.2.90 లక్షల కోట్లకుపైగా సాధించాలని ప్రభుత్వం బడ్జెట్‌లో లక్ష్యాన్ని పెట్టుకుంది. ఈ రాబడి లక్ష్యసాధనపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అన్ని పథకాలకు కలిపి రూ.2.91 లక్షల కోట్లకు పైగా ఖర్చుచేయాలని నిర్ణయించింది. గతేడాది శాసనసభ, పార్లమెంటు ఎన్నికలున్నందున యంత్రాంగం దాదాపు ఐదారు నెలలు ఎన్నికల ప్రక్రియపై దృష్టి పెట్టడంతో ఆదాయం పెద్దగా పెరగలేదని ఆర్థికశాఖ వివరించింది. సాధారణంగా ఒక ఏడాది ఆదాయం పెద్దగా పెరగకపోతే.. మరుసటి సంవత్సరం భారీగా పెరగడం సహజమని అందుకే ఈ ఏడాది పన్నుల ద్వారా ఆదాయంలో 24 శాతానికిపైగా వృద్ధిరేటు నమోదవుతుందని ఈ శాఖ ధీమా వ్యక్తం చేస్తోంది. 2022-23లో పన్నుల ద్వారా రూ.లక్షా 6 వేల కోట్ల ఆదాయం రాగా.. గతేడాది(2023-24) బడ్జెట్‌లో తొలుత రూ.లక్షా 31 వేల కోట్లు దాటవచ్చని గత ప్రభుత్వం అంచనా వేసింది. కానీ, ఎన్నికల హడావుడి కారణంగా ఆదాయం పెంపుపై దృష్టి పెట్టే అవకాశం యంత్రాంగానికి లేకపోవడంతో చివరికి రూ.లక్షా 11 వేల కోట్లే వచ్చినట్లు 'సవరణ బడ్జెట్' తెలిపింది. ఈ సవరణ మొత్తంపై మరో 24 శాతం పెరిగి ఈ ఏడాది రూ.లక్షా 38 వేల కోట్లు రావచ్చని తాజా బడ్జెట్‌లో ప్రభుత్వం అంచనా వేసింది. గతేడాది పన్నుల ద్వారా ఆదాయం వృద్ధిరేటు తక్కువగా ఉండటానికి ఎన్నికలే కారణమని, ఈ ఏడాది ఆ పరిస్థితి ఉండదని, ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో వారం వారం సమీక్షలు జరిపి సంస్కరణలు తెస్తున్నందున 24 శాతం వృద్ధి సాధిస్తామని ధీమా వ్యక్తంచేసింది. ఇక పన్నేతర ఆదాయం గతేడాది రూ.23,819 కోట్లు రాగా ఈ ఏడాది రూ.35,208 కోట్లు వస్తుందని అంచనా వేసింది. రాష్ట్ర రెవెన్యూ రాబడి పద్దు కింద వచ్చే మొత్తం రూ.2.21 లక్షల కోట్లలో... పన్నుల ద్వారా ఆదాయం రూ.1.38 లక్షల కోట్లు, పన్నేతర ఆదాయం రూ.35,208 కోట్లు అత్యంత కీలకం. సంక్షేమ పథకాలకు ఈ నిధులు కీలకంగా మారనున్నాయి. ఇక మద్యంపై 'ఎక్సైజ్ సుంకం' పద్దు కింద వచ్చే ఆదాయం గతేడాదితో పోలిస్తే రూ.20,298 కోట్ల నుంచి రూ.25,617 కోట్లకు చేరుతుందని అంచనా వేసింది. మద్యం అమ్మకాలు భారీగా పెరిగేతేనే అదనంగా మరో రూ.5,319 కోట్ల ఆదాయం 'ఎక్సైజ్ సుంకం'గా వస్తుంది. మద్యం, పెట్రోలు, డీజిల్ అమ్మకాలు పెరిగితే వ్యాట్ కూడా రూ.33,449 కోట్లు వస్తుందని అంచనా.

బడ్జెట్ సమర్పణకు ముందు భట్టివిక్రమార్కకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీఎస్ శాంతికుమారి. చిత్రంలో ఆర్థికశాఖ అధికారులు రామకృష్ణారావు, సందీప్ కుమార్ సుల్తానియా, హరిత, కృష్ణభాస్కర్, శాసనసభ కార్యదర్శి నరసింహాచార్యులు ప్రభుత్వం పేదరిక నిర్మూలన పథకాలకు ఖర్చు చేసే ప్రతి రూపాయిలో కేవలం 15 పైసలు మాత్రమే నిజమైన లబ్ధిదారులకు చేరుతోంది. అలాంటి సమయంలో వారు నిరాశ నిస్పృహలకు లోనవుతారు' మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ చెప్పిన మాటలు దృష్టిలో ఉంచుకుని బాధితులు తమ గళం విప్పి సమస్యలను చెప్పుకోవడానికి వారానికి రెండు రోజులు ప్రజావాణిని నిర్వహిస్తున్నాం. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక ఐఏఎస్ అధికారిని నియమించాం.

**-ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

కేంద్రం నుంచి వచ్చేనా...

రాష్ట్ర రెవెన్యూ రాబడిలో మరో కీలక పద్దు కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లు. కేంద్రం అమలుచేసే పలు 'కేంద్ర ప్రాయోజిత పథకాల'(సీఎస్ఎస్) కింద గతేడాది రూ.41 వేల కోట్లు వస్తాయనుకుంటే చివరికి రూ.9,729.91 కోట్లే విడుదలయ్యాయి. దీంతో ఈ ఏడాది ఈ పద్దు మొత్తాన్ని తగ్గించి రూ.21,636.15 కోట్లు వస్తాయని బడ్జెట్‌లో అంచనా వేశారు. కానీ, కేంద్రం నుంచి గత మూడేళ్లలో.. ఏ ఒక్క ఏడాదిలో ఈ స్థాయిలో నిధులు రాలేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇక మిగిలిన 8 నెలల్లో రూ.21,636.15 కోట్లు కేంద్రం విడుదల చేస్తేనే బడ్జెట్ ఆదాయ, అంచనా వ్యయాల లక్ష్యాలు నెరవేరతాయి. 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అని మహాకవి దాశరథి చెప్పిన తెలంగాణను సాకారం చేసిన సోనియాగాంధీ ఆశీస్సులతో, కాంగ్రెస్ ప్రభుత్వం తొలి పూర్తి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నందుకు నేనెంతో సంతోషిస్తున్నాను.

**- బడ్జెట్ ప్రసంగ సందర్భంగా భట్టి విక్రమార్క**

అప్పులే ఆదుకునేది...

రాష్ట్ర ఆదాయం పద్దులో అప్పులు అత్యంత కీలకంగా మారాయి. అప్పులను కూడా 'రాష్ట్ర ఆదాయం' పేరుతో బడ్జెట్‌లో చూపుతున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2024-25)లో రూ.62,212 కోట్ల రుణాలను సేకరిస్తామని బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. వీటితో కలిపితేనే రాష్ట్ర ఆదాయం రూ.2.90 లక్షల కోట్లు దాటుతుందని వివరించింది. గతేడాది(2023-24) రూ.51,566 కోట్ల రుణాలను తీసుకోగా ఈ ఏడాది అంతకన్నా మరో రూ.10,646 కోట్లను అదనంగా తీసుకోవాలని నిర్ణయించింది. అయినా, ఈ సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం పథకాలకు గానీ, అభివృద్ధికి గానీ వినియోగించుకునే అవకాశం లేదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గతంలో తీసుకున్న రుణాలపై అసలు, వడ్డీ కలిపి కిస్తీ కింద నెలకు రూ.5,365 కోట్ల చొప్పున ఈ ఏడాది రూ.64,380 కోట్లను తిరిగి చెల్లించాల్సి ఉందని ఆయన చెప్పారు. ఈ లెక్కన ఈ ఏడాది తీసుకునే రూ.రూ.62,212 కోట్ల రుణాలకు మరో రూ.2,168 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ సొంత సొమ్ము కలిపి కిస్తీల కింద రూ.64,380 కోట్లను కట్టాల్సి ఉంటుందని భట్టి వివరించారు. కొంతవరకైనా అప్పులు తీసుకోకపోతే రాష్ట్ర ఆదాయం నుంచి ఈ కిస్తీలను కడితే సంక్షేమం, అభివృద్ధి పథకాలకిక నిధులుండవని తెలిపారు.

'ఏ పనైనా జరిగేవరకు అది అసాధ్యంగానే గోచరిస్తుంది' అని నెల్సన్ మండేలా చెప్పిన మాటలు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ రుణమాఫీకి అక్షరాలా వర్తిస్తాయి. ఏదో అరకొరగా కాకుండా.. సంకల్పబలంతో ఒకేసారి రూ. 31 వేల కోట్ల మేర రైతుల రుణాలను మాఫీ చేస్తున్నాం.

'సామాజిక, ఆర్థిక ప్రజాస్వామ్యం లేనిదే రాజకీయ ప్రజాస్వామ్యం సఫలం కాజాలదు. ఆ రెండూ రాజకీయ ప్రజాస్వామ్యానికి పునాది రాళ్లు. పునాది ఎంత బలంగా ఉంటే ప్రజాస్వామ్యం అంత పటిష్ఠంగా ఉంటుంది' అని డా.బీఆర్ అంబేద్కర్ చెప్పిన సిద్ధాంతం మాకు శిరోధార్యం.

'కేవలం సంపద వల్ల మాత్రమే సమర్థత రాదు.. కానీ సమర్థత వల్ల వచ్చే సంపద, మిగతా విషయాలు సంతృప్తిని కలిగిస్తాయి. ఇది వ్యక్తులకైనా, సమాజానికైనా సమానంగా వర్తిస్తుంది' అని సోక్రటీస్ చెప్పిన విధంగా రాష్ట్రంలో అన్ని రంగాల సామర్థ్యాన్ని పెంపొందించే విధంగా ప్రయత్నాలు చేస్తున్నాం.

కేటాయింపులు రూ. కోట్లలో

పంచాయతీరాజ్- గ్రామీణాభివృద్ధి : 29,816
సాగునీటి రంగం: 22,301
ప్రాథమిక విద్య : 17,942
పురపాలక- పట్టణాభివృద్ధి : 15,594
వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమం: 11,468
తెలంగాణ బడ్జెట్ రూ. 2.91 లక్షల కోట్లు

# అన్ని వర్గాలకూ మోసం

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

మొదటిపేజీ తరువాత



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలనూ మోసం చేసిందని, అందర్నీ వెన్నుపోటు పొడిచిందని: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలనూ మోసం చేసిందని, అందర్నీ వెన్నుపోటు పొడిచిందని భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్వజమెత్తారు. బడ్జెట్‌ను చూస్తుంటే ఇది రైతు శత్రు ప్రభుత్వంగా తేలిపోయిందని మండిపడ్డారు. ప్రభుత్వానికి వ్యవసాయ, పారిశ్రామిక, ఐటీ పాలసీలపై నిర్దిష్టమైన విధానం లేదని విమర్శించారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను తీవ్ర స్థాయిలో ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చీల్చి చెండాడతామని హెచ్చరించారు. ఎన్నికల ఫలితాల అనంతరం ప్రతిపక్ష నేతగా గురువారం శాసనసభలోకి కేసీఆర్ తొలిసారి అడుగుపెట్టారు. భారాస ఎమ్మెల్యేలు ఆయన వెంట నడిచారు. ఆయన ఛాంబర్‌లో అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం ప్రారంభించే సమయానికి అసెంబ్లీ హాలులోకి కేసీఆర్ సహా భారాస ఎమ్మెల్యేలు అడుగుపెట్టారు. ప్రసంగం పూర్తికాగానే వెలుపలికి వచ్చిన కేసీఆర్ మీడియా పాయింట్‌కు చేరుకున్నారు. గులాబీ అధినేత అక్కడికి వస్తారని మీడియా ప్రతినిధులు సహా భారాస ఎమ్మెల్యేలు కూడా ఊహించలేదు. దీంతో ఒక్కసారిగా సందడి నెలకొంది. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో కేసీఆర్ మాట్లాడడం ఇదే తొలిసారి. కేసీఆర్ వెంట భారాస ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, మల్లారెడ్డి, జగదీశ్‌రెడ్డి, గంగుల కమలాకర్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాగంటి గోపీనాథ్, కౌశిక్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, కేపీ వివేకానంద్, మర్రి రాజశేఖర్‌రెడ్డి తదితరులున్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ... "రాష్ట్ర బడ్జెట్ ప్రజల ఆశలపై నీళ్లుజల్లింది. వాస్తవానికి దూరంగా ఉంది. ఏ ఒక్క కొత్త సంక్షేమ పథకం లేదు. భట్టి విక్రమార్క బడ్జెట్‌ను ఒత్తి ఒత్తి పలకడం తప్ప ఇందులో ఏమీ కనిపించలేదు.

అసెంబ్లీ పాయింట్ వద్ద మాట్లాడుతున్న కేసీఆర్, చిత్రంలో భారాస ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, డా.సంజయ్, బండారి లక్ష్మారెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, కేపీ వివేకానంద్ గౌడ్, పాడి కౌశిక్‌రెడ్డి, టి.హరీశ్‌రావు, గంగుల కమలాకర్, జగదీశ్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి రాష్ట్రంపై... రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై మాకు పూర్తి స్థాయిలో అవగాహన ఉంది. ఏ సంక్షేమ పథకమూ ఇందులో లేదు. బడ్జెట్‌లో ముఖ్యమైన పథకాల ప్రస్తావనే లేదు. గొర్రెల పంపిణీ పథకం, దళితబంధు, రైతుభరోసా తదితరాలకు కేటాయింపులే లేవు. వ్యవసాయ స్థిరీకరణ లేదు. రైతులను పొగిడినట్టే పొగిడి వెన్నుపోటు పొడిచారు. భారాస ప్రభుత్వ హయాంలో వ్యవసాయ స్థిరీకరణ జరగాలని రెండు పంటలకు సాగునీళ్లు ఇచ్చాం. రెండు పంటలకు రైతుబంధు ఇచ్చాం. ఇప్పుడు రైతుభరోసా ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారు. రైతులను, వృత్తి కార్మికులను ఈ ప్రభుత్వం వంచించింది. రైతుల సంక్షేమం కోసం ఖర్చుపెట్టిన డబ్బులను మేమేదో దుర్వినియోగం చేశామని ఆరోపణలు చేస్తున్నారు. నిజానికి కాంగ్రెస్ ప్రభుత్వమే రైతు శత్రు ప్రభుత్వం. రైతుభరోసాలో అనేక ఆంక్షలు పెడుతున్నట్లు చెప్పారు. దళితబంధు ప్రస్తావనే లేదు. గొర్రెల పెంపకం పథకానికి తూట్లు పొడిచారు. యాదవులు, మత్స్యకారులను పట్టించుకోలేదు. పారిశ్రామిక పాలసీ ఒట్టి గ్యాస్, ట్రాష్. ఒక్క ఇండస్ట్రీ పేరు చెప్పలేదు. ఈస్ట్ మన్ కలర్‌లో కథ చెప్పినట్టే ఉందే తప్ప... బడ్జెట్ పెట్టినట్టు లేదు. కాంగ్రెస్ సర్కార్ ఏర్పడ్డాక సమయమివ్వాలని ఆరు నెలలపాటు అసెంబ్లీకి రాలేదు. గ్రామీణ వ్యవస్థను నిర్వీర్యం చేసే బడ్జెట్ ఇది. రూ.2లక్షల రైతు రుణమాఫీ పేరుతో కొత్త నాటకానికి తెరలేపారు. ఈ ప్రభుత్వం ఏ ఒక్క పాలసీని రూపొందించలేదు. మహిళలకూ ఇచ్చిందేమీ లేదు. ధాన్యం కొనుగోలు చేయడం లేదు. విద్యుత్ సరఫరా సరిగ్గా లేదు. ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. ప్రజా సమస్యలపై భారాస శ్రేణులు పోరాడతాయి. ఈ బడ్జెట్‌పై ప్రభుత్వాన్ని చీల్చి చెండాడతాం. కాంగ్రెస్ ఇచ్చిన మోసపూరిత వాగ్దానాలను అమలు చేసే వరకు వదిలిపెట్టేది లేదు" అని స్పష్టంచేశారు.

## రైతుల జీవితాలతో చెలగాటమాడొద్దు: కేటీఆర్

**అక్షరవిజేత హైదరాబాద్**

మొదటిపేజీ తరువాత

ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం అని, ఈ ప్రాజెక్టుతో తెలంగాణను ధాన్యాగారంగా మార్చామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం అని, ఈ ప్రాజెక్టుతో తెలంగాణను ధాన్యాగారంగా మార్చామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి లోయర్ మానేరు డ్యామ్‌ను కేటీఆర్ పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ. కాళేశ్వరం ప్రాజెక్టు విఫల ప్రాజెక్టుగా చూపే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ చేస్తోందని మండిపడ్డారు. గత ఎనిమిది నెలలుగా కాళేశ్వరం నుంచి నీరు లిఫ్ట్ చేయకుండా పంట పొలాలను ఎండబెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.

# టీచర్‌గా మారిన రాష్ట్రపతి

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

మొదటిపేజీ తరువాత

దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము గురువారం దిల్లీలోని విద్యార్థులతో ప్రత్యేకంగా ముచ్చటించారు. వారి అభిరుచులు, లక్ష్యాలను తెలుసుకున్నారు. రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఆమె ఉపాధ్యాయురాలిగా మారారు. దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము గురువారం దిల్లీలోని విద్యార్థులతో ప్రత్యేకంగా ముచ్చటించారు. వారి అభిరుచులు, లక్ష్యాలను తెలుసుకున్నారు. రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టి రెండేళు పూర్తయిన సందర్భంగా ఆమె ఉపాధ్యాయురాలిగా మారారు. తనకెంతో ఇష్టమైన అధ్యాపక వృత్తిని గుర్తుచేస్తూ విద్యార్థులకు పాఠాలు బోధించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. రాష్ట్రపతి ముర్ము గురువారం ఉదయం ప్రెసిడెంట్ ఎస్టేట్‌లోని డా.రాజేంద్ర ప్రసాద్ కేంద్రీయ విద్యాలయానికి వెళ్లి తొమ్మిదో తరగతి విద్యార్థులను పరిచయం చేసుకున్నారు. భూతాపం, పర్యావరణ మార్పులు, కాలుష్యం సమస్యలపై వారికున్న



అవగాహనను తెలుసుకుని..ఈ తరం విద్యార్థులు ఎంతో ప్రతిభావంతులంటూ కొనియాడారు. భావితరాల కోసం పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేశారు. నీటి సంరక్షణ ప్రాముఖ్యాన్ని వివరించారు. మొక్కలు నాటాలని ప్రోత్సహించారు.


అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE
ENABLE
NOTIFICATION
విజేత
శుక్రవారం 26 జూలై 2024
హైదరాబాద్


# మృతుడు కుటుంబ సభ్యులను పరామర్శించిన....



అక్షర విజేత ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో
ధరూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ర్యాలంపాడు జి. నరేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల్ జిల్లా ధరూర్ మండలం ర్యాలంపాడు గ్రామం లో మీసాల కరెన్న మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ధరూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జి.నరేందర్ రెడ్డి అక్కడికి వెళ్లి మృతుడుకి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.
వీరి వెంట ర్యాలంపాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు పంచాంగం వెంకటేష్,పెద్ద భతుకన్న, దౌలన్న, సవారన్న, యువరాజు, నాయకులు మరియు కార్యకర్తలు ఉన్నారు.

# మల్దకల్ కల్లు దుకాణాలపై దాడులు

అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూర
మల్దకల్ గ్రామంలో కళ్ళు దుకాణంపై దాడులువిషయాన్ని సంబంధిత అధికారులు సీక్రెట్ గా ఉంచారు రెండురోజుల కింద కల్లు తాగిన వారి మూత్ర, రక్త పరీక్షలు, శాంపిల్స్ కి పంపినట్టు సమాచారం మల్దకల్ మండల కేంద్రంలోని కల్లు దుకాణాలపై ఎస్టీఎఫ్, స్టేట్ టాస్క్ ఫోర్స్, నార్కోటిక్స్ డ్రగ్స్, డీఆర్ఐ డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫ్ ఇన్వెస్టిగేషన్) ఇన్స్పెక్టర్ రాములు నాయక్ ఆధ్వర్యంలో ఆఫీసర్లు బుధవారం తనిఖీలు చేశారు. రెండురోజుల కింద కల్లు తాగిన వారి మూత్ర, రక్త పరీక్షలు, ప్రస్తుతం షాప్ లో ఉన్న కల్లు నమూనాలు సేకరించారు. సిల్వర్, షాక్రిన్,బిస్కెట్ కల్లు చిక్కదనం కోసం వాడే ఈస్ట్ స్వాధీనం చేసుకొని శాంపిల్స్ కలెక్ట్ చేసుకున్నట్లు ఆఫీసర్లు చెబుతున్నారు. షాపులపై దాడుల విషయాన్ని సంబంధిత అధికారులు సీక్రెట్ గా ఉంచారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన - సరితమ్మ...



అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో
మృతి చెందిన వారి కుటుంబాలను ఆదుకుంటం.మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ..గద్వాల నియోజకవర్గం కేటిదొడ్డి మండలం గంగన్ పల్లి గ్రామానికి చెందిన గిర్నీ జంగిలమ్మ వ్యవసాయ పొలం వద్ద పనిలో నిమగ్నమై విద్యుత్ షాక్ తో మృతి చెందిన ఆమె కుటుంబ సభ్యులను,కొండాపురం గ్రామానికి చెందిన వడ్డె గోవింద్ కుమారుడు నర్సింహులు విద్యుత్ షాక్ తో మృతి చెందిన యువకుడి కుటుంబ సభ్యులను మరియు కొండాపురం గ్రామానికి చెందిన వడ్డె సవారమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతురాలు కుటుంబ సభ్యులను మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మపరామర్శించారు..విద్యుత్ షాక్ తో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఆదుకుంటామని,సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు మృతుల కుటుంబ సభ్యులను త్వరితగతిన నష్టపరిహారం అందేలా కృషి చేయాలని సరితమ్మ సూచించారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్వాల రాజశేఖరరెడ్డి, జమ్మిచేడు ఆనంద్,లత్తిపురం వెంకట్రామిరెడ్డి, కుర్వ శ్రీనివాసులు,నరేష్,నరం రంగారెడ్డి, వడ్డె వెంకట్రాములు,బి.మహానంది రెడ్డి,గంగన్ పల్లి చిన్న నర్సింహులు, నందిన్నె వెంకటేష్,రాఘవేంద్ర, ఆంజనేయులు,రామన్ గౌడ్,బంగీ నవీన్,కావలి జయన్న,గడ్డమిద్ది ఆంజనప్ప,పల్లెన్న తదితరులు ఉన్నారు..



# దేవరపల్లి హర్షవర్ధన విద్యార్థికి కరాటే పోటీల్లో నోబెల్ వరల్డ్ రికార్డ్

అక్షర విజేత, గోపాలపురం
తణుకు జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్లో జరిగిన నోబెల్ వరల్డ్ అట్టెంప్ట్ నిర్వహించారు. ఈ ఈవెంట్ లో మొత్తం 250 మంది కరాటే విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం నియోజకవర్గం, దేవరపల్లి మండలం, దేవరపల్లి శ్రీ హర్షవర్ధన ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో చదువుతున్న15 మంది కరాటే విద్యార్థులు ఈవెంట్ పాల్గొన్నారు. ఈ పోటీల్లో తమిళనాడు కి చెందిన డాక్టర్ హేమలత, నేషనల్ బోర్డ్ డైరెక్టర్ నోబెల్ వరల్డ్ రికార్డ్ వారు ఈ పోటీలకు పరిశీలకులుగా వ్యవహరించారు. నోబెల్ వరల్డ్ రికార్డు సాధించినట్టు అనౌన్స్ చేయడం జరిగింది. ఈ పోటీలకు సంబంధించిన సర్టిఫికెట్స్ ను మే నెల లో వచ్చేయనిఈ సర్టిఫికెట్స్ ను తణుకులో బుధవారం నాడు అందుకున్నట్లు శ్రీ హర్షవర్ధన ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో స్కూల్ డైరెక్టర్ డి దుర్గా వెంకట నరాయణ ప్రసాద్( బాబీ ) తెలిపారు ఈ




పోటీలకు శిక్షణ ఇచ్చిన కరాటే కోచ్ జె . శ్రీనివాస్ ను అభినందించారు అనంతరం విద్యార్థులకు , సర్టిఫికెట్స్ ను విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ వరల్డ్ రికార్డు లో పాలుపంచుకున్న విద్యార్థుల ను స్కూల్ డైరెక్టర్. దుర్గా వెంకటనారాయణ ప్రసాద్( బాబీ ) అభినందించారు. ఇటువంటి కరాటే పోటీలు ఎన్నో అవార్డులను గెలుచుకోవాలని మరియు చదువు తో పాటు, క్రీడల్లో, కరాటే, ఆసక్తి కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిది

## ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు చెక్కుల పంపిణి

## కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్దస్ సుధాకర్ రెడ్డి గురువారం వికారాబాద్ పట్టణానికి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. తెలంగాణ అసెంబ్లీ శాసనసభ సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం. ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి చేతులమీదుగా పట్టణంలో వివిధ వార్డులకు సంబందించిన 20 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం. ప్రసాద్ కుమార్ కి, పట్టణ అధ్యక్షులు అర్ధ. సుధాకర్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జైదు పల్లి



మురళి, వేణుగోపాల్ రెడ్డి,టౌన్ కాంగ్రెస్ సినియర్ నాయకులు రాజేందర్ గౌడ్, జంగయ్య, రెడ్యానాయక్, చాపల శ్రీనివాస్ ముదిరాజ్, మాజీ జెడ్పిటిసి ముత్తాహర్ షరీఫ్,వార్డ్ ఇంచార్జ్ లు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పై ప్రజలకు అవగాహన టీబీ నోడల్ పర్సన్ జయప్రకాష్.





అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో
జోగులాంబ గద్వాల జిల్లా డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మరియు జిల్లా ప్రోగ్రామ్ అధికారి అయిన డాక్టర్ సిద్దప్ప ఆదేశాల మేరకు రాజోళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు సారథ్యం లో రాజోలి మండలము లోని తుమ్మిళ్ళ గ్రామము లో టిబి నోడల్ పర్సన్ జయప్రకాష్ ఆధ్వర్యం లో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సీజనల్ వ్యాధుల పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా జయప్రకాష్ మాట్లాడుతూ గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా తదితర వ్యాధులు రాకుండగా కీటక జనిత వ్యాధులు కూడా రాకుండా వాటిని నియంత్రించడానికి అలాగే దోమలు వృద్ధి చెందే ప్రాంతాలను గుర్తించి నిర్మూలన చేయాలని చెప్పారు, ప్రతి రోజూ వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి ఏ ఎల్ ఓ ఆంటి లార్వా ఆపరేషన్ సర్వే చేసి జ్వరం వచ్చిన వారికి రక్త నమూనాలు సేకరించి మాత్రలు ఇవ్వాలని ఆయన అన్నారు. నీరు నిల్వ లేకుండా చూడాలని, నీరు నిల్వ ఉన్న గుంతలను మట్టి తో పూడ్చి వేయాలని తెలిపారు. నీటి నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి ఆయిల్ బాల్స్ వేయాలని చెప్పారు. గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుల చేత మురికి కాలువలో ఉన్న చెత్త చెదారం ను తొలగింపు చేయించారు. తుంగభద్ర నది తీరాన ఉన్న తుమ్మిళ్ల గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నది నీటిని వేడి చేసి చల్లారిన తర్వాత త్రాగాలని ఆయన మాట్లాడుతూ తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై డే ను పాటించాలని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, దోమతెరలు వాడాలని గ్రామ ప్రజలు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని చెప్పారు. ఈ కార్యక్రమం లో హెల్త్ అసిస్టెంట్ రంజిత్ కుమార్, ఆశా లు రాజేశ్వరి, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజల అప్రమత్తంగా ఉండాలి.వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి.

అక్షర విజేత వేములవాడ
వేములవాడ పరిధిలో ఉన్న గంజి వాగును వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్ తో కలసి పరిశీలించిన ఏఎస్పీ .ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ...జిల్లాలో రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజల అప్రమత్తంగా ఉండాలని,విపత్కర సమయాల్లో సహాయం కోసం డయల్100కి లేదా దగ్గరలో ఉన్న పోలీస్ వారికి సమాచారం అంధిస్తే తక్షణ సహాయక చర్యలు చేపట్టడం జరుగుతున్నరు.. వాగులు,వంకలు,నదుల వద్ద వరద ప్రవాహం అధికంగా ఉంటుంది కావున వాటి వద్దకి ఎవరు వెళ్లవద్దని, వ్యవసాయ పనుల నిమిత్తం రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని, వర్షాలు పడేటప్పుడు విద్యుత్ స్తంభాలను గాని,వైర్లను గానీ చేతులతో తాకవద్దన్నారు.వాహనాదారులు వర్షంలో ప్రయాణం చేయాల్సి వచ్చినప్పుడు రోడ్లపై నీరు ప్రవహించే చోట అప్రమత్తంగా ఉండాలని,బురద కారణంగా టైర్లు జారి ప్రమాదానికి గురయ్యే అవకాశాలుంటాయన్నారు.గ్రామాలలో పాత ఇండ్లు, గుడిశ లలో,శిథిలావస్థలో ఉండే నివాసలలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కూలిపోయే పరిస్థితిలో ఉంటే పోలీస్ వారికి సమాచారం అందిస్తే సురక్షిత ప్రదేశాలకు తరలిస్తామని అన్నారు..జిల్లా ఎస్పీ ఆదేశాల





మేరకు రోడ్ల పై వరద ఉధృతితో రోడ్లు తెగిపోయినా, ఉధృతంగా ప్రవహించినా అక్కడికి ఎవరు వెళ్లకుండా రెండు దిక్కులా ప్లాస్టిక్ కోన్స్,బారిగేడ్స్,హెచ్చరిక గల ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తగా ట్రాఫిక్ డైవర్షన్ చేయాడం జరిగిందన్నారు.



విజేత
శుక్రవారం 26 జూలై 2024
STAY CONNECTED
అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION





## కుక్కల దాడులో తీవ్రంగా గాయపడిన చిన్నారి...



అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో
కుక్కల బెడద నుంచి మా పిల్లలను రక్షించాలంటూ తల్లితండ్రులు ఆవేదన జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ అయిజ మున్సిపాలిటీ పరిధిలోని కర్నూల్ చౌరస్తా నందు హెచ్ పిపెట్రోల్ బంక్ ఎదురుగా భీమేష్ రెడ్డి కుమారుడు వాళ్ల షాపు దగ్గర చిన్నారి ఆడుకుంటున్న సమయంలో ఒక్కసారిగా కుక్కలు చిన్నారిపై దాడి చేశాయి... దీంతో చిన్నారునికి త్రీవ గాయాలయ్యాయి..ఈ సందర్భంగా కుక్కల బెడద నుంచి మా పిల్లలను రక్షించాలంటూ తల్లితండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. వెంటనే మున్సిపల్ కమిషనర్,చైర్మన్ గారు చొరవ తీసుకొని మున్సిపాలిటీ ఉన్న కుక్కలను వేరే ప్రదేశానికి తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు...

## 2లక్ష 50వేలు రూపాయల ఎల్ ఓ సి లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే.



అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో
హైదరాబాద్ లో ఎమ్మెల్యే క్వార్టర్స్ నందు గద్వాల నియోజకవర్గంలోని గట్టు మండల చెందిన పద్మ తండ్రి సవారన్న కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2 లక్ష 50వేలు రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ను ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది.

## నర్సాపూర్ పట్టణలో భారతీయ జనతా పార్టీ విస్తృత స్థాయి సమావేశం

**పాల్గొన్న ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి చిన్న రమేష్ గౌడ్**



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
గురువారం నాడు నర్సాపూర్ పట్టణలో భారతీయ జనతా పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ పార్టీ కార్యాలయంలో ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి చిన్న రమేష్ గౌడ్ పాల్గొన్నారు. ఆయన భారతీయ జనతా పార్టీ భవిష్యత్ కార్యాచరణ మరియు రాబోయే కాలంలో జరిగే కార్యక్రమాల గురించి దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రమణ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గోడ రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చేస్ యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘసాని సురేష్, ఎరుకల యాదగిరి, రమేష్ యాదవ్, మండల అధ్యక్షులు నీలి నగేష్ ముదిరాజ్, పట్టణ ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంతు భరత్ రామ్ , బాలరాజు శక్తి కేంద్ర ఇన్చార్జులు బూత్ అధ్యక్షులు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## ప్రజలకు జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఏపీలో ఆరోగ్యశ్రీ వర్తింపజేయాలని మంత్రిని కోరిన ఎమ్మెల్యే విజయ్ నాయుడు.



అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ హీరో
వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజా నరసింహ కి వినతి పత్రం అందజేసిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు నియోజకవర్గంలోని ప్రజలు జర్నలిస్టులు ఉద్యోగస్తులకు ఏపీలోని కర్నూల్ లో ఆరోగ్య శ్రీ వర్తింపజేయాలని అలంపూర్ చౌరస్తాలోని 100 పడకల ఆసుపత్రిని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని మరియు ఆశా కార్యకర్తలకు కనీస వేతనం చెల్లించాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజా నరసింహ కి ఎమ్మెల్యే వినతి పత్రం అందజేశారు.మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ అశోక్ రెడ్డి,పుల్లూరు రఘురెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కర్నూల్ లోని కెనరా బ్యాంక్ లో లోన్ తీసుకున్న రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి



అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో
అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మానవపాడు మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని వ్యవసాయ రైతులు ఆంధ్రప్రదేశ్ రాష్టం కర్నూల్ లోని కెనరా బ్యాంకులో పంట రుణాలు లోన్ తీసుకున్న రైతులకు రుణమాఫీ వర్తించెవిధంగా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే విజయుడు వినతి పత్రం అందజేశారు. గత ప్రభుత్వాలు తెలంగాణ రైతులు ఆంధ్రప్రదేశ్ రాష్టం లోని బ్యాంక్ లలో తీసుకున్న పంట రుణాలను లోన్ మాఫీ చేసిన్నట్లు ఎమ్మెల్యే సీఎం దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పదించిన సీఎం అధికారుల ద్వారా నివేదికలు సేకరించి రైతులకు రుణమాఫీ అయ్యేవిధంగా చూస్తానని హామీ ఇచ్చారు

## పాఠశాలలో "శిక్షా సప్తాహ్" కార్యక్రమం




అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యాశాఖల సంయుక్త పిలుపుమేరకు "శిక్ష సప్తాహ్"లో భాగంగా నాలుగో రోజు గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం బొమ్మనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కల్చరల్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బొమ్మనపల్లి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మంగీలాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు భిన్నత్వంలో ఏకత్వం గురించి మన సంస్కృతి సంప్రదాయం గురించి హెచ్ఎం ఎం.జ్యోతిరాణి విద్యార్థులకు సవివరంగా చెప్పారు. ఈనెల 29 వరకు జరగనున్న ఈ శిక్ష సప్తాహ్ లో భాగంగా ప్రతిరోజు జరిగే కార్యక్రమంలో జాతీయ విద్యా విధానం అమలులోకి వచ్చి నాలుగేళ్లు పూర్తి అయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర విద్యా శాఖలు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఈ కల్చరల్ డే నిర్వహించడం జరిగింది. విద్యార్థులు జాతీయ సమైక్యతను చాటి చెప్పే విధంగా విభిన్న వస్త్ర అలంకరణలు జాతీయ నాయకుల వేషధారణలతో ఆకట్టుకున్నారు.పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు భవాని, వివో రోజా, అసిస్టెంట్ టీచర్ పద్మ, సీఆర్పీ అబ్బయ్య, ఐఆర్పీ టీచర్ నీరజ, అంగన్వాడీ టీచర్స్ విజయలక్ష్మి, విజయ, వాలంటీర్ శారద, పేరెంట్స్ నవగణ్య, సారిక, నవ్యశ్రీ, సతీష్ లు పాల్గొన్నారు.

## ఘనంగా చింతలకుంట జనార్ధన్ జన్మదిన వేడుక....




అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో
గద్వాల నియోజకవర్గం కేటిదొడ్డి మండలం చింతలకుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జనార్ధన్ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య అధ్వర్యంలో స్వీట్లు పంచి,శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు...
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్వాల రాజశేఖరరెడ్డి,లత్తిపురం వెంకట్రామిరెడ్డి, కుర్వ శ్రీనివాసులు,మహిబ్ అలీ,రంగస్వామి గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు..

## ఘనంగా ఎర్ర సత్యం ముదిరాజ్ జయంతి వేడుకలు.

అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో
గద్వాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ సర్కిల్ నందు జోగులాంబ గద్వాల జిల్లా తెలుగు ముదిరాజ్ మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం ముదిరాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు కబీర్ దాస్ నరసింహులు మాట్లాడుతూ ఎర్ర సత్యం అన్న ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా సింహం అని,ఎర్ర సత్యం సేవలు మరువలేనివని, అనునిత్యం పెద ప్రజల అభివృద్ధికి కృషి చేశారని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తోట జనార్ధన్, కౌన్సిలర్ కరెంటు శీను,గౌరవ సలహాదారులు దౌలన్న, యువజన జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ పాండు,జిల్లా జాయింట్ సెక్రెటరీ కొత్తపల్లి అంజి,జిల్లా జాయింట్ సెక్రెటరీ నెంబర్ నర్సింహులు, గద్వాల్ తాలూకా ప్రధాన కార్యదర్శి దడవాయి నరసింహులు,కేకే భాయి, మదన పల్లి అంజి, బట్టల వెంకట రాములు,అశోక్, గద్వాల్ పట్టణ ప్రధాన కార్యదర్శి డబ్బులేటి నరసింహులు, తెలుగు నరేష్,గద్వాల్ పాడిన యువజన గద్వాల్ పట్టణ యువజన అధ్యక్షులు రఘు ప్రధాన కార్యదర్శి జగదీష్, నరేష్,నాగేంద్రబాబు

## మార్కెట్ కమిటీలకు కొత్త పాలకవర్గాలు: ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



అక్షరవిజేత,మానకొండూరు:
మానకొండూర్ నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న 6 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు నూతన పాలకవర్గాలను ఏర్పాటు చేస్తున్నట్టు మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 197 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు నూతన పాలకవర్గాల ఏర్పాటు ప్రక్రియను చేపట్టిన నేపథ్యంలో మానకొండూర్ నియోజకవర్గంలో కూడా వ్యవసాయ మార్కెట్ కమిటీలను నియమించదల్చినట్టు ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కొత్తగా ఏర్పాటయ్యే ప్రతి మార్కెట్ కమిటీ కార్యవర్గంలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌తో కలిపి 18 మంది సభ్యులు ఉంటారని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. వీరిలో 12 మంది నామినేటెడ్ సభ్యులు, ఇద్దరు అధీకృత వ్యాపారులు (లైసెన్స్, ట్రేడర్స్), నలుగురు ఎక్స్ అఫీషియో సభ్యులు ఉంటారని ఆయన వివరించారు. కొత్తగా ఏర్పాటయ్యే పాలకవర్గ పదవీకాలం రెండేళ్లు ఉంటుందని, రెండుసార్లు అదనంగా ఆరు నెలలు పొడిగించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇక మానకొండూర్ నియోజకవర్గం పరిధిలో నియమించే ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, సభ్యుల ఎంపికలో అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తామని, నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుల సమన్వయంతో ఈ కమిటీల నియామకపు ప్రక్రియను పూర్తి చేస్తామని ఎమ్మెల్యే వివరించారు.

# మాజీ ఎమ్మెల్యే వీరారెడ్డి 77వ జయంతి వేడుకలు



అక్షర విజేత/మరికల్/ ధన్వాడ : నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో గురువారం మాజీ ఎమ్మెల్యే వీరారెడ్డి 77వ జయంతి వేడుకలు మరికల్ పట్టణంలో ఇందిరాగాంధీ చౌరస్తా లో జిల్లా డీసీసీ అధ్యక్షులు కే.ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వీరారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మరికల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బెళగొంది వీరన్న,గొల్ల కృష్ణయ్య,అంజిల్ రెడ్డి, దామోదర్ రెడ్డి, ఎల్.రాములు,గోవర్ధన్, బొంత మొగిలి,సూరిటీ చెన్నప్ప,గొల్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్కూళ్ల కు దాతల సహకారం ఉండాలి - కాంప్లెక్స్ హెచ్ ఎం మంగీలాల్ - ప్రభుత్వ పాఠశాలకు గ్యాస్ కనెక్షన్ మినరల్ వాటర్ సెట్ వితరణ



అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో: ప్రభుత్వ పాఠశాలలకు దాతల సహకారం ఎల్లప్పుడూ ఉండాలని టేకులపల్లి మండలం బొమ్మనపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మంగీలాల్ అన్నారు. గురువారం బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు కొత్తగూడానికి చెందిన ఆర్కే ట్రేడర్స్ అధినేత హన్స్ రాజ్ జకోటియా డబుల్ గ్యాస్ స్టవ్ సిలిండర్ మినీ మినరల్ వాటర్ సెట్ ను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బొమ్మనపల్లి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మంగీలాల్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతుల కల్పన కోసం దాతలు ముందుకు వచ్చి తమ తోడ్పాటు అందించాలని కోరారు. బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు కొత్తగూడెంకు చెందిన వ్యాపారి ఆర్కే ట్రేడర్స్ అధినేత హన్స్ రాజ్ జకోటియా దాతృత్వాన్ని ప్రదర్శించడం ప్రశంసనీయమన్నారు. ప్రతీ వ్యాపారి ఆయనను ఆదర్శంగా తీసుకోవాలనీ అన్నారు. హెచ్ఎం ఎం.జ్యోతిరాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల స్థలదాత దోర్నాల మోహన్ రావు, అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు భవాని, వివేకానంద యూత్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు లగడపాటి రమేష్, కొత్తగూడెం డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, వాసవి క్లబ్ రాష్ట్ర ప్రతినిధి పల్లపోతు సాయి బాబా, అనిల్, వ్యాపారవేత్త కోడూరి రమేష్, ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ రాష్ట్ర కోఆర్డినేటర్ మహమ్మద్ ఖాసిం, ఎస్. జీ. ఎఫ్.భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, జర్నలిస్ట్ బుర్రా శ్రీనివాసరావు, వివేకానంద యూత్ సభ్యులు వీరాచారి, ప్రవీణ్, నరేష్, టీచర్ పద్మ, ఐఆర్పీ టీచర్ నీరజ, సీఆర్పీ అబ్బయ్య, అంగన్వాడీ టీచర్స్ విజయలక్ష్మి, విజయ, వాలంటీర్ శారద, వివో రోజా, విద్యార్థుల తల్లిదండ్రులు నవగన్య, నవ్యశ్రీ, సారిక, నారందాసు సతీష్, ఎండీమ్ వర్కర్ బంద సరోజ, మేకల పార్వతిదేవి తదితరులు పాల్గొన్నారు.



# బిజ్వారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి డాక్టర్ అశోక్ కుమార్,ప్రియాంక దంపతుల కుమార్తె శ్రివి సంస్కృతి 3వ జన్మదిన వేడుకలు

అక్షర విజేత ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో కూతురి జన్మదిన బహుమతిగా పాఠశాలకు రూ.27000/- వేల విలువగల మైక్రో బయాలజి పరికరాలను అందజేసిన డాక్టర్ ఎ.అశోక్ కుమార్ ఎండి,ఎంబిబిఎస్ దంపతులు మనం ఎక్కడ ఏ స్థాయిలో ఉన్నా,ఎక్కడ స్థిరపడిన జన్మనిచ్చిన గ్రామాన్ని చదువు నేర్పిన పాఠశాలను మర్చిపోకూడదు డాక్టర్ అశోక్ కుమార్ చిన్నపిల్లల వైద్య నిపుణులుజోగులాంబ గద్వాల జిల్లా గురువారం మల్దకల్ మండలం బిజ్వారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వపు విద్యార్థి డాక్టర్ ఎ.అశోక్ కుమార్,ప్రియాంక దంపతుల కుమార్తె శ్రివి సంస్కృతి 3వ జన్మదిన వేడుకలను కేక్ కటింగ్ చేసి ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలకు విద్యార్థుల అవసర నిమిత్తమై సైన్స్ కు సంబంధించి రూ.27000/- వేల విలువగల మైక్రో బయాలజి పరికరాలను బహుమతి అందజేశారు. అనంతరం ఉపాధ్యాయ బృందం డాక్టర్ అశోక్ కుమార్ సతీమణి డాక్టర్ ప్రియాంక శాలువాతో సన్మానించి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక ఎ.అశోక్ కుమార్, ఎండీ.ఎంబీబీఎస్ దంపతులు మాట్లాడుతూ... చదువుపరంగా విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలకు మా కుమార్తె శ్రివి సంస్కృతి 3వ జన్మదినం సందర్భంగా పాఠశాలలో జన్మదిన కార్యక్రమం జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థుల అవసరతలకై భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని అన్నారు.పాఠశాల విద్యార్థుల ఉద్దేశించి డాక్టర్ అశోక్ కుమార్ పలు సూచనలు సూచించారు.విద్యార్థిని విద్యార్థులు



అందరూ తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధించే పాఠాన్ని పాటంగా భావించకుండా పాఠాన్ని తమ భవిష్యత్తుకై జీవిత పాఠాలుగా మలుచుకోవాలని అన్నారు.చదువు అంటే కేవలం ఉద్యోగం కోసం మాత్రమే కాదని చదువు అంటే సమాజంలో మనిషి ఎలా బ్రతకాలో జ్ఞానాన్ని పెంపొందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అశోక్ కుమార్ తల్లిదండ్రులు మాజీ సర్పంచ్ బైని తిమ్మప్ప,నాగమ్మ,అన్నయ్య నాగేష్,ప్రధానోపాధ్యాయులు జి.మహేష్ కుమార్,ఉపాధ్యాయ బృందం,పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అలీబాబా అద్భుతదీపం లాగా రాష్ట్ర బడ్జెట్

## అన్ని వర్గాలను విస్మరించిన బడ్జెట్

## బడ్జెట్ లో 6 గ్యారంటీల అమలుపై ఎలాంటి స్పష్టత లేదు

## బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు టైగర్ భూమోల్ల కృష్ణయ్య



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ అంత ఆలీబాబా అద్భుతదీపం లాగా ఉన్నదని, ఏ ఒక్క వర్గానికి లబ్ధి చేకూర్చే లాగా లేదని, అన్ని వర్గాల ప్రజలను నిరాశపరిచిందని, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు. టైగర్ భూమోల్ల కృష్ణయ్య విమర్శించారు. రెండు లక్షల 91,000 కోట్లతో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటికీ. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు (6) గ్యారంటీలు, (420 ) హామీల అమలుపై ఎలాంటి స్పష్టత ఇవ్వలేదని కృష్ణయ్య విమర్శించారు. ఈ బడ్జెట్లో, రైతులకు, ఉద్యోగులకు, కార్మికులకు, నిరుద్యోగులకు, మహిళలకు, కుల వృత్తిదారులకు, విద్యారంగానికి, ఎస్సీ, ఎస్టీ ,బిసి, మైనార్టీ, వర్గాలకు ఈ బడ్జెట్లో తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. బట్టి బడ్జెట్ ప్రసంగమంతా గత ప్రభుత్వన్ని, తిట్టడానికి, బదనాం చేయడానికె ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు.ఈ బడ్జెట్ కేటాయింపులు, ప్రవేశపెట్టిన బడ్జెట్లో పేద ప్రజల సంక్షేమన్ని కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విస్మరించిందని, విమర్శించారు. రైతులకు ఒకే విడతలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి, 40 లక్షల మంది రైతులకు ఇవ్వాల్సి ఉండగా, 11 లక్షల మంది రైతులకు లక్ష రూపాయలు మాత్రమే రుణమాఫీ చేసి, 30 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయకుండా వారి ఉసురు పోసుకుందని విమర్శించారు. రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధును, ఇన్సూరెన్స్ ను, కాంగ్రెస్ పార్టీ తుంగలో తొక్కి%శీ%ది అని, విమర్శించారు. కుల వృత్తి దారులను మరిచిపోయిందని, విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంపై ఒక విధానం అంటూ లేదని, ఏ ఒక్క విధానాన్ని కూడా బడ్జెట్లో ప్రస్తావించలేదని, విమర్శించారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయకున్నా చేసినట్టుగా చెప్పడం, 500 రూపాయలకి గ్యాస్ సిలిండర్ ని నేటికీ ఇయ్యనప్పటికీ ఇచ్చినట్టుగా చెప్పుకోవడం, ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడుస్తున్నా ఆర్టీసీకి చెల్లించాల్సిన బకాయి డబ్బులు ఒక్క రూపాయి కూడా నేటికి చెల్లించకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో విద్యుత్ కోతలపై స్పష్టమైన హామీ ఇవ్వలేదని విమర్శించారు.బడ్జెట్లో నిరుద్యోగులకు సంబంధించి నిధులు కేటాయించక పోవడం, అనేక రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు నాలుగు, ఐదు ,నెలల నుండి రావలసిన పెండింగ్ వేతనాలని ప్రస్తావించక పోవడం బాధాకరమన్నారు. మొత్తంగా ఈ బడ్జెట్ తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసేదిగా ఉన్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ విషయంలో అరచేతిలో స్వర్గం చూపించిందని విమర్శించారు. త్వరలోనే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు తిరగబడే రోజులు వస్తాయని కృష్ణయ్య హెచ్చరించారు.

# అమ్మాయిపల్లి శ్రమలక్ష్మి మహిళా సంఘం సభ్యుల ఆవేదన వినేది ఎవరు



అక్షర విజేత చిన్నంబావి వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయిపల్లి గ్రామంలో శ్రమలక్ష్మి మహిళా సంఘాము సభ్యుల కు జరిగిన అన్యాయానికి ఆవేదనతో చిన్నంబావి మండల వెలుగు ఆఫీసు దగ్గర ఏపీఎం మద్దిలేటి,సిసి తిరుపతయ్యకు మా గ్రామంలోని శ్రమలక్ష్మి మహిళా సంఘం లో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించండి అని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.మా సంఘం పేరు శ్రమలక్ష్మి మహిళా సంఘం,మా సంఘం గత కొన్ని సంవత్సరాల నుండి మా సంఘ సభ్యులు అందరం కలిసి విజయవంతంగా నడుపుకోవడం జరుగుతుంది.ప్రస్తుతము మా సంఘములోని ముగ్గురు సభ్యులు స్వార్థం వల్ల సంఘ సభ్యులకు ఎలాంటి సమాచారం లేకుండా ఎలాంటి తీర్మానం లేకుండా మా సంఘం నుంచి బయటకి పోయి,శ్రమలక్ష్మి మహిళా సంఘం పాత సంఘం పేరు పెట్టుకొని ఆ ముగ్గురు వారికి తోడు కొత్తగా ఏడు మందిని కొత్త సభ్యులను కలుపుకొని మా సంఘము పాత సంఘము అని మా సంఘం పేరు శ్రమలక్ష్మి సంఘం అని పేరు పెట్టుకుని మా పాత సంగం సభ్యులకు తెలియకుండా కొత్త సభ్యులు ఏడు మంది,పాత సభ్యులు ముగ్గురు కలిసి బ్యాంకు లోను తెచ్చుకోవడం జరిగింది.పాత శ్రమలక్ష్మీ మహిళా సంఘం లోని సభ్యులకు ఎలాంటి సమాచారం లేకుండా గ్రామ బుక్ కీపర్ మరియు సీసీ తిరుపతయ్య ఇద్దరూ కలిసి కొత్త సభ్యులకు డాక్యుమెంటేషన్ చేసి బ్యాంకులో లోన్ ఇప్పించడం జరిగింది.పాత సంఘంలోని సభ్యులకు తెలియకుండా పాత సంఘం లోని లీడర్లను తీసివేయకుండా తీర్మానం చేయకుండా ఇష్టారాజ్యంగా బుక్ కీపర్,సి సి తిరుపతయ్య కలిసి పాత సంఘ సభ్యులను మోసం చేయడం జరిగింది.ఈ విషయం గురించి సీసీ తిరుపతయ్యను వివరణ అడగడం గతంలోని గ్రామంలో ఉన్న మహిళా సంఘాలకు లోన్లు ఇచ్చినట్టే ఇప్పుడు కూడా బుక్ కీపర్ డాక్యుమెంటేషన్ తీసుకొస్తే సంతకాలు చేయడం జరిగింది.కానీ బుక్ కీపర్ ఇలా చేసిన విషయము నాకు కూడా చెప్పలేదు నాకు ఈ విషయం గురించి తెలియదు.ఇప్పుడు పాత సంఘ సభ్యులు ఇక్కడకు వచ్చి గొడవ చేసిన తర్వాతే నాకుంది విషయం గురించి తెలిసింది అని చెప్పడం జరిగింది.విషయంపై జిల్లా కలెక్టర్, డి ఆర్ డి ఓ పిడి మేడం విషయంపై తగు చర్యలు తీసుకొని మా పాత సంఘం శ్రమలక్ష్మి మహిళా సంఘానికి న్యాయం చేయగలరని కోరుచున్నాము అని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో దేవమ్మ,ఎస్ లక్ష్మి,కురువ నాగమ్మ,లక్ష్మీ దేవమ్మ నాగన్న గౌడ్,ఎం వసంత,పబ్బ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.




## హైదరాబాద లో జరిగే ఎక్స్పోకు ప్రతి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ తప్పక హాజరు కావాలి



అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో
ఈనెల 26, 27,28 తేదీలలో కేబీఆర్ కన్వెన్షన్ ఎల్బీనగర్ హైదరాబాదులో జరిగే ఎక్స్పోకు ప్రతి ఫోటో %�డ% వీడియో గ్రాఫర్ హాజరు కావాలని మల్దకల్ మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ అసోసియేషన్ తరపున ఎక్స్పో కరపత్రాలను మల్దకల్ పోలీస్ స్టేషన్ పరిధి %ూాంఅ% ఈశ్వరయ్య గారి ఆధ్వర్యంలో %�డ% పోలీస్ స్టాఫ్ బృందం చే వాల్పోస్టర్లు ఆవిష్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లు నరేంద్ర శెట్టి. కృష్ణయ్య గౌడ్. శేషు గౌడ్. నరసింహ. ఎల్కూర్ రంగన్న. వెంకటేష్ .హరికృష్ణ. అశోక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## భారీ వర్షాలకు దెబ్బతిన్న రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలి

### రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు లేఖ వ్రాసిన పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల

అక్షర విజేత, గోపాలపురం

రాష్ట్రాన్ని ఇటీవల కురిసిన భారీ వర్షాలు, దాని వలన జరిగిన తీవ్ర పంటనష్టం, వీటిపై వెంటనే చర్యలకు ఉపక్రమించి, దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారాన్ని అందజేసే కార్యక్రమాన్ని యుద్ధప్రాతిపదిక మీద చేపట్టాలని డిమాండ్ చేస్తూ, కాంగ్రెస్ పార్టీ తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కిపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఒక లేఖ పంపినట్లు. పీసీసీ కార్యదర్శి. జేష్ఠ సతీష్ బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రదేశ్ కార్యదర్శి కాంగ్రెస్ కమిటీ

## కేంద్ర బడ్జెట్ బడా కార్పొరేట్ అనుకూల బడ్జెట్. రాష్ట్ర బడ్జెట్ ఇచ్చిన హామీలకు చేసిన కేటాయింపులకు పొంతన లేదు.



అక్షర విజేత, కొండమల్లేపల్లి.
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలకు చేసిన కేటాయింపులకు పొంతనలేదని హామీలను అమలు చేయకపోతే భవిష్యత్తులో ప్రజలను సమీకరించి పోరాడుతామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ లక్ష్మీనారాయణ హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం జూలై 23న ప్రవేశపెట్టిన 48,20,512 కోట్ల బడ్జెట్ బడా కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని, కేంద్ర ప్రభుత్వం మాటల్లో ఆర్భాటం తప్ప చేతల్లో శూన్యమేనని,రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ప్రవేశపెట్టిన 2,91,191 కోట్ల బడ్జెట్ ఎన్నికల ముందర ఇచ్చిన వాగ్దానాలకు చేసిన కేటాయింపులు పొంతనలేదని విమర్శించారు.గురువారం సిపిఐ ఎం దేవరకొండ నియోజకవర్గం స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు మల్లెపల్లి మండల కేంద్రంలో సాయి కృప ఫంక్షన్ హాల్ లో జరిగాయి.ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్రం ఉపాధి, ప్రజా సంక్షేమం, అభివృద్ధి అంటూ ఆర్భాటంగా మాటల్లో గొప్పలు చెప్పుతూ ఆచరణలో ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. ఆహార ద్రవయోల్బణం రేటు పెరగడంతో సామాన్యులు ఇబ్బందులు పడుతుంటే ఈ బడ్జెట్ వల్ల లాభపడింది బడా వ్యాపార వర్గాలేనని విమర్శించారు. దుర్భర దరిద్రంతో కొట్టుమిట్టాడుతున్న పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను వేటిని ఈ బడ్జెట్ పరిష్కరించలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్, పీఏ పల్లి చింతపల్లి, చందంపేట మండల కార్యదర్శి లు పెరికే విజయ్ కుమార్, ఉడుగుండ్ల రాములు, ఎం శ్రీను వివిధ మండలాల నాయకులు కావలి కృష్ణయ్య, పోలే యాదయ్య, కంబాలపల్లి చిరంజీవి, ఉడుగుండ్ల లక్ష్మమ్మ, సువాసిని, దోసపాటి విజయ తదితరులు పాల్గొన్నారు .

## బడుగు బలహీన వర్గాల ప్రయోజనాలే లక్ష్యంగా బడ్జెట్ రాహుల్ రెడ్డి

అక్షరవిజేత,కంగ్టి :

రాష్ట్ర బడ్జెట్లో రైతు , విద్యా, సంక్షేమ రంగాలకు సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేశారని గురువారం ఒక ప్రకటనలో కంగ్టి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర బడ్జెట్ పేద ప్రజలకు సంతృప్తినిచ్చిందని. రాష్ట్ర బడ్జెట్ పేదల బడ్జెట్ , కేంద్ర బడ్జెట్ ధనికుల బడ్జెట్ అని అన్నారు. పేదల కోసం బడుగు బలహీన వర్గాల కోసం అన్ని వర్గాల సంతృప్తి పరిచిన రాష్ట్ర బడ్జెట్ బడ్జెట్లో అన్ని రంగాలకు సంబంధించినటువంటి సమస్యలను అంశాలను పరిగణలో తీసుకొని రూపొందించిన భారీ బడ్జెట్ ను ప్రజలందరూ కూడా ఆనందంగా స్వాగతం పలుకుతున్నట్టు తెలిపారు. నియోజకవర్గంలో రైతులు రుణమాఫీతో చాలా సంతోషంగా ఉన్నారని రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసినటువంటి ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంపై క్షపూరితంగా వ్యవహరిస్తూ రాష్ట్రానికి రావాల్సిన బడ్జెట్ను ఇవ్వకుండా తీవ్రమైన నష్టాన్ని కలిగించిందని నిజంగా బిజెపి పార్టీకి తెలంగాణ రాష్ట్రంపై చిత్తశుద్ధి ఉండి ప్రేమ ఉంటే కచ్చితంగా తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్లో ఎందుకు నిధులు కేటాయించలేదని ప్రశ్నించారు నిజంగా బిజెపి పార్టీ లో గెలిచిన ఎంపీలు ఈరోజు తలదించుకోవాల్సిన సమయం వచ్చింది తెలంగాణ ప్రజలపై ప్రేమ నమ్మకం ఉంటే కచ్చితంగా వాళ్ళు బిజెపి పార్టీ సభ్యత్వానికి వాళ్ళు ఎంపీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సమాచార రక్షణ చట్టం రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాకర్

అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో:

సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సమాచార హక్కు రక్షణ చట్టం 2005 తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాకర్ అన్నారు. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని సైబర్ నేరగాళ్లు మోసాలు చేసి లక్షలాది రూపాయలు దండుకుంటున్నారన్నారు. తమకు తెలియని అజ్ఞాత వ్యక్తులు ఫోన్ చేసి వివరాలు అడుగుతే ఎలాంటి వ్యక్తి గత వివరాలు, బ్యాంకు వివరాలు, ఆధార్ వివరాలు, ఏటీఎం కార్డు వివరాలు చెప్పవద్దని ప్రజలకు సూచించారు. ఫోన్లకు వచ్చే లింకులు ఓపెన్ చేయవద్దని, ఫోన్ కు వచ్చే ఓటీపీ నెంబర్లు ఎవరికి చెప్పవద్దని తెలిపారు. సైబర్ నేరగాళ్లు ఎపికె ఫైల్స్ తో, ఎలక్ట్రిసిటీ బిల్ పేరుతో, బ్యాంకు అధికారులమంటూ మీ బ్యాంక్ అకౌంట్ కు లోన్ మంజూరు అయిందనీ, నీ ఫోన్ నెంబర్ కు బహుమతి గెలుపొందిందని ఆశలు చూపించి, బ్యాంకు యాప్ లతో, లింకులతో, వాట్సాప్ గ్రూప్ లలో ఫ్రెండ్స్ రిక్వెస్ట్ లతో, క్రెడిట్ కార్డుల పేరుతో, పోలీస్ అధికారుల ఫోటోలను ఫోన్ నెంబర్లకు లింక్ చేసి పోలీసు అధికారుల అంటూ ఫోన్ చేయడం, రుణమాఫీ కి సంబంధించి కాల్ చేసి వివరాలు అడగడం, మొబైల్ ఫోన్లలో పలు మోసాలకు సంబంధించిన యాప్ లు, పలు ఆన్లైన్ యాడ్స్ ద్వారా సైబర్ నేరగాళ్లు అకౌంట్లో నుండి డబ్బులు ఖాళీ చేస్తున్నారన్నారు. ఎప్పటికప్పుడు కొత్త పద్ధతులతో సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. డిజిటల్ పేమెంట్ల విషయంలో ప్రజలు జాగ్రత్త వహించాలని సూచించారు. పిల్లలకు ఫోన్లు ఇచ్చినప్పుడు తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని అన్నారు. సైబర్ మోసాలకు సంబంధించి ఎలాంటి అనుమానం వచ్చిన సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కు సంప్రదించాలని లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయాలని సూచించారు. బ్యాంక్ అధికారుల సూచనలు పాటించాలన్నారు. ప్రజలు అవగాహన పెంచుకోవడం ద్వారానే సైబర్ మోసాలకు అడ్డుకట్ట వేయచ్చని అన్నారు.

## కొండమల్లేపల్లిలో వర్గపోరు పై మీడియాలో వచ్చిన కథనాలు పూర్తిగా అవాస్తవాలు.

### మాజీ ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి.

అక్షర విజేత, కొండమల్లేపల్లి.

కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ లో వర్గ విభేదాలు ఉన్నాయని ఒక మీడియా ఛానెల్ లో వచ్చిన వార్తలు అవాస్తవమని వాటిని తీవ్రంగా ఖండిస్తున్నానని మాజీ ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కొంత అనారోగ్యం కారణాల వల్ల ఇటీవల జరిగినటువంటి రైతు రుణమాఫీకార్యక్రమానికి హాజరు కాలేక పోయానని ఈ విషయం ఎమ్మెల్యే బాలు నాయక్ గారికి కూడ తెలుసు అని,కానీ తన భర్త దూదిపాల శ్రీధర్ రెడ్డి ఆ కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించారని తమ అనుచరులు, మహిళలు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసారని తెలిపారు.కానీ వాస్తవాలు తెలుసుకోకుండా ఒక మీడియా ఛానెల్ లో కాంగ్రెస్ పార్టీలోకి క్రొత్త వారు రావడం వల్ల,పాత వారికి మర్యాద ఇవ్వడం లేదు వర్గ పోరు నడుస్తుంది అనే కథనాలు ప్రసారం చేసారని అందులో ఏ మాత్రం నిజం లేదు అని తెలిపారు. కొండమల్లేపల్లి మండలంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గారి ఆధ్వర్యంలో పాత వారు,కొత్త వారు అనే బేధం లేకుండా సమిష్టి కృషితో అందరిని కలుపుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని, పార్టీ కార్యక్రమాలలో కలిసి ముందుకు పోతున్నామని అంతేకాకుండా మా కార్యకర్తలకు, నాయకులకు అందరికీ అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన వేళలో అండగా ఉంటున్నామని, కొందరు మాపై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని, వాటిని ఉపేక్షించబోమని తెలిపారు...

## ఖమ్మం గట్టయ్య సెంటర్లో -75వ వన మహోత్సవం



అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం- 75 లో భాగంగా గురువారం ఉదయం 53వ డివిజన్ గట్టయ్య సెంటర్ లోని శ్రీనిలయం అపార్ట్మెంట్ ముందు అపార్ట్మెంట్ కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన వన మహోత్సవం కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మొక్కలను విరివిగా పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. మానవాళి కావాల్సిన ఆక్సిజన్ మొక్కల నుండే లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ వీలైనన్ని మొక్కలను నాటి భవిష్యత్తు తరాలకు బంగారు బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కడవెండి వేణుగోపాల్, సత్యనారాయణ, నన్నెబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సేవలాల్ సేన ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గా బోడ సాయి నాయక్ నియామకం

అక్షర విజేత ఖమ్మం టౌన్ :-

ఖమ్మం జిల్లాలో ఇటీవలె జరిగిన సేవాలాల్ సేన జిల్లా సదస్సులో జిల్లా ప్రధాన కార్యదర్శి గా బోడ సాయి నాయక్ ను నియమిస్తూ నియమక పత్రాన్ని జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్ , సేవాలాల్ సేన రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్ , సేవలాల్ సేన ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ శ్రీకాంత్ నాయక్ ల చేతుల మీదగా నియామక పత్రాన్ని అందుకున్నారు .
ఈ సందర్భంగా హెచ్ సురేష్ నాయక్ , పృధ్వి నాయక్ , బద్రునాయక్ , రాజు నాయక్ , సుశీల భాయ్ , కిషన్ నెహ్రూ నాయక్ తదితరులు నూతన ఉపాధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు .

## దామరగిద్ద మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గరగా ఉన్న ఆర్ ఎన్ బి రోడ్డు పూర్తిగా చెడిపోయింది



అక్షర విజేత గద్వాల్ బ్యూరో దామరగిద్ద మండల కేంద్రంలో గుంతల మయమై నీరు నిల్వ ఉండడంతో లోతు ఎంత ఉందో తెలియక వచ్చిన బండ్లు వచ్చిన లాక అన్ని కింద పడుతున్నాయి చాలామందికి దెబ్బలు తగులుతున్నాయి ఈ రోడ్డుమీద ప్రభుత్వ అధికారులు లీడర్లు పెద్ద పెద్ద నాయకులందరూ వెళుతున్న ఎవరు పట్టించుకోలేనటువంటి పరిస్థితి ఉన్నది నిన్ననే ఒక ఆటో కిందపడి డ్రైవర్ కు తీవ్ర గాయాలు అయ్యాయి కాబట్టి ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంబడే రోడ్డు మరమ్మతు పనులు చేయాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గోపాల్ జోషి మల్లప్ప నరసింహ తదితరులు పాల్గొన్నారు

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
శుక్రవారం 26 జూలై 2024

# ఉద్యమంలా వనమహోత్సవాన్ని చేపట్టాలి..

## వారం రోజుల్లో టార్గెట్ రీచ్ కావాలి..
## అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి..
## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి






అక్షరవిజేత,కరీంనగర్ :
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. గురువారం కరీంనగర్ జెడ్పీ క్వార్టర్ల సముదాయంలోని సమావేశ మందిరంలో వన మహోత్సవ కార్యక్రమంపై జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు సంబంధించిన లక్ష్యము.. నాటిన మొక్కల సంఖ్య... ఎప్పటి వరకు పూర్తి చేస్తారు తదితరు అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... డిఆర్డిఓ, అటవీ, ఎక్సైజ్, ఆర్ అండ్ బి, పలు శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు వన మహోత్సవంలో విధించిన లక్ష్యాన్ని వారం రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హైదరాబాద్ నుంచి ప్రతి రోజు ఉన్నతాధికారులు దీనిపై సమీక్ష నిర్వహిస్తున్నారని, ఇది గమనించి అధికారులు ముందుకెళ్లాలని పేర్కొన్నారు. వారం రోజుల్లోగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ మేరకు ప్లాన్ చేసుకొని ముందుకెళ్లాలని, అలసత్వం వహించవద్దని పేర్కొన్నారు. రహదారుల వెంట రైతు వేదికల్లో, అంగన్వాడీ సెంటర్లు, గ్రామాల్లో మొక్కలు విస్తృతంగా నాటాలని సూచించారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.

**పారిశుద్ధ కార్మికుల సేవలు వెలకట్టలేనివి..**
**వారి ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు భీమా కల్పించేందుకు చర్యలు**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

గ్రామాలు, పట్టణాలు అందంగా తీర్చిదిద్దడంలో పారిశుధ్య కార్మికుల సేవలు అద్భుతమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. గురువారం జెడ్పి క్వార్టర్ల సముదాయంలోని సమావేశ మందిరంలో జరిగిన పారిశుద్ధ కార్మికుల క్షేమం - గౌరవం అనే కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆరోగ్య బీమా కల్పించే అంశాన్ని పరిశీలిస్తున్నామని, స్థానిక సంస్థల నిధుల నుంచి ఆరోగ్య బీమా చేస్తామని తెలిపారు. విపత్కర పరిస్థితుల్లో మన గ్రామాలు, పట్టణాలు, వీధులు పరిశుభ్రత కోసం పారిశుద్ధ కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. వారికి ఆరోగ్య భీమా స్థానిక సంస్థల నిధుల నుంచి కల్పించే ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్మికులు రక్షణ కవచాలను ధరించి పని చేయాలని, ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, డీఎఫ్ఓ బాలామణి, యూనిసెఫ్ స్టేట్ ప్రతినిధి ఫణిందర్ కుమార్, డిపిఓ రవీందర్, డిఆర్డి ఓ శ్రీధర్, యూనిసెఫ్ జిల్లా కోఆర్డినేటర్ కిషన్ స్వామి ఎస్ ఎస్ ఎన్ వేణు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఉద్యాన వనాధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, పలువురు అధికారులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# తెలంగాణలో జతీయ పార్టీ ఎంపీ లు 16 మంది, తెలంగాణకు మొండి చెయ్యి చూపించిన కేంద్ర ప్రభుత్వం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్.

అక్షర విజేత ఖమ్మం :-
కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ గురించి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మేడిపండు చందంగా,పక్షపాతంతో కూడుకొని ఉన్నదని తెలంగాణాకు మొండి చెయ్యి చూపించారని, గిరిజన యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు కర్మాగారం గురించి ఊసేలేని బడ్జెట్ ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రోడ్లు, పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా, హాండ్లూమ్ పార్క్, కొత్త రైల్వే ట్రాక్సు ఇతర అంశాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా మొండి చెయ్యి చూపించారని అన్నారు.ఈరోజు కేంద్రం ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఏడవ సారి పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పక్షపాతంతో కూడుకొని ఉన్నది, తమ ప్రభుత్వాన్ని కాపాడుకోవడం కోసం కొన్ని రాష్ట్రాలకే ఎక్కువ నిధులు కేటాయించి స్వామి భక్తిని ప్రదర్శించింది 1.48 కోట్లు విద్య నైపుణ్య అభివృద్ధికి ఏ మూలకు సరిపోవని గ్రామీణ అభివృద్ధికి కేటాయించిన నిధులు చూస్తే,2.66 లక్షల కోట్లు దేశవ్యాప్తంగా చూసినప్పుడు కేటాయింపులుతక్కువగా ఉన్నాయి గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఇప్పుడు మరలా గ్రామీణ ప్రాంత పేదలకు మూడు కోట్ల ఇల్లు కట్టిస్తామని



చెప్పడం మోసపూరితమైనది వచ్చే సంవత్సరంలో ప్రకృతి వ్యవసాయం కోటి మందితో చేపడతామని చెప్పడం వ్యవసాయ రంగానికి కేటాయించిన నిధులు చూస్తే1.52 లక్షల కోట్ల మాత్రమే ఇది రైతాంగాన్ని మభ్యపెట్టే కార్యక్రమం, కోట్ల మంది విద్యార్థులు చదువుకుంటుంటే సంవత్సరానికి ఒక్క లక్ష మందికి విద్యా రుణం ఇస్తామని చెప్పడం విద్యార్థులను మోసం చేయడమే విద్యారంగానికి కేటాయించిన నిధులు అరకొర గతంలో ఇస్తామన్నా రెండు కోట్ల ఉద్యోగాలు మాటను,మరిచి కొత్త వాగ్దానాలు చేస్తున్నారు, 500 పెద్ద కంపెనీలు పెట్టి కోటి మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పటం పెద్ద అబద్ధం ప్రజా సంక్షేమానికి ఖర్చు పెట్టాల్సినటువంటి నిధులు ప్రజల సామాజిక ఆర్థిక అసమానతలు పోగొట్టడానికి బదులు ఒరిస్సా రాష్ట్రంలో ఉన్న దేవాలయాలన్నీ అభివృద్ధి చేస్తామని చెప్పటం రాజకీయం తప్ప మరొకటి కాదు 8 నెలల కోసం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ కార్పొరేట్ వర్గాలకు మేలు చేసేదిగా ఉంది ఆశ్చర్యకరంగా అప్పులు వసూలు చేయటానికి ఒక ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉంది అప్పులు రద్దు చేసేది వీరే బడా బడా పెద్దలకి రాయితీలిచ్చి ఆదుకునేది వీరే ప్రజలను నమ్మించడానికి ఇటువంటి ట్రిక్స్,,12 ఇండస్ట్రియల్ పార్క్ లు పెడతామని చెప్పారు ఎక్కడో చెప్పలేదు,వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు అనుగుణంగా కేటాయింపులు లేవు కొన్ని పంటలకే మద్దతు ధర ప్రకటించారు మిగతా వాటిని విస్మరించారు తెలంగాణకు విభజన చట్టంలో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలుకు నోచుకోలేదు తెలంగాణ ఎడల వారికున్న వైఖరి తెలియజేస్తుందని అన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జన్మదిన వేడుకలు

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్, ఏరుగట్ల మండల కేంద్రాల్లో గల బి.ఆర్.ఎస్. పార్టీకార్యాలయం లలో బి. ఆర్. ఎస్. మండలాల పార్టీ అధ్యక్షులు కల్లెడ ఏలియా, ఏ.రాజా పూర్ణానందం అధ్యక్షతన గురువారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.ఆర్ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు ఒకరికొకరు తినిపించుకుంటూ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆనతి కాలంలోనే ఇచ్చిన హామీలను నిబంధనలు విధిస్తూ తూతూ మంత్రంగా అందిస్తుందని, మళ్లీ ప్రజలు, రైతులు, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు బిఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టేందుకు సిద్ధమవుతున్నారని వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని, కార్యకర్తలు, నాయకులు, నిరంతరం ఇచ్చిన హామీలపై ఉద్యమాలను నిర్వహిస్తూ ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.పీ.లు శివ లింగు శ్రీనివాస్, ఉపేంద్ర, జడ్పిటిసి బద్దం రవి, జిల్లా నాయకులు గోపిడి సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాపాయి పవన్, మండల పార్టీ నాయకులు తీగల సుభాష్, ఏనుగు



రాజేశ్వర్, కె.చిన్న రాజేశ్వర్, యూసుఫ్, ఎంపీటీసీ లు శాస్త్రి, దేవతి అశోక్, అంజి, తాజా మాజీ ప్రజాప్రతినిధులు,డాక్టర్ మధు, మాజీ సర్పంచ్ సుమన్, కాంట్రాక్టర్, నాయకుడు ఎం.ఏ ఆరిఫ్, రోహిత్ గంగాధర్, చిన్నారెడ్డి, ఉదయ్, గాండ్లపేట రాజారెడ్డి, మనోజ్, సంజయ్, పలువురు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉమ్మడి సిపిఐ మహబూబ్నగర్ జిల్లా స్థాయి శిక్షణ తరగతులు జయప్రదం చేయండి.

**-నారాయణపేట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. వెంకటేష్.**



అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:
మరికల్ :భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో జరగబోయే శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఐ నారంపేట జిల్లా కార్యవర్గ సభ్యులు పీ వెంకటేష్ కోరారు. ఇది శిక్షణ తరగతుల కార్యక్రమానికి మండల శాఖ గ్రామ శాఖ డివిజన్ శాఖ కమిటీ సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు. ఇట్టి శిక్షణా తరగతులు 26 ,27 తేదీలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమానికి సిపిఐ పార్టీ ఎమ్మెల్యే పూనం లేని సాంబశివుడు ముఖ్యఅతిథిగా హాజరవుతారని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా చాడా వెంకటరెడ్డి, పళ్ళ వెంక రెడ్డిలు హాజరవుతారని ఆయన గుర్తు చేశారు అందుకు ఇట్టి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# పదవ తరగతి విద్యార్థులకు ప్రోత్సాహక అవార్డులు.

**-మేడిశెట్టి కమిటీ అధ్యక్షులు రాంప్రకాష్ గుప్తా.**





అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:
మరికల్ మేడిశెట్టి అవార్డు కమిటీ ఆధ్వర్యంలో 2012 సంవత్సరం నుండి మరికల్ మండలంలోని అన్ని గ్రామాలలోని ఉన్నత పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు 9.0 జిపిఏ కంటే ఎక్కువ ర్యాంకు వచ్చిన విద్యార్థులకు ఒక్కొక్క పాఠశాల నుండి పదిమంది కీ మాత్రమే వెండి పథకాలు బహుకరించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. 9.0 కన్నా ఎక్కువ సాధించిన విద్యార్థులు 63 మంది మరియు 10.10 జిపిఏ సాధించిన విద్యార్థులు 9 మందికి ఈ వెండి పతకం , ఐదువేల నగదు బహుమతి గా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై మురళి పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. తదుపరి కమిటీ సభ్యులు ఎస్సైని శాలువాతో సత్కరించారు,ఈ కార్యక్రమంలో మేడిశెట్టి రాంప్రకాష్ అధ్యక్షులు, జి మరికల్ మేడిశెట్టి అవార్డు కమిటీ ఆధ్వర్యంలో 2012 సంవత్సరం నుండి మరికల్ మండలంలోని అన్ని గ్రామాలలోని ఉన్నత పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు 9.0 జిపిఏ కంటే ఎక్కువ ర్యాంకు వచ్చిన విద్యార్థులకు ఒక్కొక్క పాఠశాల నుండి పదిమంది కీ మాత్రమే వెండి పథకాలు బహుకరించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. 9.0 కన్నా ఎక్కువ సాధించిన విద్యార్థులు 63 మంది మరియు 10.10 జిపిఏ సాధించిన విద్యార్థులు 9 మందికి ఈ వెండి పతకం , ఐదువేల నగదు బహుమతి గా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై మురళి పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. తదుపరి కమిటీ సభ్యులు ఎస్సైని శాలువాతో సత్కరించారు,ఈ కార్యక్రమంలో మేడిశెట్టి రాంప్రకాష్ అధ్యక్షులు, జి రాజేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు ఎం వెంకట రాములు, వివిధ పాఠశాలల నిర్వాహకులు, జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు,కే. రఘు,కే.రవి,సహాయ కార్యదర్శులు పి.రవి కిరణ్ జి చెన్నయ్య,కే.రాజు కే. నిఖిల్, జి.నరేష్ కోశాధికారి మేడిశెట్టి వివిధ పాఠశాలల నిర్వాహకులు, జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు,కే. రఘు,కే.రవి,సహాయ కార్యదర్శులు పి.రవి కిరణ్ జి చెన్నయ్య,కే.రాజు కే. నిఖిల్, జి.నరేష్ కోశాధికారి మేడిశెట్టి పవన్ కుమార్ గుప్తా, తదితరులు విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాపువాడలో మురుగు నీటితో కాలనీవాసుల కష్టాలు



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ పట్టణంలోని రైల్వేకాలనీ, కాపువాడలో గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మురుగు కాలువలు నిండి రోడ్లపై నీరు నిలుస్తోంది. దీంతో పాటు రోడ్డపై మురుగు నిలుస్టుండటంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వానలు తగ్గే వరకు తమకు ఇబ్బందులు తప్పేలా లేవని, అధికారులు స్పందించి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# బదిలీపై వెళ్తున్న సెక్రటరీ శివకుమార్ కు ఘనంగా వీడ్కోలు పలికిన చింతలపల్లి గ్రామస్తులు





అక్షర విజేత కల్వకుర్తి:
కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండలం చింతలపల్లి గ్రామ సెక్రెటరీగా గత ఐదు సంవత్సరాలు విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న శివకుమార్ కి చింతలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామంలోని యువకులు గ్రామ ప్రజలు శాలువాలతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాట్లాడుతూ వారు గ్రామానికి అందించిన సేవలు గ్రామంలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులకు కలిగించకుండా సోదర భావంతో మెలిగే వారు గ్రామ పరిశుభ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టి అవెన్యూ ప్లాంటేషన్ గాని డంపింగ్ యార్డ్ గాని ప్రతి విషయంలో తన ఉద్యోగాన్ని సక్రమంగా నిర్వహించారు అని మాజీ సర్పంచ్ మంజుల యాదయ్య తెలిపారు అలాగే నూతనంగా విచ్చేసిన సెక్రెటరీ పవన్ కుమార్ రెడ్డికి శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంజుల యాదయ్య వార్డు మెంబర్ శోభకుమార్ యాదిరెడ్డి గ్రామ పెద్దలు కోప్పు సాయిలు వెంకటయ్య రాములు మంద జంగయ్య కొప్పు రమేష్ కొప్పు శ్రీశైలం లక్ష్మయ్య ముత్యాల సురేష్ సాయిబాబా లక్ష్మయ్య కృష్ణయ్య గద్ద బలరాం రాఆశా వర్కర్లు అనిత శామంత మహిళ సంఘాలు స్వాతి మరియమ్మ సునీత తదితరులు పాల్గొన్నారు

# ప్రధానోపాధ్యాయులకు బంగారు నంది అవార్డు



అక్షర విజేత కొండపాక
కుకునూరుపల్లి ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బంగారు నంది అవార్డులు అందుకున్నారు. ప్రగతి ఫౌండేషన్ వారు వివిధ రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వ్యక్తులకు అవార్డులను ప్రదానం చేస్తారు. అందులో భాగంగా గురుపూజోత్సవం సందర్భంగా విద్యా రంగంలో ఉత్తమ సేవలు అందించిన కుకునూరుపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డిలను ఎంపిక చేసి గురువారం హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో బంగారు నంది అవార్డులను అందజేశారు. శాలువాతో సత్కరించి నంది అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి ఫౌండేషన్ ప్రతినిధులు సినీ ఆర్టిస్టులు పిఎన్ఆర్ సంస్థ అధినేత పోల్కంపల్లి నరేందర్ తదితరులు పాల్గొన్నారు. నంది అవార్డును అందుకున్న ఉపాధ్యాయులను పలువురు అభినందించారు.

# ప్రమాదాలకు నిలయంగా మారిన వర్షపు నీటి గుంత



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కార్యాలయాల మధ్య గత మూడు నాలుగు రోజులుగా కురుస్తున్న చిరుజల్లుల వర్షాలకు ఐ.కె.పి, ఈ.జీ.ఎస్. కార్యాలయం ముందు, మండల పరిషత్ సమావేశం హాలు ముందు, పౌర సరఫరాల గిడ్డంగి వెనుక, గుంతల ఉన్న ప్రాంతంలో నీటి నిలువ నిలిచి ఉండడంతో కార్యాలయాలకు వచ్చే ఉపాధి హామీ కూలీలు, ఐకెపి కార్యాలయానికి వచ్చే స్వయం సహాయక గ్రూపు మహిళలు, ఐ.కె.పి. సీ.సీ.లు, ఐకెపి వి.వో. లు, సి.ఏ.లు, ఈజిఎస్ కార్యానికి వచ్చే ఫీల్డ్ అసిస్టెంట్లు , పౌర సరఫరాల గిడ్డంగి మాలీలు హామాలీలు నిత్యం, కార్యాలయాలకు వచ్చే అధికారులు, సైతంవర్షపు నీటి తో నిలిచిన నీటి గుంత ప్రమాదకరంగా నిలిచిందని వాపోతున్నారు. ఇటీవల నూతన ప్రభుత్వం అధికారంలోకి రావడం పలు పథకాలు అమలు చేయడం పట్ల వచ్చి పోయే లబ్ధిదారులకు సైతం ఈ వర్షపు నీటి గుంత ప్రమాదకరంగా మారిందని వాపోతున్నారు. కార్యాలయాల చుట్టూ, మండల పరిషత్ సమావేశం హాలు సీసీతో నిర్మించడం వల్ల పాకూరు పట్టి ఎక్కడ జారిపడతామని అధికారులు సైతం జంకుతున్నారు. వర్షం నీటితో గుంత నీటి నిలిచి ఉండడంవల్ల దోమలు పెరిగి అనారోగ్యానికి గురి అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని, కార్యాలయాలకు వచ్చే లబ్ధిదారులు వాపోతున్నారు. పచ్చదనం, పరిశుభ్రత, పారిశుద్ధం పాటించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ, రోగాల బారిన గురి కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని నూతన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు సైతం పదేపదే చెబుతున్నప్పటికీ, పక్కనే నిత్యం సంచరించే మండల కార్యాలయాల మధ్య గల వర్షం నీటి గుంతపై చర్యలు చేపట్టకపోవడం అధికారులకు అభివృద్ధి పట్ల, సంక్షేమ పథకాల అమలుపట్ల, ఏ మేరకు చిత్తశుద్ధి ఉందో, విధులు ఏ మేరకు నిర్వహిస్తున్నారో ఈ వర్షం నీటి గుంత నిదర్శనంగా అధికారుల పని తీరుకు నిలిచింది. ఏది ఏమైనా ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి వర్షపు నీటితో కార్యాలయం మధ్య నీటి గుంతల మారిన ప్రాంతంలో మొరం పోయించి చదును చేయించాలని, కార్యాల చుట్టూ గల సి.సి. లతో నిర్మించిన ప్రాంతంలో పాకూరును తొలగించి ప్రమాదాల జరగకుండా చర్యలు చేపట్టాలని పాలు కార్యాలయాలకు వచ్చే లబ్ధిదారులు సైతం కోరుతున్నారు. మండల కార్యాలయం వద్ద ఈ విధంగా ఉంటే ఇక గ్రామాలలో పరిస్థితి ఏ విధంగా ఉందో, మండల అధికారుల విధుల పట్ల ఏ విధంగా వ్యవహరిస్తున్నారో ఇట్టే అర్థమవుతుందని మండలకార్యాలయాలకు వచ్చి పోయే లబ్ధిదారులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఏది ఏమైనా అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్న, వర్షపు నీటితో గుంతల మారిన ప్రాంతాన్ని మొరం పోయించి మరమ్మత్తు చేయించాలని, పాపులను పట్టిన పాకురు ను తొలగింప చేయాలని, కార్యాలయాలకు వచ్చే లబ్ధి దారులకు ప్రమాదాలు జరగకుండా వెంటనే చర్యలు చేపట్టి బాగు చేయాలని కోరుతున్నారు.

# సి.ఎస్.సి. హెల్త్ కేర్ సంస్థ లో ప్లే బోటామిస్ట్ ఉద్యోగాల కొరకు దరఖాస్తులు చేసుకోవాలి



అక్షర విజేత మోర్తాడ్ : ఆయా గ్రామాలలో గల నిరుద్యోగ యువతీ, యువకులు ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని సి.ఎస్.సి హెల్త్ కేర్, వెల్నెస్ సెంటర్ సర్వీస్ లిమిటెడ్ లేబర్ కమిషనర్ ఆధ్వర్యంలో సి.ఎస్.సి హెల్త్ కేర్ సంస్థలో ఉద్యోగాలు నియమించబడతాయని, సి.ఎస్.సి హెల్త్ కేర్ సెంటర్, వెల్నెస్ సెంటర్ డివిజన్ మేనేజర్ శశికాంత్ పులి వెంట్ల గురువారం మోర్తాడ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలిపారు. సి.ఎస్సి, హెల్త్ కేర్, వెల్నెస్ సంస్థ ఆధ్వర్యంలో ఎం.ఎల్టి, డి.ఎం.ఎల్.టి, బి.ఎస్.సి. ఎం.ఎల్.టి, ఏ.ఎన్.ఎం, జి.ఎన్.ఎం, ఉద్యోగాలకై, ఈనెల 26న, ఈనెల 27న, జిల్లా కేంద్రానికి అతి సమీపంలో గల ముబారక్ నగర్ గ్రామంలో గల సి.ఎస్.సి హెల్త్ కేర్ వెల్నెస్ సెంటర్ నందు ఉద్యోగాల నియమకాలకై ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయని డివిజన్ మేనేజర్ శశికాంత్ పులివెంట్ల తెలిపారు. ఉద్యోగాలపై ఆసక్తిగల అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఒక సెట్ జిరాక్స్ తీసుకొని ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఆయన కోరారు. ఇంటర్వ్యూలు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులకు ఏమైనా అనుమానాలు లేదా ఇతర సమస్యల కోసం ఈ క్రింది 9505658871, 8919672293 సెల్ నెంబర్ల కు ఫోన్ చేసిసంప్రదించి పూర్తి సమాచారం తెలుసుకోవాలని డివిజన్ మేనేజర్ శశికాంత్ కోరారు. లేబర్ కమిషనర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సేవలకు ఉద్యోగాలను నియామకం చేయడమే కాకుండా, సర్వీసు లేబర్ కమిషన్ వారు అందిస్తున్నారని ఆయన తెలిపారు. ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని డివిజన్ మేనేజర్ శశికాంత్ పులి వెంట్ల కోరారు.

# నూతనంగా విధుల్లో చేరిన, బదిలీలపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తించి పదోన్నతి పై వెళ్లిన సిరిల్ రావు, విజయలక్ష్మి, ఉపాధ్యాయులు జి. శ్రీనివాస్ రావు, రికార్డ్ అసిస్టెంట్ లు బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్లిన సందర్భంగా, నూతనంగా ప్రభుత్వ ఉన్నత విచ్చేసి విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులు కె.రాజేందర్, మహిళ ఉపాధ్యాయులు త్రివేణి, జయశ్రీ, రికార్డు అసిస్టెంట్ సైపాలి లను గురువారం పాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లెపాటి వేణుగోపాలరావు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పి .ఆర్. టి. యు. మండల మాజీ అధ్యక్షులుమగ్గిడి శంకర్, మహేష్, చంద్రశేఖర్, నరసింహస్వామి, మహిళా ఉపాధ్యాయునిరాలు రాజేశ్వరి, బోధనేతర సిబ్బంది గంగాధర్, విద్యార్థిని, విద్యార్థులు, పదోన్నతి పై బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను, నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులను ఘనంగా స్వాగతించి, పూల మాలలు వేసి,శాలువాలు కప్పి, స్వాగతించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, పాఠశాల వివిధ కమిటీల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రపూర్, పెద్దమ్మ కడి తండాలలో పర్యటించిన ట్రైనింగ్ కలెక్టర్



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలం లోనిసికింద్రాపూర్ గ్రామం, పెద్దమ్మ కడితండా గ్రామా లలో,ట్రైనింగ్ కలెక్టర్ సాంకేతి కుమార్ సందర్శించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలుపై ఆయా గ్రామాల ప్రజలను, స్వయం సహాయకగ్రూప్ మహిళలను ప్రభుత్వ పథకాల పట్ల అడిగి తెలుసుకున్నారు. ఐకెపి మహిళలు ట్రైనింగ్ కలెక్టర్ సాంకేతి కుమార్ పుష్పగుచ్చాలు అందించి, పూల మాలలు వేసి కాలువలు కప్పి ఘనంగా సన్మానించి, స్వాగతించారు. ఆయా గ్రామాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జరుగుతున్న నర్సరీలను, స్మశాల వాటికలను, వాటికల ను, డంపింగ్ యార్డ్ లు, ఉపాధి హామీ పనులను, గ్రామపంచాయతీలను, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల బోధన చేస్తున్న విధానాన్ని, స్వయం సహాయక గ్రూపు మహిళలు రుణాలు తీసుకొని వ్యాపారాలు పెట్టుకున్న వాటిని పరిశీలించి, గ్రామాలలో గల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాలలో వాడ వాడలో, వీధి వీధిలో, మహిళలతో, గ్రామస్తులతో కలిసి పర్యటించి పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను పై అడిగి తెలుసుకున్నారు ట్రైనింగ్ కలెక్టర్ వెంట భీంగల్ మండల అధికారులు డిఎల్పిఓ, ఎంపీడీవో సంతోష్ కుమార్, ఏపిఎం రవీందర్, సీనియర్ సిసి పురస్తూ నరేష్ , ఎంపీ ఓలు గంగ మోహన్ దావీద్. సెక్రెటరీ మాధవి, టెక్నికల్ అసిస్టెంట్ రమేష్, రత్నాకర్, మహిళా సంఘాలు సభ్యులు, రైతులు,గ్రామ సర్పంచ్ రమేష్, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎ కరూప దుస్తులు పంపిణీ చేసిన తెలుగుదేశం నేత అల్లూరి విక్రమాదిత్య



అక్షర విజేత, గోపాలపురం
అన్నదేవర పేట గ్రామంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి , ఉపాధ్యాయులతో కలిసి స్కూల్ యూనిఫామ్స్ ఇచ్చిన అల్లూరి విక్రమాదిత్య మరియు కూటమి నాయకులు , కార్యకర్తలు. పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లూరి విక్రమాదిత్య మాట్లాడుతూవిద్యార్థిని, విద్యార్థులు మంచిగా చదువుకుని కన్న తల్లి తండ్రులకు మన ఉరికి మంచి పేరు తీసుకుని రావాలని దానికి సంబంధించి మేమందరు మీకు అన్ని రకాలుగా తొడుంటామని అల్లూరి విక్రమాదిత్య హామీ ఇచ్చారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
శుక్రవారం 26 జూలై 2024

# హిందూమతంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కదిరే కృష్ణ ను వెంటనే అరెస్టు చేయాలి

అక్షరవిజేత, దేవరకొండ
దేవరకొండ బిజెపి ఆధ్వర్యంలో కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సుప్రభాతాన్ని తన వెగిలిమాటలతో ఉటంకిస్తూ హిందూ ధర్మాన్ని, హిందువుల వివాహ సమయంలో చదివే వేదమంత్రాలను సైతం తప్పుపడుతూ కోట్లాది హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించిన నాస్తికవాదం ముసుగులో ఉన్న మతతత్వ వాది కదిరే కృష్ణ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ అన్నారు. స్థానిక దేవరకొండ పోలీసు స్టేషన్లో అతడి పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని స్థానిక సిఐకు బిజీ వై ఎం పట్టణ అధ్యక్షులు గుండాల అంజి కంప్లైంట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏప్రిల్ 13వ తేదీన ఇబ్రహీంపట్నంలో పూలే-అంబేద్కర్ జాతర పేరుతో జరిగిన జిల్లా సదస్సులో కదిరే కృష్ణ మాట్లాడిన మాటలు హిందువుల మనోభావాలను దెబ్బతీశాయని, నాస్తిక వాదం ముసుగులో కేవలం హిందుత్వ పై దాడికి ప్రయత్నిస్తున్న ఇటువంటి వెధవలకు రాబోయే రోజుల్లో హిందువులంతా తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. ప్రతి పనికిమాలిన వెధవ మీడియాలో కనిపించడం కోసం తన సొంత ఇమేజ్ పెంచుకోవడం కోసం హిందుత్వాన్ని హిందూ ఆచార పద్ధతులను, హిందూ దేవి దేవతలను చులకనగా మాట్లాడడం పరిపాటిగా మారిందని అన్నారు. నాస్తికవాదం ముసుగులో కేవలం హిందుత్వ పై జరిగే దాడులను హిందూ సమాజం తప్పక తిప్పికొడుతుందని అన్నారు .ఇటువంటి వ్యాఖ్యలు చేసే పనికిమాలిన వెధవలపై కఠిన చర్యలు తీసుకోవాలని వెంటనే కదిరే కృష్ణ పై కేసు నమోదు చేసి అతడిని అరెస్టు చేయాలని అన్నారు నాస్తిక వాదం ముసుగులో జరిపే ఇటువంటి సమావేశాలకు పోలీసు శాఖ అనుమతులు ఇవ్వకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య, జిల్లా కార్యదర్శి వస్కుల సుధాకర్, రెడ్డి శంకర్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ఆదిత్య, కార్యదర్శి పొలాగోని గణేష్, చండీశ్వర్,శేఖర్ రెడ్డి,అర్థం రమేష్,గడ్డం శివ,విజయ్,నాగేంద్ర,బాలు తదితరులు పాల్గొన్నారు




# కవి, రచయిత గుర్ర జాషువా వర్థంతి వేడుకలు



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం లోని మండల కేంద్రమైన మోర్తాడ్ జాతీయ రహదారి,రైల్వే స్టేషన్ కు వెళ్లే దారి పక్కనే గల మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద మోర్తాడ్ మండల దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కవి ,రచయిత గుర్ర జాషువా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గుర్రం జాషువా చిత్రపటానికి జ్యోతిని వెలిగించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అందరంగా దళిత సంక్షేమ మండల సంఘం నాయకులు మాట్లాడుతూ గుర్ర జాషువా ఎన్నో కవితలను, రచించి వాటి ద్వారా ప్రజలను చైతన్యం చేసి, అంటరానితనం, కుల వివక్ష లాంటివి పారదోలిన ఘనత ఆయనదే అన్నారు. జాషువా కవి, రచయితగా, గొప్ప మానవతావాది, ఉపాధ్యాయునిగా, శాసనమండలి కమిటీ సభ్యులుగా సేవలందించి కళా ప్రపూర్ణ, పద్మ భూషణ్ లాంటి ఎన్నో బిరుదులు అందుకొని సత్కారం పొందిన ఏకైక కవి, అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ మండల నాయకులు మల్లురి రాజారాం, పాలెం సామ్రాట్ అశోక్, రామన్నపేట బాబురావు, మామిడి గంగాధర్, లడ్డు గంగాధర్, గౌతమ్, బీ.సీ.నాయకులు దశరథ్, సుంకేట్ నరసయ్య, పలువురు పాల్గొన్నారు.

# సమీకృత జిల్లా కలెక్టరేట్లో ప్రత్యేక వైద్య శిబిరం





అక్షర విజేత ఖమ్మం టౌన్:-
ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల ఆరోగ్య పరిరక్షణ దిశగా హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంకల్పించి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ రూపొందించడం జరిగింది.

ఇట్టి ప్రత్యేక వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించడంతో పాటు, వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అధికారులు, ఉద్యోగుల హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనపై వైద్యాధికారులు కలెక్టర్ సూచనలు చేశారు. ప్రత్యేక వైద్య శిబిరంలో అవసరమైన మేర రిజిస్ట్రేషన్ కేంద్రాలు, శాంపిల్ కలెక్షన్ కేంద్రాలు, ఉద్యోగులు కన్సల్టేషన్ చేసేందుకు వీలుగా వైద్యులను అందుబాటులో ఉంచారు. శిబిరానికి పత్యేక వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించడంతో పాటు, వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అధికారులు, ఉద్యోగుల హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనపై వైద్యాధికారులు కలెక్టర్ సూచనలు చేశారు. ప్రత్యేక వైద్య శిబిరంలో అవసరమైన మేర రిజిస్ట్రేషన్ కేంద్రాలు, శాంపిల్ కలెక్షన్ కేంద్రాలు, ఉద్యోగులు కన్సల్టేషన్ చేసేందుకు వీలుగా వైద్యులను అందుబాటులో ఉంచారు. శిబిరానికి వచ్చిన ప్రతి ఉద్యోగిని వైద్యులు పరీక్షించి, వారి మెడికల్ హిస్టరీ తెలుసుకొని అవసరమైన పరీక్షలు చేశారు.

# కొనసాగుతున్న చిట్టాపూర్ గ్రామంలో పారిశుద్ధ పనులు



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం లోని చిట్టాపూర్, శ్రీరాంపూర్ గ్రామాలలోగురువారం రోజున బాల్కొండ మండల ఏ.పీ.వో. గంగ మోహన్, చిట్టాపూర్, శ్రీరాంపూర్, బాల్కొండ, గ్రామాల కార్యదర్శులు రజనీకాంత్, గణేష్, సాయి కృష్ణలు ఆ గ్రామాలను సందర్శించి పారిశుద్ధం సమస్యలను పరిశీలించారు. అంతేకాకుండా ఆయా గ్రామాలలో పారిశుద్ధ కార్మికులతో, ఉపాధి హామీ కూలీలతో, గ్రామంలోని నీటి నిలువ గుంతలలో మొరం,మట్టి, పోయించి చదును చేయించారు. గ్రామంలోని ప్రధానా వీధుల గుండా నీటి నిల్వ లేకుండా పారిశుద్ధ పనులను శుభ్రం చేయించారు. అలాగే ప్రతి వీధిలో పారిశుద్ధం పనులు చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్వాడి కేంద్రాల్లో, పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద, గ్రామాలలో,చెత్త చెదారం తొలగింపు, పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలను తొలగింప చేశారు. మురుగు కాల్వాలలో, సి.సి. డ్రైనేజీలలో చెత్త చెదారాన్ని తొలగింపజేసి, చెత్తని దూర ప్రాంతంలో గల డంపింగ్ యార్డులో పారవేశారు. మురుగు కాల్వలలో, సీ.సీ డ్రైనేజీలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించి, పాకింగ్ మిషన్ ద్వారా స్ప్రే చేయించారు. ఇంటింటికి తిరుగుతూ, ఇంటి చుట్టూ చెత్తాచెదారాన్ని బుట్టలలో వేసుకోవాలని, జిపి ట్రాక్టర్ వచ్చినప్పుడు ట్రాక్టర్లలో వెయ్యాలని అధికారులు సూచించారు. అంతే కాకుండా నీటి కుండీలలో నీరు నిలువ ఉండకుండ చూసుకోవాలని ఇంటింటికి తిరుగుతూ అవగాహన కల్పించారు. ఇంటి చుట్టూ పరిసరాలను పరిశీలభంగా ఉంచుకోవాలని ఇంటి కుటుంబ సభ్యులకు ఆయా గ్రామాల కార్యదర్శులు గ్రామస్తులకు, కుటుంబ సభ్యులకు వివరించారు.

# గ్రామాలలో దొంగతనాల నివారణకు యువకులు పోలీసులకు సహకరించాలి



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని ఆయా గ్రామాలలో మోర్తాడ్ ఎస్సై జి. అనిల్ కుమార్ సందర్శించి ఆయా గ్రామస్తులతో, యువకులతో సమావేశం ఏర్పాటు చేసి, దొంగతనాల నివారణకు ఆయా గ్రామాల ప్రజలు, యువకులు, గస్తి దళాలను ఏర్పాటు చేసుకొని, రాత్రివేళ గ్రామాల్లో తిరుగుతూ దొంగతనాలు నివారణకు పాటుపడాలని ఎస్సై సూచించారు. గ్రామాల్లో, కాలనీలో, నూతన వ్యక్తులు అనుమానాపద స్థితిలో కల్పిస్తే మోర్తాడ్ పోలీస్ స్టేషన్ సెల్ నంబర్ 8712659867 కు, లేదా 100 డయల్ కు ఫోన్ చేసే ఫోన్ చేయాలని కోరారు. ఎవరైనా ఇతర గ్రామాలకు వెళ్ళేటప్పుడు ఇంట్లో ఉన్న విలువైన బంగారం, నగలు, వెండి అభరణాలు, ఉంచవద్దని ఎస్సై తెలిపారు. ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు బయటకు కనేపడే విధంగా తాళాలు వేయవద్దని, ఇతర గ్రామాలకు వెళ్లేవారు పోలీసులకు సమాచారం అందించి వెళ్లాలన్నారు. దొంగతనాల నివారణలో ఆయా గ్రామాల ప్రజలు, యువకులు పోలీసులకు సహకరిస్తే దొంగతనాల నియంత్రణ చేయవచ్చని మోర్తాడ్ మండల ఎస్సై,జి. అనిల్ కుమార్ కోరారు.

# జిఓనెంబర్ 217 రద్దుపట్ల హర్షం వ్యక్తం చేసిన యర్నగూడెం మత్స్యకార సహకార సంఘం



అక్షర విజేత, గోపాలపురం,
మత్స్యకారుల సంక్షేమానికి వారి జీవనోపాధికి ప్రభుత్వం తీసుకున్న జీఓ నెంబర్ 217 రద్దుపట్ల తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం నియోజకవర్గం, దేవరపల్లి మండలం యర్నగూడెం స్వదేశీ మత్స్యకార సహకారసంఘం హర్షం వ్యక్తంచేశారు
ఈసందర్భంగా ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు మంత్రి అచ్చెన్నాయుడు లకు సంఘ అధ్యక్ష కార్యదర్శులు ముంగర అయ్యన్న గణుసుల సుబ్బారావు సంఘ సభ్యులు ధన్యవాదములు తెలిపారు
రద్దు అయిన జీఓ వల్ల రాష్ట్రంలో సొసైటీ పరిధిలో ఉన్న3325 చిన్నతరహా సాగునీటి చెరువులు 23920 పంచాయితీ చెరువులు 118 రిజర్వా యుర్లు మత్స్య కార సహకార సంఘాల పరిధిలోకి రానున్నాయి

# మరికల్ నూతన తాసిల్దారుగా జమీల్,



అక్షర విజేత/ మరికల్/ధన్వాడ:
మరికల్ నూతన తాసిల్దారుగా జమీల్, మహబూబ్నగర్ నుంచి నారాయణపేట జిల్లా కేటాయింపు ఇక్కడ పనిచేస్తున్న సునీత వనపర్తి జిల్లాకు బదిలి అయ్యారు. ఈ కార్యక్రమంలో మరికల్ తాసిల్దార్ గా వచ్చిన నూతన తాసిల్దార్ కు కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు.

# సన్ రిచ్ పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో వివేకానంద విద్యాలయంలోని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.




అక్షర విజేత . రామాయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని సన్ రిచ్ పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద విద్యాలయంలోని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా నవజాత శిశువు, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పి.చరణ్ మరియు రవితేజ గౌడ్, మొదటి విడతగా దాదాపు 500 మంది కి పైగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. అంతేగాక ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పిల్లల ఎదుగుదల, దృష్టి లోపాలు, వాక్సినేషన్, పోషకాహార లోపం,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు సూచనలు చేశారు. ఇటువంటి ఆరోగ్యకరమైన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఆసుపత్రి యాజమాన్యం, వైద్య సిబ్బందిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమ్మనగారి రామ్ కుమార్, మేకమ్మ గారి రవీందర్, ప్రత్యేకంగా అభినందించారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
శుక్రవారం 26 జూలై 2024
హైదరాబాద్

## బడ్జెట్ అన్ని వర్గాలకు లాభం చేకూర్చే విధంగా ఉంది

## కుంద మల్లికార్జున్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి



అక్షర విజేత:అచ్చంపేట
ఎస్సీ సంక్షేమం కోసం అధిక నిధులు కేటాయించడం హర్షించదగ్గ విషయం అని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్ అన్నారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ.ఆర్థిక మంత్రి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వం లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు ఆమోద యోగ్యం గా ఉంది అని అన్నారు.వ్యవసాయ , విద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారు అని అన్నారు.ఎన్నికల లో ఇచ్చిన హామీలు అమలు చేస్తారని అన్నారు.రుణ మాఫీ ఆగస్టు 15 లోపు 2 లక్షల మాఫీ పూర్తీ అవుతుంది అని అన్నారు.రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి.అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతల రాజ్ గోపాల్, లోకనాదం పాల్గొన్నారు

## అమర వీరుల కుటుంబ సభ్యులను సన్మానించిన ఎంపీ సతిమణి ప్రియాంక ధర్మపురి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : 25వ 'కార్గిల్ విజయ్ దివస్' సందర్భంగా జమ్మూ అండ్ కాశ్మీర్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సిఎంఆర్ సెంట్రల్ ఆడిటోరియంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ప్రియాంక ధర్మపురి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె అమరవీరుల స్మృతిలో మొక్కలను నాటారు. అనంతరం కార్గిల్ అమర వీరుల కుటుంబ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పూర్వ సీఎస్ ఎల్.వి సుబ్రహ్మణ్యం, ఎయిర్ కమాండర్ విఎమ్ రెడ్డి, బిజేపి తమిళనాడు అధ్యక్షులు అన్నామలై కుప్పుస్వామి, ప్రముఖ సినిమాటోగ్రఫర్ సెంథిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ ప్రక్రియను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారి



అక్షర విజేత కొండపాక
రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేయడంతో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మహేష్ లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ హరిబాబు తో కలిసి దుద్దెడ యూనియన్ బ్యాంకు లో రుణమాఫీ ప్రక్రియను గురువారం పరిశీలించారు.రైతులకు రుణమాఫీ అందే వివరాల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు చింతల సుధాకర్ కు మాఫీ అయిన 68 వేల చెక్కును అందజేశారు.కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ రవి శంకర్ , కొండపాక మండల వ్యసాయాధికారి ప్రియదర్శిని, కొండపాక వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక పాల్గొన్నారు.



# వేసవికాలంలో నడిచిన అక్రమ ఇసుక రవాణా వర్షాకాలంలో ఎందుకు ఆపాల్సి వచ్చింది..

### గడిచిన 5,6 నెలలుగా అక్రమ ఇసుక రవాణా అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలియకుండానే జరిగిందా..?

### గత ఆరు నెలలుగా రైతుల ఇబ్బందులు గుర్తించని నాయకుడు ఇప్పుడే గుర్తించారా?





అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని మంజీరా పరివార్క ప్రాంతం నుండి గత కొన్ని నెలలుగా అక్రమ ఇసుక జీరో దందా జోరుగా కొనసాగింది. గత ఐదు ఆరు నెలల నుండి పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు ఇప్పుడే తాము అక్రమ ఇసుక క్వారీలను బందు చేశామని ప్రకటనలు ఇస్తున్నారు. గత ఐదు ఆరు నెలల నుండి కొనసాగుతున్న అక్రమ ఇసుక వాళ్ళ కనులకు కనబడలేదా అధికార పార్టీ అందరం లేనిది అక్రమ అనుష్క కొనసాగిందా అని పలువురు గుసగుసలాడుతున్నారు. రైతుల ఇబ్బందుల గురించి నిజంగానే పట్టించుకుంటే క్వారీ మొదలైన ప్రారంభంలోనే అక్రమ ఇసుక రవాణా ఆపు చేయాలని ఫిర్యాదు చేయవలసి ఉండగా ఎలాగో వర్షాకాలం ప్రారంభమై క్వారీలు నడవని పరిస్థితి ఉంది కాబట్టి ఇప్పుడేదో తమపై పడ్డ మచ్చను తొలగించుకోవడానికి చేసిన ప్రయత్నంగానే ప్రజలు భావిస్తున్నారు. గతంలో పలు సంఘటన జరిగిన, పనుమాలు రెవెన్యూ అధికారులు పోలీసులు అక్రమ ఇసుక రవాణాను సీజ్ చేసి చట్టబద్ధమైన చర్యలు తీసుకున్నప్పటికీని ప్రతిపక్ష పార్టీలు కూడా అక్రమ ఇసుక రవాని అడ్డుకున్నప్పటికీ, పలు గ్రామస్తులు భూగర్భ జలాలు నహిస్తున్నాయని కలెక్టర్, పోలీసు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీని పట్టించుకోని టీజీఎస్ ఎండిసి అధికారులు శాసనసభ్యులు తోట లక్ష్మి కాంతారావు ఫిర్యాదుకే స్పందిస్తారా. ఎలాగో వర్షాకాలం ఉంది కాబట్టి అక్రమ ఇసుక రవాణా కొనసాగదు కాబట్టి ఫిర్యాదు చేశారని మండల ప్రజలు విమర్శిస్తున్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఐసిడిఎస్ అంగన్వాడి టీచర్ లకు అన్యాయం చేసిన కేంద్ర ప్రభుత్వం

అక్షర విజేత జుక్కల్
కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లోని అంగన్వాడి యూనియన్ అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో ఐసిడిఎస్ అంగన్వాడీలకు నిధులు తగ్గించి అన్యాయం చేశారని. అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు. సురేష్ అన్న ఆరోపించారు. గత బడ్జెట్లో 2023. 2024. బడ్జెట్లో ఇరవై ఒక్క వేల. 523 కోట్లు కేటాయించగా. ప్రస్తుత. 2024. 2025. బడ్జెట్లో. 21 వేల 200 వందల కోట్లు కేటాయించింది. అంటే 323 కోట్లు తగ్గించినట్లు బడ్జెట్లో చూపించారు. ఇప్పుడున్న అన్ని రకాల దారాలు పెరిగినాయి. ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు ఎలా పెంచుతారు పని సురేష్ అన్న ప్రశ్నించారు. గతంలో బడ్జెట్ తగ్గించారు కావున సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలో చలో ఢిల్లీ పిలుపునివ్వడం జరిగింది. అప్పుడు కేంద్ర ప్రభుత్వం 1500 పెంచుతామని రెండుసార్లు ప్రకటించి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మోసం చేసింది. ఈ బడ్జెట్లో అంగన్వాడీల జీతాలు ఎంత పెంచుతున్నారో చెప్పలేదు. కావున బడ్జెట్లో మన వాటా కోసం పోరాటం చేయాలి.ఐసిడిఎస్. వాటా కోసం. కేంద్ర. రాష్ట్ర కమిటీలు ఏపోరాటానికి. పిలుపునిచ్చిన. కామారెడ్డి జిల్లాలోని. ఐదు ప్రాజెక్ట్. లోని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్. సిద్ధంగా ఉండాలని సురేష్ అన్న ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.సురేష్ అన్న జిల్లా గౌరవ అధ్యక్షులు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్. సిఐటియు. కామారెడ్డి జిల్లా.




## తెలంగాణలో రైతును రాజుగా చెయ్యడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోప్రజాప్రభుత్వం భారీ బడ్జెట్!

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి మామిడి నవీన్ గుప్త!!

అక్షర విజేత ,శివంపేట.
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రిమల్లు భట్టీ విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేల ఆరు గ్యారంటీ లను పూర్తి స్థాయిలో అమలుపరిచే విధంగా తెలంగాణ బడ్జెట్ ప్రవేశ పెట్టిందని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుపులిమామిడి నవీన్ గుప్త అన్నారు.2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రవేశ పెట్టిన బడ్జెట్అన్ని రంగాల అభివృద్ధికి, అన్ని వర్గాల సంక్షేమానికి, ఉపయోగపడే విధంగా పూర్తి సమతుల్యతతో ఉన్నది. రాష్ట్ర ఆదాయ వనరులకు, అవసరాలకు, ప్రభుత్వ లక్ష్యాలకు నడుమ సమన్వయాన్ని.. బడ్జెట్ కూర్పు సాధించింది.వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ ఏకంగా రూ. 72,659 కోట్లు కేటాయించింది. అలాగే రూ. 2 లక్షల రుణమాఫీ పథకానికి సైతం మరో 31,000 కోట్లు



ప్రతిపాదించింది. ఆ తర్వాత ప్రాధాన్యంగా విద్య, వైద్యం, ఎస్సీ, ఎస్టీ బీసీ, సంక్షేమం, నీటి పారుదల రంగాలకు పెద్దమొత్తంలో కేటాయింపులు ఉన్నాయి.కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు భరోసా కల్పిస్తూ ఆయా పథకాలకు కేటాయింపులు చేసింది అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పడిన ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమం-అభివృద్ధి కి సమభాగంలో నిధులు వెచ్చిస్తూ మేలు కలయికతో ముందుకు తీసుకువెళ్తున్నారు.ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వం వారికి అందించే ప్రోత్సాహకాల వల్ల మహిళలు ఆర్థిక పరిపుష్టి తో ఆర్థిక సాధికారత సాధించి దేశానికి ఆదర్శంగా నిలుస్తారు.ప్రస్తుతం గ్రామాల్లో భూమి లేని రైతులు రోజువారీ కూలీలుగా పనిచేస్తూ వారికి ఆర్థిక సాయం అందించేందుకు తమ ప్రభుత్వం అర్హులైన భూమిలేని నిరుపేద రైతు కూలీలకు ఏటా రూ.12,000 ఆర్థిక సాయం అందించేందుకు కొత్త కార్యక్రమాన్ని ఈ ఏడాది ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ ని సన్మానించిన ప్రెస్ క్లబ్ సభ్యులు.

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.
వనపర్తి జిల్లా ఎస్పీగా ఇటీవలే నూతన బాధ్యతలు చేపట్టిన రావుల గిరిధర్ ను గురువారం జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో షాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఎస్పీ రావుల గిరిధర్ కు ప్రెస్ క్లబ్ సభ్యులు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, అదేవిధంగా సమాజాన్ని పట్టిపీడిస్తున్న గంజాయి లాంటి మత్తు పదార్థాలను కూకటి వేళ్ళతో నిర్మూలించాలన్నారు. అందుకు జర్నలిస్టు లు ఇందులో భాగస్వా ములు కావాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షులు అంబటి స్వామి, గౌరవ సలహాదారులు డాక్టర్ సురేష్ శెట్టి, ప్రధాన కార్యదర్శి పి పవన్ కుమార్, కోశాధికారి రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు డి రవిప్రసాద్,కె. ఆంజనేయులు, కె



హుస్సేన్, కార్యదర్శి కె శేఖర్, విష్ణు, ప్రవీణ్ కుమార్, బాలరాజు తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

విజేత

శుక్రవారం 26 జూలై 2024

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

STAY CONNECTED

SUBSCRIBE
ENABLE
NOTIFICATION



# విద్యుత్ ఘాతంతో రైతు మృతి

అక్షర విజేత జుక్కల్ కామారెడ్డి జిల్లా



జుక్కల్ నియోజకవర్గం లోని బిచ్కుంద మండలానికి చెందిన రాజాపూర్ గ్రామానికి చెందిన కొత్త రాములు అనే వ్యక్తి కరెంట్ షాక్ లో మృతి చెందాడు అన్నం పెట్టే అన్నదాత విద్యుత్ ఘాతంతో మృతి చెందడం ఆ కుటుంబం జీర్ణించుకోలేక పోతుంది. ఇంటికి పెద్ద తిక్కు అయినా విద్యుత్ ఘాతంతో మరణించడంతో ఆ కుటుంబం రోడ్డుపాలైంది. వివరాల్లో వెళ్తే కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన కొత్త రాములు తన పొలంలో వారి నాట్లు వేస్తుండగా అడ్డుగా వచ్చిన బోరు మోటర్ విద్యుత్ తొలగించడానికి ప్రయత్నించగా ఒకసారి విద్యుత్ ఘాతంతో గురై పొలంలోనే రాములు అనే రైతు కన్నుమూశాడు. వెంటనే కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించినప్పటికీ అప్పటికే రాములు మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు . రాములు మృతి పట్ల ఆయన కుటుంబం శోక సంద్రంలో మునిగిపోయింది. బిచ్కుంద పోలీసులు కేసు నమోదు చేశారు

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం




అక్షర విజేత: జడ్చర్ల :
మిడ్జిల్ మండలం వేముల గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో మహబూబ్నగర్ జిల్లా ఉపాధ్యాయుల బదిలీలలో భాగంగా వేముల గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పదవి బాధ్యతలు నిర్వహించిన వసంత్ కుమార్ కు అంబేద్కర్ యువజన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శాలువాలు కప్పి సన్మానించినారు. మాజీ ఎంపిటిసి సభ్యులు రాస మల్ల చెన్నయ్య మరియు వెంకటయ్య నూతన విద్యా కమిటీ చైర్మన్ లక్కమల్ల కృష్ణయ్య లు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు చేసిన సేవలను గుర్తు చేసుకొని అందులో భాగంగా రామోజీ ఫౌండేషన్ వాళ్ళు స్కూల్ కి చేసిన అభివృద్ధి కార్యక్రమంలో వసంత్ కుమార్ ప్రధానోపాధ్యాయుడు కీలకపాత్ర ఉందని గుర్తు చేసుకుని సంతోషించినారు.

# ప్రతి నియోజకవర్గానికి 10కోట్లు కేటాయించడం హర్షనీయం

అక్షర విజేత, నిజామాబాద్ సిటి :



స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ (ఎస్.డి.ఎఫ్) క్రింద ప్రతి నియోజకవర్గానికి రూ.10 కోట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడము హర్షనీయమని, అందులో భాగంగా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి 10కోట్లు కేటాయించడంపట్ల నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశవేణు ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులతో నగరంలోని అన్ని ప్రాంతాలలో రోడ్లు బాగుచేయడము, కొత్తగా డ్రైనేజీలు, కల్వర్టులు నిర్మించడము కొరకు సుమారు 6.25 కోట్లు, అలాగే విద్యార్థులకోసం ప్రభుత్వ స్కూల్, కాలేజీలలో అదనపు తరగతులు, మరుగుదోడ్ల నిర్మాణాల కోసం సుమారు 1.30 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. అన్ని కలిపి సుమారు 7.55 కోట్ల రూపాయలు ఈ రోజున మంజూరు చేయడము జరిగిందని, మిగిలిన వాటిని నగరంలోని మంచి నీటి వ్యవస్థ కోసము కేటాయించడము జరిగుతుందని అన్నారు. కావున ఈ 10 కోట్ల రూపాయలను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కి, అలాగే దీని కోసం కృషిచేసిన జిల్లా ఇంఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారులు, నిజామాబాద్ నగర ఇంఛార్జ్ మహమ్మద్ అలీ షబ్బీర్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గాడ్ కు నిజామాబాద్ నగర ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకుల తరపున ధన్యవాదాలు తెలియజేసారు.

# గ్రామాలలో కనిపించని ప్రత్యేక అధికారులు

**పట్టించుకొని పంచాయతీ కార్యదర్శులు**

**పడకేసిన పారిశుద్ధం**

**రోగాల బారిన పడుతున్న ప్రజలు**



అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి
గ్రామాలల్లో సర్పంచుల పదవీకాలం ముగియడంతో అభివృద్ధి పనులను చూసేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించింది. ఏ గ్రామాలకు ఎవరు ప్రత్యేక అధికారులు నేటి వరకు చాలా గ్రామాల ప్రజలకు తెలియకపోవడం పేరుకే గ్రామాలకు ప్రత్యేక అధికారులు అన్నట్లుగా నెలలు గడుస్తున్న వారికి కేటాయించి గ్రామాలకు రాకపోవడంతో పాటు గ్రామపంచాయతీలకు నిధులు మంజూరు కాక పోవడంవల్ల గ్రామాలలో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. జీతాలు రెగ్యులర్ గా రాకపోవడంతో కార్మికులు సైతం పంచాయతీ కార్యదర్శుల మాటలు వినని పరిస్థితి మండలలో కొన్ని గ్రామాలలో నెలకొన్నది. దీనితో పల్లెల్లో పరుశుద్యం పడకేసింది. గత వారం రోజులుగా వర్షం కురుస్తుండటం వలన గ్రామలలో మురుగునీరు రోడ్లపై పారుతుందండటం వలన దుర్వసన వస్తున్నా శుభ్రం చేసే కార్మికులు సక్రమంగా పనిచేయక పోవడంతో పంచాయతీ కార్యదర్శులకు చెప్పిన పట్టించుకోక పోవడం వలన దుర్వాసన భరించవలసిన పరిస్థితి అన్నట్టు గ్రామాలలో ప్రజలు వాపోతున్నారు. గ్రామపంచాయతీల మంజూరైనా అరకొర నిధులతో చెత్త ట్రాక్టర్ కు డీజిల్, పారిశుధ్య కార్మికుల జీతలకు సరిపోవడం లేదని నెలలు గడుస్తున్న కనీసం కరెంట్ బల్బులు, నీటి బండగారం శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ వేసే పనులను సైతం లేయడం లేదు. అంతే కాకుండా గ్రామాలలో ఉన్నా మట్టి రోడ్డులలో ఏర్పడిన గుంతలు సైతం పూడ్చకపోవడంతో నీళ్లు నిలిచిపోయి దోమలకు నిలయంగా మారడంతో దోమలు కుట్టి ప్రజలు రోగాల భారిన పడిన పట్టించుకున్న నాథుడు లేదని ప్రజలు వాపోతున్నారు.ఇప్పటికైన ప్రత్యేక అధికారులు గ్రామాల వైపు దృష్టి మరల్చి పడకేసిన పారిశుధ్యంతో పాటు, రోడ్లకు ఉన్నా గుంతలు పూడ్చి వేయించి వాటర్ ట్యాంక్ ను శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించి ప్రజలు దోమలతో రోగాల బారిన పడకుండా నివారణ చర్యలు తీసుకునే విధంగా జిల్లా ఉన్నత అధికారులు చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఒక వ్యక్తిపై చేవెళ్ల ట్రాఫిక్ సిఐ సిబ్బంది వీరంగం ఆపై దాడి

అక్షర విజేత, చేవెళ్ల :



డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఓ యువకుడి పై చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేష్ మరియు సిబ్బంది దాడికి పాల్పడిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. వివరాల్లోకెళ్తే చేవెళ్ల నుండి ముడిమాలకు వెళ్తున్న టేకులపల్లి మహేష్ తన మిత్రులతో కలిసి వెళ్తున్న క్రమంలో చేవెళ్ల ప్రభుత్వ కళాశాల దగ్గర ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. కారు డ్రైవింగ్ చేస్తున్న టేకులపల్లి మహేష్ కు అధికంగా రీడింగ్ రావడంతో కారులో నుండి కిందికి దిగు అని పోలీసులు సూచించారు. కారు దిగిన మహేష్ పక్కకు వెళ్లి తోటి మిత్రులతో కలిసి ఎవరైనా రాజకీయ నాయకులకు లేదా తెలిసిన వారికి ఫోన్ చేసి మాట్లాడించే ప్రయత్నంలో ట్రాఫిక్ పోలీసులకు ఆగ్రహం తెప్పించింది. దీన్నే అలుసుగా తీసుకున్న ట్రాఫిక్ సిఐ వెంకటేశం కానిస్టేబుల్ జందార్ శీను హెూంగార్డు కేశవులు వాళ్లు నిలుచున్న దగ్గరికి వెళ్లి రీడింగ్ వచ్చిన మహేష్ ను కాలర్ పట్టుకుని లాగుకుంటూ బూతులు తిట్టుకుంటూ కాళ్లతో తన్నడం చేతితో కొట్టడం జరిగిందని వాపోయారు. వారి మిత్రులు వీడియోలు తీస్తుంటే కానిస్టేబుల్ హెూంగార్డు మొబైల్ ఫోన్లను లాక్కోవడం జరిగిందని వారు వాపోయారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే వారిని పోలీస్ స్టేషన్ కు తరలించి వారిపై కేసు నమోదు చేయాల్సి ఉండగా వారిని బూతులు తిడుతూ కాలితో తన్నడం కాలర్ పట్టుకుని లాకెళ్లడం వంటి చర్యలు సరైనవి కావని పలువురు మండిపడుతున్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఇదేనా అని చేవెళ్ల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చేవెళ్ల ట్రాఫిక్ పోలీసులపై ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.




# బడ్జెట్ తెలంగాణ దశాదిశాను మారుస్తుంది



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో అన్ని రంగాలను సమన్వయ పరుస్తూ రంగాలకు నిధులు కేటాయిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కేటాయింపులు జరిగాయని డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ రంగం, దాని అనుబంధ రంగాలను ప్రాధాన్యం చేస్తూ సుమారు 72 వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రంగాలకు గతం కంటే ఎక్కువ నిధులు కేటాయించడం ద్వారా ప్రభుత్వం సమ సమాజ స్థాపనకు కృషి చేస్తుందని అన్నారు. ఈ బడ్జెట్ తెలంగాణ దశాదిశాను మారుస్తుందని, పేద వర్గాలను, రైతులను, కార్మికులను దృష్టిలో ఉంచుకొని కేటాయింపులు జరిపినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి, మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు

అక్షరవిజేత,శ్రీశైలం



లోక కళ్యాణం కోసం గురువారం ఉదయం ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం విశేషపూజలు నిర్వహించబడ్డాయి.

# బ్యాంకును సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్



అక్షర విజేత, కొమురవెల్లి: కొమురవెల్లి మండల కేంద్రంలో ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ను జిల్లా వ్యవసాయ అధికారి పి మహేష్ జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ సందర్శించడం జరిగింది. ఈ సందర్శనలో అమలవుతున్నటువంటి రైతు రుణమాఫీ పథకం గురించి రైతులతో మాట్లాడి చర్చించడం జరిగింది. రైతులు రుణమాఫీ పథకంలో ఎదుర్కొంటున్నటువంటి ఇబ్బందులను తెలుసుకుని వాటిని పరిష్కరించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని బ్యాంకు అధికారులను ఆదేశించడం జరిగింది. మొదటి విడతలో భాగంగా కొమురవెల్లి మండలంలో 1048 మంది రైతులకు రుణమాఫీ పథకంలో అర్హులుగా గుర్తించడం జరిగింది. ఇంకా రైతు లక్ష రూపాయల లోపు రుణము కలిగి ఉండి రుణమాఫీ జరగకపోతే సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని వారు సూచించారు. కొమురవెల్లి మండల వ్యవసాయ అధికారి మరియు బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ వివిధ గ్రామాల రైతులు ఉన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

**ఎన్ ఎస్ యు ఐ అమ్రాబాద్ మండల అధ్యక్షులు దాసరి బాలనారి**

అక్షర విజేత:అచ్చంపేట



నాగర్ కర్నూల్ జిల్లా ఎన్ ఎస్ యూ ఐ అమ్రాబాద్ మండల అధ్యక్షులు దాసరి బాలనారి ఆధ్వర్యంలో మన్ననూర్ గురుకుల పాఠశాలలో తనిఖీ చేశారు అలాగే విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్బంగా బాలనారి మాట్లాడుతూ. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని అదేవిధంగా వర్షాకాలం కాబట్టి పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ ఏం ఇబ్బంది వచ్చినా ముందుండి పోరాడుతామని ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యూ ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్,మరియు హరిచంద్ర, పాల్గొనడం జరిగింది.

12

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE ENABLE NOTIFICATION

విజేత
శుక్రవారం 26 జూలై 2024
హైదరాబాద్

# అందరికీ ఆమోద యోగ్యమైన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్

## -తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : తాను ప్రభుత్వ సలహాదారుగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వెల్ఫేర్ శాఖలకు తగిన ప్రాధాన్యం లభించేలా ప్రయత్నం చేశానని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తెలిపారు. గురువారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క 2024-25 సంవత్సరానికి గాను బడ్జెట్ ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీ శాఖకు 3003 కోట్లు, ఎస్సీ సంక్షేమానికి 33124 కోట్లు, ఎస్టీ సంక్షేమానికి 17056 కోట్లు, బీసీ సంక్షేమానికి 9200 కోట్లు, రెండు లక్షల 91,వేల 159 కోట్లతో అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేసే విధంగా తెలంగాణ బడ్జెట్, వ్యవసాయ అనుబంధ రంగానికి పెద్ద పీట వేస్తూ 72,659 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. స్త్రీ శిశు సంక్షేమానికి 2736 కోట్లు, వైద్య ఆరోగ్య శాఖకు 11,468 కోట్లు, విద్య రంగానికి 21292 కోట్లు, నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ఉద్దేశంతో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. వ్యవసాయ రంగానికి నీటిని అందించడానికి నీటిపారుదల శాఖకి 22301 కోట్లు కేటాయించి రైతు పక్షపాతి ప్రభుత్వంగా ముద్ర వేసుకున్నమన్నారు. పట్టణాభివృద్ధితో పాటు పల్లెల అభివృద్ధికి బడ్జెట్లో పెద్దపీట వేశామని, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్‌లో మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో పలు పథకాలను ప్రాతిపాదించిన రేవంత్ సర్కారు, గ్రామీణ మహిళాభివృద్ధికి, ఇందిరా మహిళా శక్తి పథకం తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా 63 లక్షల మంది మహిళలకు లబ్ధిచేకూరాలనేది ప్రభుత్వం లక్ష్యమని స్త్రీ నిధి ఏర్పాటు, బ్యాంకులతో అనుసంధానం సహా వివిధ మార్గాల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేయనున్నామన్నారు. ఈ పథకం ద్వారా మహిళలకు ఆసక్తి ఉన్న రంగాల్లో వృత్తి, నైపుణ్య శిక్షణ ఇప్పించడంతో పాటు బ్రాండింగ్, మార్కెటింగ్‌లలో మెలకువలు నేర్పించేందుకు సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. డ్వాక్రా మహిళ సంఘాలకు బీమా సౌకర్యం కల్పిస్తున్నామని హైదరాబాద్ మెట్రో కు భారీగా నిధులు కేటాయించామని, పాతబస్తీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించామన్నారు. భూమిలేని నిరుపేద రైతు కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయలు అందించే బృహత్తర కార్యక్రమాన్ని ఈ సంవత్సరంలోనే ప్రారంభించ బోతున్నమన్నారు. ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రంగాలకే బడ్జెట్‌లో అధికంగా నిధులు కేటాయించామన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీ హామీల అమలుకు దాదాపుగా రూ.50 వేల కోట్లకు పైగా నిధులు, ముఖ్యంగా రుణమాఫీకి రూ.30 వేల కోట్లు, రైతు భరోసా పథకానికి రూ.15 వేల కోట్లతో కలిపి ఒక్క వ్యవసాయ శాఖకే అత్యధికంగా రూ.50 వేల కోట్లకు పైగా నిధులు సంక్షేమ శాఖలన్నింటికీ కలిపి రూ.40 వేల కోట్లు, సాగు నీటి రంగానికి రూ.29 వేల కోట్లు, విద్యుత్ శాఖకు రూ.15 వేల కోట్లు, వైద్యశాఖకు రూ.15 వేల కోట్లు, ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం గృహనిర్మాణశాఖకు రూ.8 వేల కోట్ల నిధులు కేటాయించాడం జరిగిందన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారాన్ని పిఆర్టీయూ ధ్యేయం

## కీసర రమేష్ రెడ్డి పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్షులు



అక్షర విజేత మరిపెడ:- ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పిఆర్టీయూ ధ్యేయమని పిఆర్టీయూ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి అన్నారు. 2024 సంవత్సర పిఆర్టీయూ సభ్యత్వ వారోత్సవాలను పురస్కరించుకొని సభ్యత్వ నమోదును మరిపెడ మండలంలోని మరిపెడ,గుండెపుడి,తానంచర్ల ఉన్నత పాఠశాలలో ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పదోన్నతుల కోసం,భాషా పండితులు,వ్యాయామ ఉపాధ్యాయుల పదోన్నతుల కోసం,బదిలీలు నిర్వహణ సానుకూలంగా జరగడానికి పిఆర్టీయూ సంఘం అవిశ్రాంతంగా కృషి చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్, సంఘ బాధ్యులు దోమల లింగయ్య,ఆర్.యాకయ్య,గుగులోత్.వెంకన్న,గుర్రం.వెంకన్న,ఆర్.బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# నవాబ్ పెట్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి




అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి,సీఐ ఆంజనేయులుతో కలిసి గురువారం జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ పరిసరాలు, క్వార్టర్స్ భవనం, రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడి సమస్యలు, కేసులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ విధి నిర్వాహణలో ఉన్న ప్రతీ పోలీసు అధికారి పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. వారి నుంచి వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లో నమోదు చేసి ఫాలోఅప్ చేయాలని ఆయన సూచించారు. ప్రతీ ఫిర్యాదుదారుడికి సత్వర న్యాయం జరిగేలా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు.డయల్ 100కు కాల్ చేసిన వెంటనే స్పందించి ఘటన స్థలానికి చేరుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో నిఘా పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఇసుక, గంజాయి, డ్రగ్స్, గుట్కా వంటి మత్తుపదార్థాల విక్రయాలపై ప్రత్యేక నిఘాతో కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.అంతకుముందు ఎస్పీకి ఎస్సై భరత్ భూషణ్, సిబ్బంది గౌరవవందనం చేసి పువ్వుల బొకే ఇచ్చి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై భరత్ భూషణ్ , ఏఎస్సై మురళీధర్,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ పిల్లలను పనిలో పెట్టుకుంటే యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

## జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు



అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి

14 సంవత్సరాలలోపు మైనర్ పిల్లలను పనిలో పెట్టుకుంటే ఆయా యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు హెచ్చరించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని తన ఛాంబర్ లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్ జులై 1 నుండి 31 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తప్పిపోయిన పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుందని అన్నారు. బాల్యాన్ని, బాలల హక్కులను హరించడం నేరమని,14 ఏళ్ల లోపు చిన్నారులు చదువుకునేందుకు బడుల్లో ఉండాలే తప్ప పనిలో ఉండకూడదని అన్నారు. పనిలో పెట్టుకునే యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ లో పట్టుబడిన బాల కార్మికులను వారు తిరిగి చదువుకునేందుకు వసతి గృహాల్లో చేర్పించడం జరుగుతుందన్నారు. బాల కార్మికులతో పాటు బిక్షాటన, చెత్త సేకరించుకునే బాలలు, వీధి బాలలు కూడా ఆపరేషన్ ముస్కాన్ లో గుర్తించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ టీములు చురుకుగా పని చేస్తున్నాయని ఇప్పటి వరకు 14 మంది బాల కార్మికులను రక్షించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. తప్పిపోయిన పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుందని అన్నారు. బాల్యాన్ని, బాలల హక్కులను హరించడం నేరమని,14 ఏళ్ల లోపు చిన్నారులు చదువుకునేందుకు బడుల్లో ఉండాలే తప్ప పనిలో ఉండకూడదని అన్నారు. పనిలో పెట్టుకునే యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ లో పట్టుబడిన బాల కార్మికులను వారు తిరిగి చదువుకునేందుకు వసతి గృహాల్లో చేర్పించడం జరుగుతుందన్నారు. బాల కార్మికులతో పాటు బిక్షాటన, చెత్త సేకరించుకునే బాలలు, వీధి బాలలు కూడా ఆపరేషన్ ముస్కాన్ లో గుర్తించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ టీములు చురుకుగా పని చేస్తున్నాయని ఇప్పటి వరకు 14 మంది బాల కార్మికులను రక్షించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఇటుక బట్టీల్లో, భవన నిర్మాణాల్లో పని చేసే పిల్లలను గుర్తించి వారిని కాపాడాలని డీసీపీఓలను ఆదేశించారు. ప్రజల్లో అవగాహన కల్పించి బాల కార్మిక వ్యవస్థను నిర్ములించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమమును సమిష్టిగా పని చేసి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా శిశు సంక్షేమ అధికారిని సుధారాణి, జిల్లా విద్యా శాఖ అధికారిని ఇందిర, చైల్డ్ వెల్ఫేర్ చైర్మెన్ సహదేవుడు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వేణుగోపాల్, సిడిపిఓలు, ఎన్ జీ ఓలు, చైల్డ్ లైన్ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరాశపర్చిన రాష్ట్ర బడ్జెట్.

## రైతు భరోసా కు సృష్టత లేని బడ్జెట్.

## నందిమల్ల అశోక్.జిల్లా మీడియా కన్వీనర్



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

వనపర్తి జిల్లా కేంద్రంలో టిఆర్ఎస్ వనపర్తి జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ సృష్టిత బడ్జెట్ అని సంక్షేమ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ నిరాశపరిచిందని ఆవేదన వ్యక్తపరిచారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరాష్ట్రాన్ని తిరోగమన దిశలో నడిపే బడ్జెట్ ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం.ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగం ఆత్మస్తుతి పరనిందగా కొనసాగింది.ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలను నిరాశపరిచింది.
రైతు భరోసాపై స్పష్టత లేక రైతులను వచించింది.
నిరుద్యోగ భృతి ఊసే లేదు, విద్యా భరోసా ఉసే లేదు,ఉద్యోగ నియామకాల ఊసే ఎత్తకుండా విద్యార్థులను వచించిది.
మహిళలకు మహాలక్ష్మి కింద 2500పథకాన్ని విస్మరించి మహిళలను వచించింది వృద్దులకు ఆసరా పింఛన్లు 2వేలు ఇస్తాము అన్నా హామ నిలబెట్టుకోలేదు. కె.సి.ఆర్ హయాములో చేపట్టిన అన్ని సంక్షేమ పథకాలకు తిలోదకాలు ఇచ్చి నమ్మిన ప్రజలను నట్టేట ముంచారు.2లక్షల 91వేల 159 లక్షల బడ్జెట్ ప్రవేశపెట్టి ఎన్నికలో హామీల గారడి,బడ్జెట్లో అంకెల గారడీకి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

# బట్టి మాటలన్నీ ఉత్త మాటలే - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క మాటలన్నీ ఉత్త మాటలేనని, తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ అనంతరం గురువారం అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రాన్ని బద్నామ్ చేస్తూ బుధవారం అసెంబ్లీలో పెట్టిన తీర్మానం వెనుక ఉన్న మతాలబ్ ఏంటో తెలంగాణ ప్రజలకు ఈ రోజు తేటతెల్లం అయ్యిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఇచ్చిన ఆరు గ్యారంటీలు, ఐదు డిక్లరేషన్లు, 420 హామీలనుండి తప్పించుకునేందుకు రేవంత్ సర్కార్ చేసిన కుట్రలో భాగమే గురువారం ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ నిదర్శనమని ఆయన దుయ్యాబట్టారు. కేంద్ర ప్రభుత్వం తెలంగానికి ఏమి ఇచ్చింది అని బుధవారం అసెంబ్లీ చర్చ పెట్టిన కాంగ్రెస్ సర్కార్, చిన్న ఉదాహరణగా ఎఫ్.సి.ఐ కింద కేవలం మూడు నెలలకు 3,561 కోట్ల నిధులు ఇస్తే, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి కేవలం 3,836 కోట్లు మాత్రమే ప్రవేశ పెట్టిందని అన్నారు. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మర్చిందంటు మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అప్పులపైనే ఆధారపడాల్సి వస్తుందని కేవలం ఒక సంవత్సరానీకే దాదాపు 70 వేల కోట్ల అప్పుకు ప్రతిపదించడం జరిగిందని అన్నారు.
తెలంగాణలో ఇండ్లు లేని నిరు పేద, మధ్యతరగతి కుటుంబాలు వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్న వారికీ కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళల్లో కారం కొట్టిందని, గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో 10 ఏళ్ళు మోసం చేస్తే, ఇప్పుడు కాంగ్రెస్ ఇందిరమ్మా ఇండ్ల పేరుతో మల్లి మోసం చేస్తుందని, స్థలం ఉన్నవారికి 5లక్షలు ఎస్సీ, ఎస్టీ లకు 6 లక్షలు, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తామని, దానికి ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఎటువంటి స్పష్టత ఇవ్వలేదని, దీనిపై ప్రభుత్వం పునరాలోచ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ నిరుద్యోగ యువతను నట్టేట ముంచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం భాగ్యలక్ష్మి అమ్మవారి సాక్షిగా ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని, తెలంగాణ కోసం అసువులు బాసిన అమరుల కుటుంబాలకు అన్యాయం చేసిందని, వారి కుటుంబంలో ఇంటికో ఉద్యోగం అన్నారు. గౌరవ వేతనం 25000 వేలు ఇస్తామని చెప్పి అన్ని ఉత్త మాటలు మాట్లాడారని అన్నారు.
నిరుగ్యోగులకు 4000 భృతి ఊసే లేదని,మహిళలకు ఇస్తానన్న 2500 పై ఎటువంటి స్పష్టత లేదని, చేయూత కింద మా ప్రభుత్వం వచ్చాక పెన్షన్ 4000 పెంచుతామన్నా రేవంత్ సర్కార్ గప్పాలు కొట్టి, ఇప్పుడు దానికి నిధులు కేటాయించకపోవడంపై మండిపడ్డారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామన్నారు, కానీ దానికి ఎటువంటి నిధులు కేటాయించలేదని, యాభై రెండు శాతం ఉన్న బిసిలకు 9 వేల కోట్లు ప్రకటించి అన్యాయం చేశారని అన్నారు.




## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

### ఎన్ ఎస్ యు ఐ అమ్రాబాద్ మండల అధ్యక్షులు దాసరి బాలనారి



అక్షర విజేత:అచ్చంపేట
నాగర్ కర్నూల్ జిల్లా ఎన్ ఎస్ యూ ఐ అమ్రాబాద్ మండల అధ్యక్షులు దాసరి బాలనారి ఆధ్వర్యంలో మన్ననూర్ గురుకుల పాఠశాలలో తనిఖీ చేశారు అలాగే విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా బాలనారి మాట్లాడుతూ. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని అదేవిధంగా వర్షాకాలం కాబట్టి పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ ఏం ఇబ్బంది వచ్చినా ముందుండి పోరాడుతామని ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యూ ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్,మరియు హరిచంద్ర, పాల్గొనడం జరిగింది.

## విద్య హెర్బ్స్ సహాకారంతో విద్యాలయానికి వేదిక ఏర్పాటు



అక్షర విజేత మరిపెడ:–
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడ లో సభాకార్యక్రమాలు నిర్వహించుటకు గాను సభావేదిక ను 'విద్య హెర్బ్స్ ఆర్లగడ్డ తండా ,మరిపెడ వారి సహాకారం తో భూమిపూజ నిర్వహించి నిర్మాణ కార్యక్రమాలను ప్రారంభించటం జరిగింది.
ఈ సంధర్బంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు మాట్లాడుతు విద్యాలయాల అభివృద్ధికి గాను విద్య హెర్బ్స్ వారు చేస్తున్న సహాకారం మరువలేనిదని, పాఠశాలకు సభావేదిక నిర్మాణం తో పాటు, సౌండ్ సిస్టమ్ , విద్యార్థులకు టై, బెల్టులు పంపిణి చేయుటకు గాను వారు ముందుకు రావటం హర్షణీయమని, విద్య హెర్బ్స్ వారి స్ఫూర్తి తో దాతలు విద్యాలయాల అభివృద్ధికి ముందుకు రావాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో విద్య హెర్బ్స్ ఫౌండర్ ప్రెసిడెంట్ కె.శ్యామ్ ప్రసాద్, జనరల్ మేనేజర్ ఎస్.రాజేష్ , డిప్యూ. మేనేజర్ అడ్మిన్ శివ నాగ మల్లేశ్వర ఉపాధ్యాయులు జనార్దనా చారి, దేవులా, నెహ్రూ, స్వప్న, ప్రకాష్ ,శౌరీ, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, జహెదా బేగం, సురేష్, బాబురావు, అనిత, రాజకుమారి, సుధ,మంజుశ్రీ లు పాల్గొన్నారు .

## వికారాబాద్ లో కరెంట్ ఎప్పుడు వస్తదో ఎప్పుడు పోతదో తెలియని పరిస్థితి నాణ్యమైన కరెంటును ఇవ్వాలంటున్న ప్రజలు



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
వికారాబాద్ జిల్లా కేంద్రంలో కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతదో తెలియని పరిస్థితి ఏర్పడిందని ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం కరెంట్ కంటి రెప్పపాటు కూడా పోయే పరిస్థితి ఉండేది కాదని, నాణ్యమైన కరెంట్ ఇచ్చేవారని, ప్రస్తుతం కరెంట్ వచ్చి పోవడం వలన టీవీలు, బల్బులు, కంప్యూటర్స్ , వ్యవసాయదారుల బోరుబావి మోటార్స్ కాలిపోయే ప్రమాదం ఉందని వికారాబాద్ జిల్లా ప్రజలు అంటున్నారు. చిన్నపాటి వర్షానికే కరెంటు పోవడం ఏంటని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వికారాబాద్ ఎమ్మెల్యే అసెంబ్లీ స్పీకర్ చొరవ తీసుకొని విద్యుత్ అధికారులతో మాట్లాడి నాణ్యమైన విద్యుత్తును అందించాలని ప్రజలు కోరుచున్నారు. విద్యుత్ అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి నాణ్యమైన కరెంటును ఇచ్చే విధంగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు విజయం సాధించేలా కార్యకర్తలు కృషి చేయాలి



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాల్లోని ఆర్.ఎన్.బి.ఫంక్షన్ హాలులో మోర్తాడ్ మండల బిజెపి అధ్యక్షులు ఉప్పల నరేష్ అధ్యక్షతన బిజెపి మండల నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల విజయానికి కృషిచేసిన పార్టీ కార్యకర్తకు మండల బిజెపి అధ్యక్షులు పుప్పల నరేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అప్పుడు దేశం కోసం తమ పనులను సైతం వదులుకొని పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్లమెంట్ అభ్యర్థుల విజయానికి కృషి చేసిన మాదిరిగానే ఈ స్థానిక సంస్థ ఎన్నికల్లో తమ బిజెపి అభ్యర్థులు అధిక సంఖ్యలో గెలిచేలా పాటుపడాలని ఆయన కోరారు. లేనిపోని సాధ్యం కానీ హామీలను రైతులకు, మహిళలకు, ఉద్యోగులకు, నిరుద్యోగులకు, యువతకు ఉచిత హామీలు గుప్పించి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. గత బి.ఆర్.ఎస్ .పార్టీ సైతం అవినీతి అక్రమాలపై, బిజెపి నాయకులు, కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి అప్పటి ప్రభుత్వ పాలనపై వ్యతిరేక ఉద్యమాలను కొనసాగించడమే కాకుండా, పోలీస్ స్టేషన్లో సైతం కేసులు నమోదు కావడం, జైలులకు సైతం భయపడకుండా పోరాటాలు చేసిన ఘనత బిజెపి కార్యకర్తలదే నని కొనియాడారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం టిఆర్ఎస్ పార్టీ మాదిరిగానే ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని, రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేకంగా పోరాటాలు చేసి బిజెపి అభ్యర్థులు స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలిచేలా ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏపీ నాయకులు జె.డి. గంగారెడ్డి, భోగ దేవేందర్, పాలెం కుంట శ్రీనివాస్, పాలెం ఖయ్యూం, మాజీ ఎంపీటీసీ వడ్డం ప్రశాంత్, కోరం ప్రకాష్, కస్పాలక్ష్మీనరసయ్య, గోపిడి గంగారెడ్డి, రాము గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, వి. గంగారెడ్డి, వినాయక్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్, రాదే మోహన్, సవీన్, నవీన్, మోహన్, పలువురు బిజెపి కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా తెలంగాణ బడ్జెట్

### -కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గాజుల మల్లయ్య గౌడ్



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి.
బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు ప్రజల నుండి సంపూర్ణ మద్దతు లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గాజుల మల్లయ్య గౌడ్ అన్నారు. గురువారం నాడు ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎప్పుడూ లేని విధంగా వెనకబడిన తరగతుల సంక్షేమానికి 9, 200 కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల పట్ల సంపూర్ణ విశ్వాసంతో పని చేస్తుందని, రానున్న రోజులలో బడుగు, బలహీన వర్గాలకు మరిన్ని పథకాలను తీసుకువస్తుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖకు అత్యధిక నిధులు ఇవ్వడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. వెనుకబడిన తరగతుల అభ్యున్నతి కొరకు ప్రభుత్వం భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టి..ముఖ్యంగా స్కిల్ డెవలప్మెంట్ పై దృష్టి పెట్టి యువకులకు మంచి ఉపాధి అవకాశాలను వెతికి..బీసీలను ప్రగతి పథంలో ముందుకు తీసుకుపోయేందుకు ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ యువతపై బడుగు, బలహీన వర్గాలకు ఎక్కడ ఎలాంటి అవకాశాలు ఉన్న అక్కడి అవకాశాలను కల్పించేందుకు ముఖ్యమంత్రి శ్రద్ధ కనబరుస్తున్నారన్నారు. అలాగే రానున్న రోజులలో బీసీ కులాల గణనపై ప్రత్యేక దృష్టి సారించి బీసీ కులగణనను తెలంగాణ వ్యాప్తంగా చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, అదే విధంగా బీసీలకు బడ్జెట్ ఎక్కువగా కేటాయించేందుకు సహకరించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావులకు ఈ సందర్భంగా గాజుల మల్లయ్య గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

అక్షర విజేత: జడ్చర్ల :
మిడ్జిల్ మండలం వేముల గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో మహబూబ్నగర్ జిల్లా ఉపాధ్యాయుల బదిలీలలో భాగంగా వేముల గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పదవి బాధ్యతలు నిర్వహించిన వసంత్ కుమార్ కు అంబేద్కర్ యువజన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శాలువాలు కప్పి సన్మానించినారు. మాజీ ఎంపిటిసి సభ్యులు రాస మల్ల చెన్నయ్య మరియు వెంకటయ్య నూతన విద్యా కమిటీ చైర్మన్ లక్కమల్ల కృష్ణయ్య లు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు చేసిన సేవలను గుర్తు చేసుకొని అందులో భాగంగా రామోజీ ఫౌండేషన్ వాళ్ళు స్కూల్ కి చేసిన అభివృద్ధి కార్యక్రమంలో వసంత్ కుమార్ ప్రధానోపాధ్యాయుడు కీలకపాత్ర ఉందని గుర్తు చేసుకుని సంతోషించినారు. ఉపాధ్యాయులు చేసిన సేవలను గుర్తు చేసుకొని అందులో భాగంగా రామోజీ ఫౌండేషన్ వాళ్ళు స్కూల్ కి చేసిన అభివృద్ధి కార్యక్రమంలో వసంత్ కుమార్ ప్రధానోపాధ్యాయుడు కీలకపాత్ర ఉందని గుర్తు చేసుకుని సంతోషించినారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో కాలుతో తన్ని చేతితో కొట్టిన సీఐ...

**- తోటి మిత్రులు వీడియోలు తీస్తుంటే మొబైల్స్ లాగేసుకున్న కానిస్టేబుల్, హెూంగార్డ్.**

**- ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్న ఇలాంటి వారిని వెంటనే సస్పెండ్ చేయాలి.**



అక్షర విజేత, శంకర్ పల్లి
చేవెళ్ల మండల కేంద్రంలోని ట్రాఫిక్ సీఐ వెంకటేశం డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒక వ్యక్తిపై వీరంగం చేస్తున్న సమయంలో కెమెరా తో ఆ వీడియోను తీశారు. సోమవారం రోజున చేవెళ్ల నుండి వారి గ్రామమైన ముడిమ్యాల కు వెళ్తున్న టేకులపల్లి మహేష్ తన మిత్రులతో కలిసి వెళ్తున్న క్రమంలో ప్రభుత్వ కళాశాలకు దగ్గరలో చేవెళ్ల ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. కారు డ్రైవింగ్ చేస్తున్న టేకులపల్లి మహేష్ కు అధికంగా రీడింగ్ రావడం జరిగింది. కారులో నుండి కిందికి దిగు అని పోలీసులు ఇబ్బంది పెట్టగా క్రిందికి దిగి తోటి మిత్రులతో కలిసి ఎవరైనా రాజకీయ నాయకులకు లేదా తెలిసిన వారికి ఫోన్ చేసి మాట్లాడించే ప్రయత్నంలో రోడ్డు పక్కకు వెళ్లారు. దీనినే అలుసుగా తీసుకున్న ట్రాఫిక్ సిఐ వెంకటేశం, కానిస్టేబుల్ జందార్ శీను, హెూంగార్డు కేశవ్ లు వాళ్లు నిలుచున్న దగ్గరికి వెళ్లి రీడింగ్ వచ్చిన మహేష్ ను కాలర్ పట్టుకుని లాగుకుంటూ బూతులు తిట్టుకుంటూ కాళ్లతో తన్నడం చేతితో కొట్టడం జరిగింది. కానిస్టేబుల్, హెూంగార్డు తోటి మిత్రులు వీడియోలు తీస్తుంటే తిట్టుకుంటూ వాళ్ళ మొబైల్ ఫోన్లను లాక్కోవడం జరిగింది. పోలీస్ వాహనంలో ఇద్దరిని స్టేషన్ కు తరలించారు. ఈ సీఐ తీరే వేరు ఇతను చేవెళ్ల ప్రాంతంలో ట్రాఫిక్ పైన దృష్టి పెట్టడు కానీ ఫైన్ లు డ్రంక్ అండ్ డ్రైవ్ లపై ఎక్కువ దృష్టి పెట్టడం ఇతని నైజం ఇలాంటి డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఎవరైనా బలసిన వ్యక్తులు దొరికితే పట్టి పిండడమే ఇతనికి అలవాటు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిపై కేసులు పెట్టాలి వాహనాలు సీజ్ చేయాలి కానీ ఈ కొట్టడం సరైనది కాదని చేవెళ్ల నియోజకవర్గ ప్రజలు మండిపడుతున్నారు.

## కేంద్ర బడ్జెట్ లో బీసీలకు అన్యాయం

### -బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి.
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశంలోని యావత్ బీసీలకు మరోసారి అన్యాయం జరిగిందని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ ఆరోపించారు. గురువారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. రూ. 48 లక్షల కోట్ల బడ్జెట్ లో 85 కోట్ల జనాభా కలిగిన బీసీలకు కేవలం రూ. 3,300 కోట్లు కేటాయించడం దుర్మార్గమన్నారు. బీసీలు ధర్మాన్ని, మతాన్ని మోయడానికే పనికి వస్తారా? అని ఆయన ప్రశ్నించారు...బీసీలను అభివృద్ధి చేయకూడదనే ఉద్దేశంతోనే కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం బీసీలకు బడ్జెట్ కేటాయించలేదని తీవ్రంగా విమర్శించారు. నైతిక బాధ్యత వహిస్తూ..కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తక్షణమే మంత్రి పదవికి, పార్లమెంట్ సభ్యత్వానికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు -నిండిన కుంటలు, చెరువులు








అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ వల్ల గత నాలుగు రోజుల నుంచి జిల్లాలో భారీ వర్షం కురుస్తోంది. దీంతో ఆయామండలాల్లోని చెరువులు, కుంటలు పొంగిపొందుతున్నాయి. అలుగులు తెగిపోతున్నాయి. బుధవారం రోజున జిల్లాలోని బోధన్, కోటగిరి, సాలూర, పోతంగళ్, నవీపేట్ తదితర మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదయింది. మిగతా మండలాల్లో ఒక మోస్తరు వర్షం కురిసింది. కోటగిరి లో 34.5, బోధనలో 34.1, పోతంగల్ లో 32.3, సాలు రా లో 32.8, నవపేట్ లో 29.6 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. మొత్తంగా జిల్లాలో 811.9 నమోదయింది. గురువారం సైతం వర్షం కురుస్తూనే ఉంది. వర్షాకాలం ప్రారంభమైన నెలన్నర రోజులకు వర్షాలు కురియడంతో ఎంతో రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. నెల రోజులుగా అడపా దడప వర్షాలు కురిసిన రైతులు వారి నాట్లు వేయలేకపోయారు. వర్షాలు కురుస్తున్నలంతో వరి నాట్లు వేయడం ఊపందుకున్నాయి. ఒక వైపు భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో కేవలం వర్షాలపైనే ఆధారపడ్డ రైతాంగం అయోమయానికి గురయ్యారు. గత రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో జిల్లాలో ఎక్కడ చూసినా వర్షపు నీరు కనిపిస్తోంది. జిల్లాలో వర్షాలు కురుస్తుండడంతో చెట్లు విరిగి పడడం గాని, విద్యుత్ తీగలు తెగిపోయి విద్యుత్ కు ఎలాంటి అంతరాయం కలగలేదని చెప్పాలి. వర్షాలు కురుస్తుండడంతో అధికారులు ప్రత్యేక దృష్టిని సారించారు. ప్రజలను అప్రమత్తం చేశారు. మొన్నటి వరకు నీరు లేక వేలవేల బోయిన చెరువులు, కుంటలు వాగులు జలకలను సంచరించుకున్నాయి. మూడు రోజులుగా వర్షాలు ఎడతెరపి లేకుండా కురుస్తుండడంతో సాగునీటికి ఇబ్బంది లేకుండా పోయింది. మరో రెండు మూడు రోజుల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలపడంతో ఈసారి ఖరీఫ్ గట్టెక్కినట్లే నాని అధికారులు పేర్కొంటున్నారు. వర్షాలు కురుస్తుండడంతో రైతులు వ్యవసాయ పనుల్లో బిజీగా మారిపోయారు. ఈసారి కూడా అత్యధికంగా వరి సాగు చేయడానికి రైతులు ఆసక్తి చూపిస్తున్నారు. అందుకు అనుగుణంగా రైతులు సేద్యం చేస్తున్నారు. ప్రభుత్వం, అందుకు అనుగుణంగా విత్తనాలను ఎరవులను సరఫరా చేస్తోంది. జిల్లాలోని బోధన్, ఆర్మూర్ ప్రాంతాలలో బోరు బావుల కింద వరి సాగు బాగానే జరిగిందని చెప్పొచ్చు. ఇక వర్షాలపై ఆధారపడ్డ రైతాంగం వరి నాట్లు వేయడంలో బిజీగా ఉంది. శ్రీరామ్ సాగర్, నిజాంసాగర్ ప్రాజెక్టు లలో ఇప్పుడిప్పుడే వర్షపు నీరు వచ్చి చేరుతుంది. నిజాంసాగర్ ప్రాజెక్టు కింద సుమారు రెండున్నర లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పై ఆధారపడి 30 ఎత్తిపోతల పథకాలు ఉన్నాయి. వీటితోపాటు జిల్లాలో సరస్వతి కాలువ ద్వారా సాగునీటిని అందిస్తున్నారు. దాదాపు 5 లక్షల పై ఎకరాలకు సాగునీరు అందుతుంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారానే కామారెడ్డి నిజామాబాద్ నిర్మల్ ఆదిలాబాద్ జగిత్యాల్ జిల్లాలకు మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందిస్తున్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు లోకి ప్రస్తుతం 19 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. ప్రాజెక్టు సామర్థ్యం 1091 కాగా 1071 టీఎంసీ లా నీరు వచ్చి చేరుతుంది. ఇక నగరంలో మోస్తరు వర్షాలు కురుస్తుండడంతో లోతట్టు ప్రాంతాలు జలమలమయ్యాయి. బుధవారం కురిసిన వర్షంతో నగరంలోని రైల్వే స్టేషన్ నుంచి బస్టాండ్ వరకు రోడంత జలమలమయ్యింది. నగరంలోని చంద్రశేఖర్ కాలనీ,గౌతమ్ నగర్, వినాయక నగర్, మహాలక్ష్మి నగర్, ధర్మపురి హిల్స్, వెంగళరావు కాలనీ తదితర ప్రాంతాలు జలమలమయ్యాయి.

## నూతనంగా వచ్చిన రాజగోపాల్ పేట ఎస్సైనిమర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రస్ నాయకులు



అక్షర విజేత నంగునూరు:– నంగునూర్ మండలం పరిధిలోని రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ల లో ఎస్సైగా పనిచేసిన భాస్కర్ రెడ్డి ఇటీవలే బదిలీపై వెళ్లిపోవడంతో రాజగోపాల్పేట పోలీస్ స్టేషన్ కు కొత్తగా వచ్చిన ఎస్ఐ ఆసిఫ్ ను కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు రంగు అశోక్ గౌడ్ నాయకులు తిప్పని రాజేష్ సందే బోయిన తిరుపతి కృష్ణాలు ఎస్సై ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అలాగే ఎస్ఐ గారితో డ్రగ్స్ గంజాయి మహామారి నుండి నంగునూరు యువతను కాపాడే విధంగా చూడాలని కోరడం జరిగింది

## ఆరు గ్యారెంటీలను పూర్తి స్థాయిలో అమలుపరిచే విధంగా తెలంగాణ బడ్జెట్!

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే, సుదర్శన్ గౌడ్!!

అక్షర విజేత ,శివంపేట.



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రిమల్లు భట్టీ విక్రమార్కఅసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేల ఆరు గ్యారంటీ లను పూర్తి స్థాయిలో అమలుపరిచే విధంగా తెలంగాణ బడ్జెట్ ఉందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ అన్నారు.2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రవేశ పెట్టిన బడ్జెట్అన్ని రంగాల అభివృద్ధికి, అన్ని వర్గాల సంక్షేమానికి, ఉపయోగపడే విధంగా పూర్తి సమతుల్యతతో ఉన్నది. రాష్ట్ర ఆదాయ వనరులకు, అవసరాలకు, ప్రభుత్వ లక్ష్యాలకు నడుమ సమన్వయాన్ని.. బడ్జెట్ కూర్పు సాధించింది.వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ ఏకంగా రూ. 72,659 కోట్లు కేటాయించింది. అలాగే రూ. 2 లక్షల రుణమాఫీ పథకానికి సైతం మరో 31,000 కోట్లు ప్రతిపాదించింది. ఆ తర్వాత ప్రాధాన్యంగా విద్య, వైద్యం, ఎస్సీ, ఎస్టీ బీసీ, సంక్షేమం, నీటి పారుదల రంగాలకు పెద్దమొత్తంలో కేటాయింపులు ఉన్నాయి.కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు భరోసా కల్పిస్తూ ఆయా పథకాలకు కేటాయింపులు చేసింది అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పడిన ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమం- అభివృద్ధి కి సమభాగంలో నిధులు వెచ్చిస్తూ మేలు కలయికతో ముందుకు తీసుకువెళ్తున్నారు.ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వం వారికి అందించే ప్రోత్సాహకాల వల్ల మహిళలు ఆర్థిక పరిపుష్టి తో ఆర్థిక సాధికారత సాధించి దేశానికి ఆదర్శంగా నిలుస్తారు.ప్రస్తుతం గ్రామాల్లో భూమి లేని రైతులు రోజువారీ కూలీలుగా పనిచేస్తూ వారికి ఆర్థిక సాయం అందించేందుకు తమ ప్రభుత్వం అర్హులైన భూమిలేని నిరుపేద రైతు కూలీలకు ఏటా రూ.12,000 ఆర్థిక సాయం అందించేందుకు కొత్త కార్యక్రమాన్ని ఈ ఏడాది ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నగరం నిద్రపోతున్న వేళ

**. . . అర్ధరాత్రి వరకు తెరిచి ఉంటున్న హోటళ్లు**

**. . . బెల్టుషాప్ లలో మద్యం విక్రయాలు**

**. . . పలు ప్రాంతాల్లో తెల్లవారుజాము వరకు కొనసాగుతున్న టీస్టాల్స్, పాన్ షాపులు**

**. . . రాత్రిళ్లు బైక్ లపై యువకుల ర్యాష్ డ్రైవింగ్**

**. . . పోలీసు బాసు దృష్టి సారించేనా?**






అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నగరం నిద్రపోతున్న వేళ అక్రమ దందాలకు తెర లేపుతున్నారు. ఏ రోడ్డుకు వెళ్లినా అర్ధరాత్రి దుకాణాలు తెరిచి ఉంటున్నాయి. అక్రమార్కులు తమ దందాలను సాఫీగా పూర్తి చేసుకుంటున్నారు. రాత్రి పెట్రోలింగ్ సమయంలో పోలీసులు వారి కంట కనబడిన కొన్నింటిపై కేసులు నమోదు చేస్తున్నారు. మరికొన్నింటిని సెటిల్ మెంట్లు చేసి వదిలేసిన ఘటనలు ఉన్నాయని ఆరోపణలు ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా అర్ధ రాత్రి మరకు కొన్ని ప్రాంతాల్లో బహిరంగంగా హోటరళ్లు నడుస్తుంటే పోలీసులు నోటీసులు ఇచ్చిన దఖలాలు లేవు. పీ కల్మేశ్వర్ బాధ్యతలు స్వీకరించిన తొలినాళ్ళలో అర్ధరాత్రి లాఠీ పట్టి రోడ్లపై తిరుగుతున్న వాహనాలను ఆపి తనిఖీలు చేశారు. రిజిస్ట్రేషన్ పేపర్లు, నంబర్ ప్లేట్ లేని వాహనాలను పోలీసు స్టేషన్ కు తరలించారు. హోటళ్లు అర్ధరాత్రి వరకు తెరిచి ఉంచడం గమనించి నోటీసులు జారీ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అయితే సీపీ ఆదేశాల మేరకు కొన్ని రోజుల పాటు సీరియస్ గా పెట్రోలింగ్ నిర్వహించిన పోలీసులు ఆ తర్వాత లైట్ గా తీసుకున్నారు. నగరంలో ప్రధానంగా అర్ధరాత్రి గంజాయి, పీడీఎస్ బియ్యం, ఇసుక మొరం అక్రమ రవాణ ఎక్కువగా కొనసాగుతోంది. మహారాష్ట్ర, ఆదిలాబాద్ నుంచి ఇక్కడికి గంజాయి ఎక్కువగా తరలిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి అక్రమంగా తరలించిన పీడీఎస్ బియ్యాన్ని స్థానికంగా రైస్ మిల్లులు మహారాష్ట్రకు తరలిస్తున్నారు.అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. నగరంలోని శివాజీనగర్ చౌరస్తా, ఆర్యనగర్, అర్సపల్లి, తదితర ప్రాంతాలలో ఉన్న బార్ లలో అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాలు సాగిస్తున్నారు. పోలీసులు, ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించినా పట్టించుకున్న దఖాలాలు లేవు. బోధన్ రోడ్డులోని రాత్రిళ్లు హోటళ్లు నడుస్తున్నాయి. పెట్రోలింగ్ వాహనం సైరన్ వినిపించడంతో షటర్లు బయట నుంచి కిందకు వేసి లోపల మాత్రం దర్జాగా హోటళ్ళు నడిపిస్తున్నారు. అయితే పెట్రోలింగ్ హారన్ హోటల్ నిర్వాహకులను జాగరుతపరిచేందుకు సైరన్ మోగిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో టీస్టాల్స్, బిర్యానీ పాయింట్స్, పాన్ షాపులు తెరిచి ఉంచినా పోలీసులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. పలు ప్రాంతాల్లో గంజాయి విక్రయాలు జరుగుతుండడంతో యువత గంజాయి మత్తులో మునిగి తేలుతున్నారు. అర్ధరాత్రి వరకు అల్లరి మూకలు రోడ్లపై తిరుగుతునే ఉంటారు. ఎక్కువగా బస్టాండ్, రైల్వే స్టేషన్, నెహ్రూపార్క్ ఏరియాలో బైక్ లపై ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ కనిపిస్తున్నారు. మద్యం మత్తులో వాహనాలను నడిపిస్తూ సామాన్యులతో ఘర్షణలు పడుతున్న సంఘటనలు ఇటీవల కాలంలో చాలానే ఉన్నాయి. దాడులకు పాల్పడిన సందర్భాలు ఉన్నాయి. అంతేగాకుండా గ్యాంగ్ ల మధ్య విబేదాలతో పరస్పర దాడులు చేసుకున్న ఘటనలు ఉన్నాయి.

## నర్సరీలో మిర్చి నారు మొలవక రైతుల ఆవేదన



అక్షర విజేత మరిపెడ:–
మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో మిర్చి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు గుండెపూడి శివారులో నర్సరీ ఏర్పాటు చేసిన సత్యనారాయణ గత రెండు సంవత్సరాలుగా రైతులకు నర్సరీలో నారు అమ్ముతూ రైతులు తన నచ్చినటువంటి విత్తనాలు నర్సరీ యజమానికి ఇవ్వడంతో కొన్ని మొలవాక పోవడంతో పెరిగిన మొక్కలు సరైన మెయింటెనెన్స్ చేయక కుళ్ళిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు గురువారం జిల్లా అధికారి ఆర్టికల్చర్ అనిత నర్సరీని సందర్శించి రికార్డులను పరిశీలించి రికార్డులు సరిగా లేకపోవడంతో వారు హెచ్చరించారు వారం రోజుల్లో రైతులకు మొక్కలు కుళ్ళిపోకుండా మెయింటెనెన్స్ చేసి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని లేనియెడల లైసెన్స్ రద్దుచేసి నర్సరీని మూసివేస్తామని హెచ్చరించారు. రైతులకు నష్టపరహారం ఇప్పిస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రైతులు చెనిపోయిన రాంబాబు అండెం లింగయ్య శివాజీ ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

## కామారెడ్డి జిల్లాకు గురువారం రోజున ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఎలాంటి నిధులు రాలేవని కామారెడ్డి జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్గినం





అక్షర విజేత జుక్కల్
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో కామారెడ్డి జిల్లాకి ఎలాంటి నిధులు కేటాయించకపోవడం, 6 గ్యారంటీ లో అమలుపై స్పష్టత ఇవ్వక పోవడం పట్ల కామారెడ్డి బీజేపీ శాఖ ఆధ్వర్యంలో కొత్త బస్ స్టాండ్ ఎదుట రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేయటం జరిగింది.
ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో కామారెడ్డి జిల్లాకి ఇచ్చిది గాడిద గుడ్డు అని, బడ్జెట్ లో కామారెడ్డి పేరు ప్రస్తావించక పోవడం విడ్డూరం అని వాపోయారు. జిల్లా నుండి గెలిచిన ముగ్గురు కాంగ్రెస్ %మీాా% లు కామారెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. రాష్ట్ర బడ్జెట్ లో 6 గ్యారంటీ ల అమలు పై స్పష్టత లేదని అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డికి సాగు నీటి ని అదెంచేందుకు ప్రారంభించిన ప్రాణహిత చేవెళ్ల పథకానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు అని అన్నారు.
బిజేపి జిల్లా ఉపాధ్యక్షులు విపుల్ జైన్ మాట్లాడుతూ బడ్జెట్లో అన్ని వర్గాలకు సమన్యాయం చేయలేదని, సెక్యులర్ ప్రభుత్వం అని చెప్పుకొనే తబ్లికి జమాత్ సంస్థకి 2.4కోట్లు నిధులు కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. బిజేపి జిల్లా ఉపాధ్యక్షులు విపుల్ జైన్ మాట్లాడుతూ బడ్జెట్లో అన్ని వర్గాలకు సమన్యాయం చేయలేదని, సెక్యులర్ ప్రభుత్వం అని చెప్పుకొనే తబ్లికి జమాత్ సంస్థకి 2.4కోట్లు నిధులు కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. రంజాన్ తొఫా గురించి ప్రస్తావించి హిందూ పండగల గురించి ఎందుకు ప్రశ్నించలేదని ప్రశ్నించారు.అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం కేటాయించలేదు అని చెప్పిన రేవంత్ రెడ్డి బడ్జెట్ సారాంశాన్ని పూర్తిగా చదవాలని అన్నారు. రైల్వే కి 970 కొట్లు, మైనారిటీ సంక్షేమానికి 912 కొట్లు, అంగన్వాడీ, మహిళల కోసం 1200 కొట్లు, ఉపాధి హామీ కి 32,400 కొట్లు, వ?

# దేవరకొండ రేపటి నుంచి ఇంటింటి ఫీవర్ సర్వే...



అక్షరవిజేత, దేవరకొండ టౌన్

దేవరకొండ పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన గురువారం ఫీవర్ సర్వే చేసేందుకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ డిఎంహెచ్ఐ డా. కేస రవి పాల్గొని మాట్లాడారు. శుక్రవారం నుండి మెప్మా, హెల్త్ డిపార్ట్మెంట్ వారితో ఇంటింటి ఫీవర్ సర్వే చేయనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలు సేకరించినట్లు తెలిపారు. మున్సిపల్ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



అక్షర విజేత నంగునూరు :-

నంగునూరు మండల కేంద్రంలో 4వ. వార్డు ముస్లిం కులానికి చెందిన ఎండి రఫీ దూల్మిట్ట గ్రామానికి చెందినవారుకాగ రఫీ బ్రతుకుతెరువు కోసం గత పది సంవత్సరాల క్రితం నంగునూరుకు వలస వచ్చినాడు నిరుపేద కుటుంబానికి చెందిన రఫీ రెండు నెలల నుండి అనారోగ్యంతో బాధపడుతూ గతవారం మృతి చెందినాడు ఇట్టి విషయం నంగునూరు మాజీ సర్పంచ్ శ్రీమతి చౌడుచర్ల మమత జయపాల్ రెడ్డి గార్లకు మాజీ 4వ. వార్డు మెంబర్ శ్రీమతి దేవులపల్లి శోభ కనకయ్య గార్లు, తెలపగ వెంటనే స్పందించిన సర్పంచ్ గారు, వారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తూ 50%నెస్త్ర% బియ్యం అందజేశారు, మరియు 4వ, వార్డు మెంబర్ దేవులపల్లి శోభ కనకయ్య గారు 25%నెస్త్ర%ల బియ్యం అందజేశారు, విషయం తెలుసుకున్నఇరుగుపొరుగువారు మృతుని కుటుంబ సభ్యులు సర్పంచ్ గారికి వార్డ్ మెంబర్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ దేవులపల్లి గణేష్, టిఆర్ఎస్విసిద్దిపేటనియోజకవర్గ ప్రచార కార్యదర్శిలి దేవులపల్లి కృష్ణ, ఎండి అజ్జు, గౌరబోయిన బాలయ్య, మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఏఐటీయూసీలో చేరిన వీవోఏ సంఘ నాయకులు..



అక్షరవిజేత, దేవరకొండ టౌన్

దేవరకొండలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సర్ఫ్ లో పనిచేస్తున్న గ్రామ సంఘ నాయకులు వివోఏ గురువారం ఏఐటీయూసీలో చేరారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి నూనె రామస్వామి పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల నుంచి పని చేస్తున్నటువంటి విఓఏ గ్రామ సంఘ నాయకులు ల పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉందని, ప్రభుత్వం మారినా బతుకులు మారలేదని అన్నారు. వారి హక్కుల కోసం ఏఐటీయూసీ పోరాటం చేస్తుందన్నారు.

# పేరు గొప్ప ఊరు దిబ్బ మాదిరిగా ఉంది తెలంగాణ బడ్జెట్.



అక్షర విజేత అయిజ:

అయిజ పట్టణంలో బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ70 పేజీల పుస్తకంలో 70 అబద్ధాలు.

చేతగానమ్మకు మాటలు ఎక్కువ అని భట్టి చెప్పిన మాటలు ఆయనకే వర్తించినట్లు కనపడింది.

రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే బడ్జెట్.అభివృద్ధి కుంటుపడితే వచ్చే తరాలు నష్టపోతాయన్న కనీస పరిజ్ఞానం లేని ఈ ప్రభుత్వం పెట్టుబడులకు తక్కువ ఖర్చు చేయడం దురదృష్టకరం.చెప్పుకోవడానికి రూ.2,91,159కోట్లతో బడ్జెట్. ఖర్చేమో రూ.2,20,000 వేల కోట్లు.పెట్టుబడి వ్యయం రూ. 33 వేల కోట్లు. ఇది రాష్ట్ర అభివృద్ధిని కుంటుపర్చే బడ్జెట్, అభివృద్ధికి తిరోగమనమయ్యే బడ్జెట్. రైతుల తలరాత మార్చే బడ్జెట్ కాదు.. రైతులను నట్టేట్లో ముంచే బడ్జెట్.బడ్జెట్ లో వ్యవసాయానికి రూ.72,659 కోట్లు ప్రకటించారు.. అందులో రుణమాఫీకే సగభాగం. మరి.. రైతుభరోసా ఎక్కడ..? కౌలు రైతులు, రైతుల కూలీల సంక్షేమం ఎక్కడ..? నిధులేవి..?ఫసల్ బీమా యోజన ఏది..? రైతు బీమా ఏది..? ఇతర వ్యవసాయ సబ్సిడీలు ఏవి..? వ్యవసాయ అనుబంధ రంగాలకు సబ్సిడీలేవి..? రాష్ట్ర ప్రభుత్వం దగ్గరే సరైన లెక్కల్లేవు.మొత్తం బడ్జెట్ లో మీరు చూపించిన లెక్క ప్రకారమే రూ. 60 వేల కోట్లకు పైగా అప్పులకే పోతున్నాయి.

**అప్పులు కట్టడం కోసమే అప్పులు చేస్తున్నకాంగ్రెస్ ప్రభుత్వమిది.**

మొత్తం రాష్ట్ర ప్రభుత్వం ఆదాయంలో సగభాగం ఎక్సైజ్, పెట్రోల్, డీజిల్ పై వ్యాటే ఎక్కువ.

కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లు, సహకార సంఘాల నుంచి వచ్చే నిధులే రూ. 70 వేల కోట్ల పైనే ఉన్నాయి.

**రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఆదాయమేది..**

కొత్తగా చేయబోయే అప్పులు రూ. 71,000 కోట్లు. ఇది గత ప్రభుత్వానికి ఏమాత్రం భిన్నంగా లేదు.

**వడ్డీ లేని పంట రుణాల నిధులు కేటాయించలేదు.. ఎందుకు..?**

రాష్ట్రంలో 54 జాబ్ కార్డులు, కోటి 11 లక్షల మంది కూలీలు ఉన్నారు. ఆ లెక్కన 6,400 కోట్లు రైతు కూలీలకే ఇవ్వాలి. మరి నిధులెక్కడి నుంచి ఇస్తారు..?

బడ్జెట్ లో రైతు కూలీలు, కౌలు రైతుల సంక్షేమానికి ఎక్కడ కేటాయింపుల్లేవు.. కాని, దీనిపై మాత్రం గొప్పలు చెప్పుకున్నారు.

మీ మాటలు కోటలు దాటుతున్నాయి.. మీ లెక్కలు మాత్రం చేతల్లో అసెంబ్లీ గేటు దాటడం లేదు. ఫైనాన్స్ మినిస్టర్ ప్రజెంటేషన్ ఆసక్తికరంగా ఉంది.. భాష బాగుంది. మసాలా బాగుంది. అంతా అంకెల డొల్ల.

అంబేద్కర్ పేరు, పూలే పేర్లతో పాటు నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, గాంధీ కుటుంబాన్ని పొగడటానికే బడ్జెట్ పుస్తకం వినసొంపుగా చదివినట్లుంది.

గృహ నిర్మాణంలో మీరిచ్చిన వాగ్ధానం ప్రకారం రూ. 24 వేల కోట్లు అవసరం. మరి అందుకు ఎంతిస్తారో లెక్కజెప్పలే..

రీజినల్ రింగురోడ్డు కోసం మొత్తం నిధులు భూసేకరణలో సగం.. నిర్మాణంలో మొత్తం కేంద్ర ప్రభుత్వమే ఇస్తున్నపుడు బడ్జెట్ ప్రసంగంలో మాత్రం రాష్ట్ర ప్రభుత్వమే చేస్తున్నట్లుగా ప్రకటించుకోవడం హాస్యాస్పదం.

తబ్లీకీ జమాత్ సంస్థకు రూ. 2.04 కోట్ల నిధులు కేటాయించడం సెక్యులర్ రాజ్యాంగానికి విరుద్ధం. ఒక మతోన్మాద సంస్థకు నిధులు ఇవ్వడమంటే ఒక వర్గం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న ప్రత్యేక ప్రేమ కనపడుతోంది.

**రంజాన్ పండుగకు తోఫాలు.. మరి హిందూ పండుగలకు కేటాయింపులేవి..**

సాగునీటికి రూ. 26 వేల కోట్లు ఇచ్చామంటున్నరు.. పాలమూరు -రంగారెడ్డి, డిండి, కాళేశ్వరం ప్రాజెక్టుకు ఎంత ఇచ్చారు..

నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎస్ఎల్బీసీ ప్రాజెక్టుకు గాని, సగం పనులతో ఆగిపోయిన నక్కలగండికి ఎన్ని నిధులు తెచ్చారు..ఆ విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించే దమ్ములేదా..

రోడ్లు, భవనాల శాఖమంత్రిగా ఉన్న కోమటి రెడ్డి నల్గొండ జిల్లా సంగతేంటి.. ఎన్నివేల కోట్లు కేటాయించినవ్. పాలమూరు-రంగారెడ్డి, డిండి ప్రాజెక్టులతో పాటు నిర్మాణ దశలో ఉన్న

**ప్రాజెక్టులకు నిధులేవి..? గోదావరి నదిపై ప్రాజెక్టుల సంగతేంటి..?**

బడ్జెట్ లో ఆరోగ్య శ్రీ కి నిధులు పెంచినట్లు చెప్పారు.. మరి బకాయిల చెల్లింపుపై ఎందుకు స్పష్టత ఇవ్వలేదు.కేంద్ర బడ్జెట్ లో కొన్ని రాష్ట్రాల పేరు చెబితే ఎగిరెగిరిపడ్డ రేవంత్ రెడ్డి... రాష్ట్ర బడ్జెట్ లో హైదరాబాద్, రంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పేర్లు మాత్రమే చెప్పిన్రు.. మరి మిగతా జిల్లాల సంగతేంటి అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు మాదన్న, అయిజ మండల బిజెపి అధ్యక్షులు గోపాలకృష్ణ అయిజ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు...



# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పిఏసిఎస్ ఛైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి!!



అక్షర విజేత ,శివంపేట.

శివ్వంపేట మండల పరిధిలోని కొంతన్ పల్లి గ్రామానికి చెందిన పెద్దపల్లి లక్ష్మమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ సమాచారం తెలుసుకున్న శివ్వంపేట పిఏసిఎస్ ఛైర్మన్. ప్రముఖ సంఘ సేవకులు. చింతల వెంకట్రాంరెడ్డి తన సొంత నిధుల నుండి 5000 రూపాయలు. కోపరేటివ్ సొసైటీ నుండి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని వారికి ధైర్యం చెప్పి ఓదార్చారు . ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి. గొల్ల మధు యాదవ్. పెద్దపల్లి రాములు. శంకర్. వెంకటేష్. భాను. నాగరాజు. ప్రశాంత్. లక్ష్మణ్. గ్రామస్తులు పాల్గొన్నారు.

# హెరిటేజ్ డైరీ పాడి రైతులకు అవగాహన సదస్సు హెరిటేజ్ డైరీ జోనల్ మేనేజర్ వి. దివాకర్ రావు



అక్షర విజేత.. అచ్చుతాపురం

అచ్చుతాపురం..మునగపాక మండలం గంగాదేవి పేట గ్రామం లో హెరిటేజ్ డైరీ జోనల్ మేనేజర్ వి దివాకర్ రావు అవగాహన సదస్సు కార్యక్రమం పాడి రైతులు అందరితో నిర్ణయించడం జరిగింది జోనల్ మేనేజర్ వి. దివాకర్ రావు మాట్లాడుతూ పాడి రైతులందరకు పాలల్లో మెలికల గురించి పూర్తిగా వివరించడం జరిగింది రైతులందరూ ఆనందాన్ని వ్యక్తం చేశారు గంగాదేవి పేట హెచ్ పి సి సెంటరలో అధిక పాలు సరఫరా చేస్తున్న రైతులకు సన్మానం చేశారు ముగ్గురు పాడు రైతులను ఎంపిక చేసి మొదట బహుమతి బొడ్డేటి నరేష్ రెండు బహుమతి ఎం జగలక్ష్మి మూడు బహుమతి కే పారు నాయుడు కి బహుమతులు అందజేయడం జరిగింది అదే విధంగా హెరిటేజ్ డైరీ రీజనల్ మేనేజర్ పి .తులసి నాయుడు పాడి రైతులు అందరితో మాట్లాడుతూ పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ 50 రూపాయలకు అదే విధంగా ఆడపెయ్య పుట్టుటకు 500 రూపాయలకే కృత్రిమ గర్భధారణ రైతులకు అందించబడును తెలిపారు అంతేకాకుండా హెరిటేజ్ డైరీ పాడి రైతులకు అండగా ఉంటుందని తెలిపారు హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న ప్రతి గ్రామములో పశువులకు కృత్రిమ గర్భధారణ అందరికీ అందుబాటులో ఉంటావని తెలిపారు రైతులందరితో మాట్లాడుతూ హెరిటేజ్ డైరీ జిల్లాలో అన్ని డైరీలు కంటే ఎక్కువ రేటు చెల్లిస్తుందని అదేవిధంగా హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న పాడి రైతు యాక్సిడెంట్ లో చనిపోతే రెండు(200000 )లక్షలు సహజ మరణానికి 50,000 రూపాయలు హెరిటేజ్ డైరీ కుటుంబం నామినికి అందజేస్తుందని తెలిపారు మన గ్రామంలో హెరిటేజ్ డైరీ రావడం అందరికీ సంతోషంగా ఉందని తెలిపారు మిగతా డైరీలు కంటే ఎక్కువ రేటు ఇస్తుందని రైతులందరితో చెప్పారు ఈ కార్యక్రమంలో మేనేజర్ కూండ్రపు శేషు వెస్ట్ టిరిని అసిస్టెంట్ సి హెచ్ రాము బొడ్డేటి నరేష్ ముల్లేటి జగ్గలక్ష్మి కె.పారనాయుడు కె. సీతారామ బి. బలరాము ఎమ్. దేమేంద్ర మొదలైన రైతులు పాల్గొన్నారు

# కేంద్ర బడ్జెట్ లో బీసీలకు అన్యాయం

## -బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్

అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి.

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశంలోని యావత్ బీసీలకు మరోసారి అన్యాయం జరిగిందని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ ఆరోపించారు. గురువారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. రూ. 48 లక్షల కోట్ల బడ్జెట్ లో 85 కోట్ల జనాభా కలిగిన బీసీలకు కేవలం రూ. 3,300 కోట్లు కేటాయించడం దుర్మార్గమన్నారు. బీసీలు ధర్మాన్ని, మతాన్ని మోయడానికే పనికి వస్తారా? అని ఆయన ప్రశ్నించారు...బీసీలను అభివృద్ధి చేయకూడదనే ఉద్దేశంతోనే కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం బీసీలకు బడ్జెట్ కేటాయించలేదని తీవ్రంగా విమర్శించారు. నైతిక బాధ్యత వహిస్తూ..కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తక్షణమే మంత్రి పదవికి, పార్లమెంట్ సభ్యత్వానికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## బడ్జెట్ లో రాష్ట్రానికి అన్యాయంపై సిపిఎం నిరసన




అక్షర విజేత.. అచ్చుతాపురం

అచ్చుతాపురం..కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో రాష్ట్రానికి చేసిన అన్యాయంపై సిపిఎం రాస్తారోకో నిరసన తెలిపింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను బిజెపి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని అచ్యుతాపురం సిపిఎం మండల కన్వీనర్ ఆర్.రాము విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, పోలవరం వంటి భారీ నీటిపారుదల ప్రాజెక్టులకు నిధులు కేటాయింపు, విశాఖ రైల్వే జోన్, స్టీల్ ప్లాంట్ పరిరక్షణ వంటి అనేక అంశాలను తుంగలో తొక్కిందని అన్నారు. రాంబిల్లి, నక్కపల్లి క్లస్టర్లలో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయించలేదని తెలిపారు. బిజెపి ఎంపీ సీఎం రమేష్, కూటమి ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి నిధులు రాబెట్టాలన్నారు. అచ్యుతాపురం సెజ్ లో ఐఎస్ఐ ఆస్పత్రి నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాంబిల్లి మండల కార్యదర్శి జి దేవుడు నాయుడు సిపిఎం నాయకులు చింతకాయల శివాజీ ,కొండ్రపు సోమనాయుడు ,నూకన్న, రాజు తదితరులు పాల్గొన్నారు

## 12 లక్షలు పెట్టి నిర్మించి గాలికి వదిలేశాన స్మశాన వాటికలు



అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం కొత్తగూడ గ్రామంలో స్మశాన వాటికల సంఘం నాయకులు వైకుంఠధామమును సందర్శించారు గత ఐదు సంవత్సరాల క్రితం వైకుంఠధామమును నిర్మించి వాటిలో ఎలాంటి సౌకర్యాలు లేకుండా నిరుపయోగంగా ఉండటం వలన వైకుంఠధామ స్థలంలో పిచ్చి మొక్కలు మొలుస్తున్నాయి కనీసం సౌకర్యాలు లేకుండా వాటిని గాలికి వదిలేశారు సుమారుగా 12 లక్షలతో నిర్మించిన వైకుంఠధామమును ఆ గ్రామంలోని ప్రజలకు అందుబాటులో లేకుండా పోయింది వైకుంఠధామం చుట్టుపక్కల ఖాళీగా వదిలేశారు చుట్టూ ప్రహరీ గోడ లే వాటిలో ఎలక్ట్రికల్ ఫెసిలిటీ గాని వాటర్ సౌకర్యం గాని ఎలాంటివి లేవు వెంటనే అధికారులు వాటిని సందర్శించి కొత్తగూడెం గ్రామంలోని ప్రజలకు సౌకర్యవంతంగా ఉండే విధంగా చేయాలని స్మశాన వాటికల సంఘం నాయకులు వ్యక్తం చేశారు వర్షాకాలంలో ఎవరైనా కాలం చేసినప్పుడు ఆ కుటుంబీకులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు వైకుంఠధామమున వెంటనే పునరుద్ధరించి ప్రజలకు అందుబాటులో తేవాలని స్మశానవాటికల సంఘం నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో స్మశాన వాటికల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బ్యాగరి సత్తయ్య మరియు రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బ్యాగరి కుమార్, కందుకూరు గ్రామ శాఖ అధ్యక్షుడు గాదె కుమార్, కందుకూరు గ్రామ కమిటీ సభ్యులు బ్యాగరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు



## జుక్కల్ ఎమ్మెల్యే కు రైతులు కృతజ్ఞతలు అక్రమ ఇసుక అడ్డుకున్నందుకు



అక్షర విజేత జుక్కల్

బీర్కూర్, బిచ్కుంద మండలాల్లో పట్టా భూముల్లో ఇసుక త్రవ్వకాలు అనుమతి పొంది ఇసుక మాఫియా, ఖనిజ అభివృద్ధి సంస్థ చేతులు కలిపి దండిగా అక్రమ ఇసుక వ్యాపారం చేసి ప్రభుత్వ ఆదాయనికి కోట్ల రూపాయలు గండి కొట్టారు. ఈ విషయంపై మన దినపత్రిక వరుస కథనాలు ప్రచురించినప్పటికీ, గత గులాబీ ప్రభుత్వం నుంచి, కాంగ్రెస్ ప్రభుత్వం వరకు ఇసుక దందాలో ఆ పార్టీకి చెందిన గుత్త దారులు ఉండడం మంజీరా నదిలో అక్రమ ఇసుక దందా ఇదేచ్ఛంగా కొనసాగింది. దీనివల్ల రైతులు, న్యాయవాదులు, యువకులు, మహిళలు ఇసుక దందా అరికట్టడానికి ముందుకు రావడంతో, వారికి నయానో భయానో చేసి మరోసారి జీరో దందా కొనసాగకుండా చూస్తామని బిచ్కుంద సీఐ నరేష్ హామీ ఇచ్చినప్పటికీ హామీ హామీ గాని మిగిలిపోయింది . ఇసుక అక్రమ దందా నుంచి తెల్ల బట్టలు వేసుకున్న నాయకులు, ప్రింట్ మీడియా, ఎలక్ట్రాన్ మీడియా, కొంతమంది రాజకీయ నాయకులు, ఊరు పెద్దలు కొంతమంది ఇసుక మాఫియాకు అమ్ముడుపోయారు. ఈ విషయంలో బండ రెంజల్ కు చెందిన వినోద అనే మహిళ పోరాటం సాగించింది. పట్ట భూముల కాకుండా మంజీరా నదిలో ఇసుక త్రవ్వకాలు జరుపుతున్నారంటూ ఏకంగా రాష్ట్ర ఉన్నత అధికారికి ఫిర్యాదు చేశారు . అయినప్పటికీ మంజీరా నదిలో అక్రమ ఇసుక దందా పగలు రాత్రి అనే తేడా లేకుండా కొనసాగుతుంది. ఈ విషయంలో జూకల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు ముందుకు వచ్చి అక్రమ ఇసుక దందా పై చర్యలు తీసుకోవాలంటూ ఏకంగా రాష్ట్ర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అనుమతులు ఒకచోట త్రవ్వకలు మరొకచోట కొనసాగుతుందని ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు అధికారులకు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా నిబంధనలను పాతర వేసి అక్రమంగా ఇసుక తరలించకపోతే కోట్లు గడించారు అంటూ ఎమ్మెల్యే ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఎట్టకే?

## హెరిటేజ్ డైరీ పాడి రైతులకు అవగాహన సదస్సు హెరిటేజ్ డైరీ జోనల్ మేనేజర్ వి. దివాకర్ రావు




అక్షర విజేత.. అచ్చుతాపురం

అచ్చుతాపురం..మునగపాక మండలం గంగాదేవి పేట గ్రామం లో హెరిటేజ్ డైరీ జోనల్ మేనేజర్ వి దివాకర్ రావు అవగాహన సదస్సు కార్యక్రమం పాడి రైతులు అందరితో నిర్ణయించడం జరిగింది జోనల్ మేనేజర్ వి. దివాకర్ రావు మాట్లాడుతూ పాడి రైతులందరకు పాలల్లో మెలికల గురించి పూర్తిగా వివరించడం జరిగింది రైతులందరూ ఆనందాన్ని వ్యక్తం చేశారు గంగాదేవి పేట హెచ్ పి సి సెంటరలో అధిక పాలు సరఫరా చేస్తున్న రైతులకు సన్మానం చేశారు ముగ్గురు పాడు రైతులను ఎంపిక చేసి మొదట బహుమతి బొడ్డేటి నరేష్ రెండు బహుమతి ఎం జగలక్ష్మి మూడు బహుమతి కే పారు నాయుడు కి బహుమతులు అందజేయడం జరిగింది అదే విధంగా హెరిటేజ్ డైరీ రీజనల్ మేనేజర్ పి .తులసి నాయుడు పాడి రైతులు అందరితో మాట్లాడుతూ పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ 50 రూపాయలకు అదే విధంగా ఆడపెయ్య పుట్టుటకు 500 రూపాయలకే కృత్రిమ గర్భధారణ రైతులకు అందించబడును తెలిపారు అంతేకాకుండా హెరిటేజ్ డైరీ పాడి రైతులకు అండగా ఉంటుందని తెలిపారు హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న ప్రతి గ్రామములో పశువులకు కృత్రిమ గర్భధారణ అందరికీ అందుబాటులో ఉంటావని తెలిపారు రైతులందరితో మాట్లాడుతూ హెరిటేజ్ డైరీ జిల్లాలో అన్ని డైరీలు కంటే ఎక్కువ రేటు చెల్లిస్తుందని అదేవిధంగా హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న పాడి రైతు యాక్సిడెంట్ లో చనిపోతే రెండు(200000 )లక్షలు సహజ మరణానికి 50,000 రూపాయలు హెరిటేజ్ డైరీ కుటుంబం నామినికి అందజేస్తుందని తెలిపారు మన గ్రామంలో హెరిటేజ్ డైరీ రావడం అందరికీ సంతోషంగా ఉందని తెలిపారు మిగతా డైరీలు కంటే ఎక్కువ రేటు ఇస్తుందని రైతులందరితో చెప్పారు ఈ కార్యక్రమంలో మేనేజర్ కూండ్రపు శేషు వెస్ట్ టిరిని అసిస్టెంట్ సి హెచ్ రాము బొడ్డేటి నరేష్ ముల్లేటి జగ్గలక్ష్మి కె.పారనాయుడు కె. సీతారామ బి. బలరాము ఎమ్. దేమేంద్ర మొదలైన రైతులు పాల్గొన్నారు



## మైనర్ పిల్లలను పనిలో పెట్టుకుంటే యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

### జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు



అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి

14 సంవత్సరాలలోపు మైనర్ పిల్లలను పనిలో పెట్టుకుంటే ఆయా యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు హెచ్చరించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని తన ఛాంబర్ లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్ జులై 1 నుండి 31 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తప్పిపోయిన పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుందని అన్నారు. బాల్యాన్ని, బాలల హక్కులను హరించడం నేరమని,14 ఏళ్ల లోపు చిన్నారులు చదువుకునేందుకు బడుల్లో ఉండాలే తప్ప పనిలో ఉండకూడదని అన్నారు. పనిలో పెట్టుకునే యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ లో పట్టుబడిన బాల కార్మికులను వారు తిరిగి చదువుకునేందుకు వసతి గృహాల్లో చేర్పించడం జరుగుతుందన్నారు. బాల కార్మికులతో పాటు బిక్షాటన, చెత్త సేకరించుకునే బాలలు, వీధి బాలలు కూడా ఆపరేషన్ ముస్కాన్ లో గుర్తించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ టీములు చురుకుగా పని చేస్తున్నాయని ఇప్పటి వరకు 14 మంది బాల కార్మికులను రక్షించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. తప్పిపోయిన పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుందని అన్నారు. బాల్యాన్ని, బాలల హక్కులను హరించడం నేరమని,14 ఏళ్ల లోపు చిన్నారులు చదువుకునేందుకు బడుల్లో ఉండాలే తప్ప పనిలో ఉండకూడదని అన్నారు. పనిలో పెట్టుకునే యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ లో పట్టుబడిన బాల కార్మికులను వారు తిరిగి చదువుకునేందుకు వసతి గృహాల్లో చేర్పించడం జరుగుతుందన్నారు. బాల కార్మికులతో పాటు బిక్షాటన, చెత్త సేకరించుకునే బాలలు, వీధి బాలలు కూడా ఆపరేషన్ ముస్కాన్ లో గుర్తించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ టీములు చురుకుగా పని చేస్తున్నాయని ఇప్పటి వరకు 14 మంది బాల కార్మికులను రక్షించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఇటుక బట్టీల్లో, భవన నిర్మాణాల్లో పని చేసే పిల్లలను గుర్తించి వారిని కాపాడాలని డీసీపీఓలను ఆదేశించారు. ప్రజల్లో అవగాహన కల్పించి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమమును సమిష్టిగా పని చేసి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా శిశు సంక్షేమ అధికారిని సుధారాణి, జిల్లా విద్యా శాఖ అధికారిని ఇందిర, చైల్డ్ వెల్ఫేర్ చైర్మెన్ సహదేవుడు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వేణుగోపాల్, సిడిపిఓలు, ఎన్ జీ ఓలు, చైల్డ్ లైన్ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా వచ్చిన రాజగోపాల్ పేట ఎస్సైనిమర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రస్ నాయకులు




అక్షర విజేత

నంగునూరు: – నంగునూర్ మండలం పరిధిలోని రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ల లో ఎస్సైగా పనిచేసిన భాస్కర్ రెడ్డి ఇటీవలే బదిలీపై వెళ్లిపోవడంతో రాజగోపాల్పేట పోలీస్ స్టేషన్ కు కొత్తగా వచ్చిన ఎస్ఐ ఆసిఫ్ ను కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు రంగు అశోక్ గౌడ్ నాయకులు తిప్పని రాజేష్ సందే బోయిన తిరుపతి కృష్ణాలు ఎస్సై ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అలాగే ఎస్ఐ గారితో డ్రగ్స్ గంజాయి మహామారి నుండి నంగునూరు యువతను కాపాడే విధంగా చూడాలని కోరడం జరిగింది